మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 23.08.2026 | సంపుటి : 01 | సంచిక : 234 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 23.08.2026 | Volume : 01 | Issue :234 | Pages : 12 | Cost : 2/- |

## పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా
# ఎంచుకోండి

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం
- టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు
- అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి
- మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. ÷లంగాణ అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మిగతా2లో...



## సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

**కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం**

**హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

**హైదరాబాద్,ఆగస్టు 22 :**మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే సుస్మిత వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోమని



## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు
# కేంబ్రిడ్జ్ సహకారం

- యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం

**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా మిగతా2లో...

## దానం నాగేందర్
# అనర్హత పిటిషన్

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు




## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
# ఓట్లు అడగం

- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు
- హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం
- నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నిజామాబాద్,ఆగస్టు 22 :** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న మిగతా2లో...

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

- ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది
- ఉప్పల్ బాధితులతో హరీష్ రావు




## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

- ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు




## పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

- ఆధునికత సాంకేతికతపై ప్రదర్శన




**హైదరాబాద్, 22 :** నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజా లో పవర్ ఎగ్జిబిషన్-2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న మిగతా2లో...

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

- ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం



**వాషింగ్టన్,ఆగస్టు 22 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను మిగతా2లో...

## 22ఏ నిషేధిత భూముల పేరిట
# పెద్దఎత్తున అక్రమాలు

**భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**



# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025-26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే nvF,నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రామీణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఈ మూడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపోకూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి...

ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతి ఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతా లకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలు మూలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబి లిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ బలమైన పునాదిపై సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలి టీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు.

# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. కొండా సుస్మిత లైన్ దాటి ఆరోపణలు చేశారని అన్నారు. అనిరుధ్, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి హద్దు మీరలేదని చెప్పారు. పార్టీ లైన్ ఎవరు దాటినా చర్యలు తప్పవని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖ విషయంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. కొండా సురేఖ వివరణ చదివామని తెలిపారు. కొండా సుస్మిత మాటల వీడియోలను చూశామని చెప్పారు. ముఖ్యమంత్రిపై సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మంత్రి సురేఖ వివరణపై మరోసారి సమావేశం కావాలని భావించామన్నారు. క్రమశిక్షణ కమిటీకి మరి కొందరు ఎమ్మెల్యేలు మరిన్ని వివరాలు ఇస్తామన్నారని చెప్పారు. అలాగే, చిన్నారెడ్డి వివరణ లేఖ చదివామని మల్లు రవి అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలు చూశామని తెలిపారు. చిన్నారెడ్డి విషయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డితో మాట్లాడతామని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలకు, మేఘా రెడ్డి ఫిర్యాదుకు చాలా అంతరం ఉందని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడిన అంశాలు తనకు తెలుసని.. కానీ ఒక ప్రాసెస్ ప్రకారం విచారణ ఉంటుందని మల్లురవి తెలిపారు. ఆయా వ్యక్తులపై తమకు ఎలాంటి అభిప్రాయం ఉండదని చెప్పారు. పార్టీనే తమ మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ వివరణ లేఖ తమకు అందిందని మల్లురవి తెలిపారు. తన వ్యాఖ్యలపై కంది శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారని అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిని ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేశామని చెప్పారు. కంది శ్రీనివాస్ రెడ్డి అంశాన్ని సైతం మరోసారి కూర్చొని మాట్లాడతామని మల్లురవి పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తాఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్ధతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.

# 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్దఎత్తున అక్రమాలు

**హైదరాబాద్,ఆగస్టు 22:** రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూముల ను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?

ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధా నం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మె ల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది.

ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

# పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతల ను ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్ వ్యవస్థలు వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు.

విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో పేలుడు

### - ఇద్దరు కార్మికుల మృతి..క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలింపు

**యాదాద్రి,ఆగస్టు 22 :** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హేజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమా దంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరా బాద్‌కు తరలించారు.

కంపెనీలోని సి-బ్లాక్‌లో నైట్ షిఫ్ట్‌లో 18 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రియాక్టర్ వద్ద పనులు జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు ధాటికి పెద్దవూర మండలానికి చెందిన చిన్న నాగిరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన నాగన్న బోయిన నరేష్‌కుమార్ మృతి చెందారు. రియాక్టర్ సమీపంలో పనిచేస్తున్న మరో పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రియాక్టర్ పేలిన శబ్దం భారీగా వినిపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో కంపెనీ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై జగన్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. చౌటుప్పల్, హయత్‌నగర్ నుంచి ౧÷ర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. హెజో లేబొరేటరీస్‌లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత జూలై 16న రసాయన వాయువులు పీల్చడంతో అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉలికల్లు గ్రామానికి చెందిన ఆలుమూరు కృష్ణారెడ్డి (42) అనే కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆ ఘటన జరిగి నెల రోజులు కూడా పూర్తికాకముందే తాజాగా రియాక్టర్ పేలడంతో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం తర్వాత కంపెనీ పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. కంపెనీ ఆవరణలో మురుగునీరు చేరి ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ దుర్వాసన కారణంగా కొందరికి తలతిరగడం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు.

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

### - ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గామాలు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు.

ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు.ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎలానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిం దే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎలానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

**హైదరాబాద్,ఆగస్టు 22 :**నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ం భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ం నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# దానం నాగేందర్ అనర్హత పిటిషన్

### - తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశాడని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజావాణి:** ఖానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టిఫిన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య పాల్గొని, విద్యార్థుల సంక్షేమం కోసం టిఫిన్ అందించిన ఫౌండేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వేణు సాగర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఉదయం టిఫిన్ వంటి సౌకర్యాలు కూడా అందుతున్నాయని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముందుకు వచ్చిన హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌ను అభినందించారు.

# దళిత జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

- దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పుట్టల జానయ్య



**వేములపల్లి,ఆగస్టు 22 ప్రజావాణి** జయశంకర్ భూపాల జిల్లా చిట్యాల మండలానికి చెందిన పుల్లా రవీందర్, దళిత జర్నలిస్టు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డి.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, ఆదేశానుసారం నల్గొండ జిల్లా జర్నలిస్ట్ ల ఫోరం అధ్యక్షుడు పుట్టల జానయ్య, డిమాండ్ చేశారు. పుల్ల రవీందర్ అనే వ్యక్తి జిల్లాలో మంచి మంచి ప్రాముఖ్యం పొందినటువంటి ఆర్.బి న్యూస్ అనే సంస్థలో పనిచేస్తు ఈ మధ్యకాలంలో స్థానికంగా జరిగే అక్రమాలపై ఒక వార్త ప్రచురించినందుకుగ అది చూసిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ప్రధాన అనుచరులైనటువంటి ముగ్గిరాల మధువంశీకృష్ణ, నటరాజ్,బొజ్జం వేణు అనే ముగ్గురు వ్యక్తులు రవీందర్, నివాసానికి అర్ధరాత్రి వెళ్లి అతనిపై దాడి చేయడమే కాకుండా అతని భార్యపై కూడా కులం పేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కావున దళిత జర్నలిస్టుపై కులం పేరుతో దూసిస్తూ దాడి చేసిన వ్యక్తులను ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు కట్టి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది.

# రాధికా ఎక్స్ రోడ్ వద్ద రాజా బహదూర్ వెంకట రామా రెడ్డి విగ్రహావిష్కరణ





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా విగ్రహావిష్కరణ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి సందర్భంగా రాధిక ఎక్స్ రోడ్ వద్ద ఆయన విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి, హైదరాబాద్ నగర అభివృద్ధికి రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సేవకు, విద్యాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి ఆయన అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆదర్శాలను భావితరాలకు చేరవేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డికి వివాహ ఆహ్వానం



**మన ప్రజావాణి మెదక్ ప్రజలది. ఆగస్టు 22.** మెదక్‌పట్టణంలోని ద్వారకానగర్ కాలనీకి చెందిన సాయినేని సునీల్‌రావు ప్రసన్న దంపతుల కుమార్తె అభిజ్ఞ వివాహం సతీష్‌రావుతో ఈ నెల 26న కొంపల్లిలోని హైందవ నిమంత్రణ్‌లో జరగనుంది. ఈ సందర్భంగా శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్,మాజీ కౌన్సిలర్ ఆర్.కె. శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రభురెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్న ముప్పారం ఎమ్మార్పీఎస్ కమిటీ ఏకగ్రీవం..



**ప్రజావాణ,ఇనుగుర్తి:** మండలంలోని చిన్న ముప్పారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇనుగుర్తి మండల ఇన్చార్జి చెడుపాక యాకన్న తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం చిన్న ముప్పారం గ్రామ కమిటీని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గ్రామ నూతన అధ్యక్షులుగా దర్శనం శ్రీనును ఎన్నుకోగా అధికార ప్రతినిధి దర్శనం యాకాంతం,ప్రధాన కార్యదర్శి తాళ్ల అనిల్,దర్శనం యాకన్న,ఉపాధ్యక్షులు దర్శనం సుధాకర్ దర్శనం సురేందర్ బూర లక్ష్మీ గణపతి, కోశాధికారి దర్శనం యాకాంతం(చిన్న)కార్యదర్శులు బొల్లంపల్లి పరశురాములు,దర్శనం చిన్న వెంకన్న, దర్శనం నెంబర్ యాకయ్య,సహాయ కార్యదర్శిలు దర్శనం వెంకన్న, దర్శనం నాగయ్య,దర్శనం రాజు, కృష్ణ, దర్శనం కృష్ణ,దర్శనం మల్లయ్య,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దర్శనం శ్రీను మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత ఇచ్చిన సీనియర్ నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా వారికోసం నిరంతరం పోరాడతానని తెలిపాడు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- గూడూరులో 1000 మందికి పైగా విద్యార్థులతో ఘనంగా 2ఖ రన్
- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 22(ప్రజా వాణి )** యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో శనివారం మన ఊరు – మన బాధ్యత '2K రన్ -- ఫర్ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన 1000 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ జెండా ఊపి 2ఖ రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థి దశ ఎంతో విలువైనదని, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాంతం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగంపై అనుమానం ఉన్న సందర్భాల్లో పరీక్షల ద్వారా గుర్తించే విధానం గురించి అవగాహన కల్పించారు. యువత ఇటువంటి పరిస్థితులకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్‌ను విక్రయించడం, సరఫరా చేయడం, రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. మైనర్లకు సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణదారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిరాణా, పాన్ షాపుల వద్ద మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ. 5,000 వరకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం కోసం యాంటీ-డ్రగ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56999కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ముగింపులో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22:** ఇటీవల బసంత్‌నగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లా చీకురాయి గ్రామానికి చెందిన పింకాశి సతీష్ కుటుంబాన్ని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా సతీష్ భార్య, కుమారుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సతీష్ కుటుంబానికి అండగా నిలిచేందుకు గాయత్రి విద్యానికేతన్, గాయత్రి జూనియర్ కళాశాల, గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు తమ వంతుగా విరాళాలు సేకరించారు. విద్యార్థులు సేకరించిన రూ. 32 వేల ఆర్థిక సహాయాన్ని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా పింకాశి సతీష్‌కు అందజేశారు. సతీష్ భార్య, కుమారుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నందున దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన మేరకు ఆర్థిక సహాయం అందించాలని శ్రీనివాస్ కోరారు. ఆపదలో ఉన్న కుటుంబానికి విద్యార్థులు మానవతా దృక్పథంతో అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక



**బూర్గంపహాడ్,(ప్రజావాణి),న్యూస్ 22,.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలోని తాళ్లగొమ్మూరు రైతు వేదికలో మండల ఉప సర్పంచ్‌ల సమావేశం నిర్వహించారు. జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మహంకాళి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని పలువురు ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారుఈ సందర్భంగా బూర్గంపాడు మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా బి. మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా లోటమల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పోదెం సుధాకర్, కోశాధికారిగా పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచ్‌ల సమస్యలను జిల్లా స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్రను మరింత బలోపేతం చేస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు. అలాగే ఉప సర్పంచ్‌లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి పలువురు ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కన్నూరి రమేష్ ,మోడెం రాధాకృష్ణ, కేసనపల్లి బేబి,సున్నం కృష్ణవేణి, కుమారి తదితరులు పాల్గొన్నారు

# రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలుడు...

- ఇద్దరు మృతి..8 మందికి గాయాలు.



**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** భూదాన్ పోచంపల్లి కంపెనీలోని రియాక్టర్ పేలి ఇద్దరు కార్మికులు అక్కడి కక్కడే మృతి చెందారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం గ్రామంలో గల హై జోలో లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం రోజు అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా పెద్దాపూర్ మండలం చిన్న గూడెం గ్రామానికి చెందిన చెన్ను నాగిరెడ్డి (31) , ఖమ్మం జిల్లా చౌదారంకు చెందిన నాగన బోయిన నరేష్ కుమార్ (29) లు స్థానిక హేజీలో కంపెనీలో పని చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి షిఫ్ట్ మారే సమయంలో ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో ఇద్దరు కార్మికులు అక్కడి కక్కడే మృతి చెందారు.

మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉండగా , ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో నైట్ షిఫ్ట్ మంది కార్మికులు పని చేస్తున్నారు. దాదాపు 12 అర్ధరాత్రి ఒక్కసారిగా భారీ శబ్దంతో రియాక్టర్ పేలి పోవడంతో కంపెనీలో భారీగా మంటలు ఎగిసి పడ్డాయి. ఆ శబ్దానికి తీవ్ర భయాందోళనలకు గురైన గ్రామస్తులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో కంపెనీ నుంచి దట్టమైన పొగ , భయంకరమైన విషవాయువు వెలు బడింది. దీంతో గ్రామస్తు లంతా ఉక్కిరిబిక్కిరి అయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ డీఎస్పీ మధు సూదన్ రెడ్డి , చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్ రెడ్డి , పోచంపల్లి ఎస్సై జగన్ ఘటనా స్థలానికి చేరు కుని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసు కొచ్చారు. గాయపడిన క్షతగాత్రులను యాజ మాన్యం అంబులెన్స్ ద్వారా హైదరాబాద్ లోని రెండు ప్రైవేట్ ఆసుపత్రు లకు తరలించారు.

**గత జులై నెలలో ఒకరు మృతి...**

జూలై 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా సింగనమల్లు మండలం ఉల్లికల్లు గ్రామానికి చెందిన కెమిస్ట్ ఉద్యోగి ఆలమూరు కృష్ణా రెడ్డి (43) ఇదే కంపెనీలో పని చేస్తుండగా రియాక్టర్ లో పడి ఊపిరాడక అక్కడి కక్కడే మృతి చెందాడు. నెల రోజులు గడవక ముందే మరో ఇద్దరు కార్మికులు మృతి చెందడం చర్చ నీయాంశంగా మారింది. తరచుగా షిఫ్ట్ మారే సమయంలోనే ప్రమాదాలు జరుగు తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఫార్మా ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే...

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** పోచంపల్లి మండలం దొతిగూడెంలోని హెజెలో ఫార్మా కంపెనీలో నిన్న రాత్రి రియాక్టర్ పేలుడు సంభవించి ఇద్దరు కార్మి కులు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం రోజు గాంధీ ఆసుపత్రిలో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరా మర్శించి వారికి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గతంలో కూడా ఈ కంపెనీలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఘటనను ఎమ్మెల్యే కుంభం అనిల్ తీవ్రంగా పరిగణించారు. వెంటనే భువనగిరి జిల్లా కలెక్టర్ తో చరవాణిలో మాట్లాడి , ప్రమాదానికి గల కారణా లపై సమగ్ర విచారణ జరిపి , బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే యశోద , సన్‌రైజ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి , వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితు లకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండటం తోపాటు , కంపెనీ యాజమాన్యం నుంచి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి నాయకులు పాక మల్లేష్ యాదవ్ , కళ్లెం రాఘవ రెడ్డి , సామా మోహన్ రెడ్డి , అంబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో మా పోరాటం ఆగదు

- విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తాం.
- అక్రమ అరెస్టులతో పోరాటం ఆపలేరు
- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** పాలిటెక్నిక్ కళాశాల బంద్‌కు వెళ్లకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్‌ను శనివారం ఉదయం 5:30 గంటలకు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి తరలించారు. విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపట్టేందుకు సిద్ధమైన నాయకుడిని ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని ఆయన అనుచరులు, విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే జీవో నంబర్ 97ను ప్రభుత్వం పునఃపరిశీలించి, వెంటనే రద్దు చేయాలని కోరారు.

**విద్యార్థుల పక్షాన పోరాటం**

విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు, కేసులతో ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రభుత్వం, పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్ని ముందస్తు అరెస్టులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు బీఆర్ఎస్‌వీ అండగా ఉంటుందని తెలిపారు.

**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ఉద్యమాలను అడ్డుకోవడం కాకుండా విద్యార్థుల సమస్యలపై చర్చించి పరిష్కారం చూపాలని రవి గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

జీవో నంబర్ 97 రద్దు చేసే వరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని, అరెస్టులు తమ పోరాటాన్ని ఆపలేవని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.

# కోనరావుపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

- సమ సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ ప్రధాన ధ్యేయం: పుట్ట రవి మాదిగ
- కోనరావుపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా అక్కెనపల్లి సురేష్ మాదిగ
- ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం: ఎమ్మార్పీఎస్ నాయకులు



**కోనరావుపేట :- ప్రజావాణి ఆగస్టు 23** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఇన్‌చార్జి ఎలగందుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ... మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి ఉద్యమాలు నిర్మించాలని, మహనీయుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. ఎమ్మార్పీఎస్ కోనరావుపేట మండల అధ్యక్షుడిగా అక్కెనపల్లి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మెర్గు వెంకటేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా ముత్యం రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రవి మాదిగ, కార్యదర్శిగా తాండ్ర ప్రతాప్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఆవునూరి లచ్చన్న మాదిగ, శోభ రాణి మాదిగ, తర్రె శంకర మాదిగ, గజ్జల అశోక్ మాదిగ, ఎగ్లాస్‌పూర్ సర్పంచ్ పసుల పోచయ్య మాదిగ, వివిధ గ్రామాల అధ్యక్షులు, కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

- శ్రీధర్‌బాబును విమర్శించే అర్హత లేదు.. పద్ధతి మార్చుకోవాలి.
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.





**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 22**మంథని ఎమ్మెల్యే డి. శ్రీధర్‌బాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు.మంథని నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పుట్ట మధు అసత్య,అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు.రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్‌రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొద్ద బాపన్న పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.శ్రీధర్‌బాబుపై ఇకనైనా అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని,మాజీ ఎమ్మెల్యే,మాజీ జెడ్పీ చైర్మన్‌గా ఉన్న హోదాను గుర్తెరిగి మాట్లాడాలని సూచించారు.

**సీబీఐ విచారణతోనే ఫ్రస్టేషన్......**

గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసుకు సంబంధించి సీబీఐ విచారణ నేపథ్యంలో పుట్ట మధు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తిరుపతి యాదవ్ ఆరోపించారు.రాజకీయ ఉనికిని కాపాడుకోవాలనే ఆందోళనతోనే శ్రీధర్‌బాబుపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు.....**

శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కోసం ఆయన కృషి చేస్తున్నారని తిరుపతి యాదవ్ పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం శ్రీధర్‌బాబు పనితీరును ప్రశంసిస్తున్నారని అన్నారు. గతంలో పుట్ట మధు అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఇసుక, మట్టి మాఫియాలకు ప్రాధాన్యం ఇచ్చారని, హత్యలు,అలజడులతో ప్రాంతాన్ని అల్లకల్లోలం చేశారని ఆయన ఆరోపించారు.

**ప్రజల తీర్పే సమాధానం....**

దశాబ్దాలుగా మంథని ప్రజలు శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు కుటుంబాన్ని ఆదరిస్తున్నారని,ఇందుకు ప్రజల విశ్వాసమే కారణమని అన్నారు.పుట్ట మధు ఇకనైనా ఆత్మవిమర్శ చేసుకుని తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు.ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు.మంథని నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, శ్రీధర్‌బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తాయని తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్,సుందిల్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఓబులాపూర్, ఇందిరమ్మ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేకే





**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 22** మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.శనివారం తంగళ్లపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామం, ఇందిరమ్మ కాలనీ (కేసీఆర్ నగర్)లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేకే మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల బతుకులు మెరుగుపడలేదని విమర్శించారు.పావలా వడ్డీకి సంబంధించిన నిధులను కూడా దోచుకున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆర్థిక భారం మోపిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంపై ఉన్న అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.మహిళలకు ఆర్థిక,రాజకీయ స్వావలంబన కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు బాటలు వేసిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీదేనని అన్నారు. పేదల సంక్షేమం,గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంత్యోదయ కార్డుల విధానానికి స్వస్తి పలికిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందించే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని కేకే మహేందర్‌రెడ్డి తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగేలా రాజు, ఇందిరమ్మ కాలనీ సర్పంచ్ గడ్డం రచన చోటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, ఏపీఎం చంద్రయ్య, ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ పర్శయ్య, ఉప సర్పంచ్ కొత్త సంతోష్, కొత్త రవి, పూర్మని లింగారెడ్డి, లింగాల భూపతి, జూపల్లి రాజేశ్వర్‌రావు, మందాటి తిరుపతి, పొన్నాల పరశురాములు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మోర లక్ష్మీరాజం, వెంకన్న, గుగ్గిళ్ల భరత్, గానది కిషన్, గట్టు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు,గీత కార్మికులు,చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ తదితర కేటగిరీలకు చెందిన వారి నుంచి చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.అర్హత ఉన్న వారు ఆగస్టు 30లోపు అవసరమైన ధ్రువపత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, కమిషనర్ ఎన్. మనోహర్ సూచించారు. అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# రాఖీ పండుగపై అపోహలు వీడండి. శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

- పౌర్ణమి తిథిపై స్పష్టత ఆగస్టు 28న రాఖీ పండుగ.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**రాఖీ పండుగను ఎప్పుడు నిర్వహించాలనే విషయంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను వీడాలని వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.ఆగస్టు 27,28 తేదీల్లో పౌర్ణమి తిథి ఉండటంతో రాఖీ పండుగ నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పౌర్ణమి తిథి ఆగస్టు 27న ఉదయం 9:08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28న ఉదయం 9:48 గంటలకు ముగుస్తుందని తెలిపారు.శాస్త్రోక్తంగా పౌర్ణమి తిథి ఆధారంగా ఆగస్టు 28న రాఖీ పండుగ నిర్వహించుకోవడం సముచితమని సదానిరంజన్ సిద్ధాంతి వివరించారు.అలాగే ఆగస్టు 28న ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు, మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు రాహు కేతు దోష నివారణకు పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా,శాస్త్రోక్తమైన వివరాలను తెలుసుకుని రాఖీ పండుగను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

# బీరప్ప గడ్డ లో దెబ్బ తిన్న సేవరేజ్ మాన్ హోల్ ల ను పునర్ నిర్మించాలి

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్ప గడ్డ డివిజన్ లో బాగా దెబ్బతిన్న సేవరేజ్ మ్యాన్ హోల్ లను పునర్ నిర్మించాలి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీవరేజ్ మ్యాన్ హోల్ ఎక్కడ దెబ్బతిన్న నాకు తెలియపరచండి మాజీ కార్పొరేటర్ బన్నాల బీరప్ప గడ్డ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సీవరేజ్ మ్యాన్ హోల్స్ బాగా దెబ్బతిన్నాయని దానివల్ల వర్షపు నీరు మ్యాన్ హోల్ లోకి చేరి సీవరేజ్ ఓవర్ ఫ్లోకి కారణం అవుతున్నాయని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలపడం జరిగింది.వారు వెంటనే స్పందిస్తూ వారి సిబ్బందితో కళ్యాణపురి రాఘవేంద్ర నగర్, బ్యాంక్ కాలనీ , ధర్మపురి కాలనీ బీరప్ప గడ్డలో ని కొన్ని ప్రాంతాలలో బాగా దెబ్బతిన్న మ్యాన్ హోల్ లను పునర్నిర్మాణం చేపియ్యడం జరిగింది కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అండ్ డిపార్ట్మెంట్ అధికారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి, రామాంజనేయులు, శ్యామ్, కళ్యాణ్పురి అసోసియేషన్ అధ్యక్షులు వికాస్ వారి అసోసియేషన్ సభ్యులు గణేష్ , వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే కుంభం...

- గాంధీభవన్ ఇష్టగోస్టిలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** గతంలో కేంద్ర ప్రభుత్వ నల్ల చట్టాలకు వ్యతి రేకంగా నిర్వహించిన రాజ్‌భవన్ ముట్టడి కార్య క్రమానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాంపల్లి బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తో కలిసి కోర్టుకు హాజరయ్యారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట యాదాద్రి జిల్లా డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ కాకునూరి మహేందర్ , కాంగ్రెస్ నాయకులు ఎడుమేకల మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు. అనంతరం గాంధీ భవన్‌కు చేరుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో ఇష్టాగోష్టిలో పాల్గొన్ని పలు అంశాలపై చర్చించడం జరిగింది.

# సుందిల్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- ప్రతి కుటుంబ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.
- గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి.







**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 22** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ జనగామ సదానందం,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు ఆర్ల ప్రణిత మనోజ్ కుమార్,8వ వార్డు సభ్యుడు బోగిరి స్వప్న తిరుపతి,12వ వార్డు సభ్యుడు విజయగిరి సదాశివచారి,గ్రామ కార్యదర్శి బి.రమేష్,గ్రామ పాలన అధికారి బి.నవీన్ కుమార్,రేషన్ డీలర్లు ఉట్ల రాజిరెడ్డి,బోగిరి దివాకర్ పాల్గొన్నారు.కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,సీనియర్ నాయకులు ఆర్ల సాయికుమార్, గోడిశాల శేఖర్,పూరెళ్ల మహేష్ గౌడ్,మునిగంటి రవితేజతో పాటు గ్రామస్థులు పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# జలసిరి పనులను పరిశీలించిన డీఆర్‌డీఓ

● దేశాయిపల్లిలో ఫారం పండ్ పనుల క్షేత్రస్థాయి తనిఖీ




**తంగళ్ళపల్లి ప్రజావాణి ఆగస్టు 22** వివిజి రామ్ జీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుదల, నీటి సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన జలసిరి కార్యక్రమం పనులను శనివారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అధికారి లక్ష్మీనారాయణ పరిశీలించారు. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఫారం పండ్ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచడంతో పాటు వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నరసింహులు, డీఏఓ అఫ్జల్ బేగం, ఎంపీడీఓ రమేష్, ఏపీఓ ఉ జేఈ రాజనర్సయ్య, ఏవో సంజీవ్ కుమార్, సర్పంచ్ కంకణాల రజిత రమేష్, ఉపసర్పంచ్ సిరిసిల్ల సురేష్, వార్డు సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, మండల కార్యదర్శి సలీం, టీఏ సుష్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుందిళ్లలో విద్యార్థులకు ఉదయపు అల్పాహారం

● ప్రాథమిక పాఠశాలలో పథకానికి శ్రీకారం.




**రామగిరి మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 22** విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉదయపు అల్పాహార పథకాన్ని రామగిరి మండలం సుందిల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం అందించడంతో పిల్లలు ఉత్సాహంగా పాఠశాలకు హాజరయ్యేందుకు దోహదపడు తుందని నిర్వాహకులు తెలిపారు .గ్రామ కార్యదర్శి బి.రమేష్, పాఠశాల సిబ్బంది, ఉపసర్పంచ్ జనగామ సదానందం,4వ వార్డు సభ్యులు ఆర్ల ప్రణిత మనోజ్ కుమార్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అల్పాహారం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్య గౌడ్,ఆర్ల సాయికుమార్,గోడిశాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు చదువుపై ఆసక్తి పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం,విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

# ఓబులాపూర్‌లో కాంగ్రెస్ నాయకుడి కుమారుడి వివాహానికి హాజరైన కేకే మహేందర్ రెడ్డి



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 22** ఓబులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్త రవీందర్ కుమారుడి వివాహ వేడుకకు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో ఆయన పాల్గొనడంతో కొత్త రవీందర్ కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేకే మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వివాహ వేడుక సందడిగా కొనసాగగా, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖానాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

● అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

● బల్ద మల్లేశం, సర్పంచ్, ఖానాపూర్.



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 22:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బల్ద మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బల్ద మల్లేశం మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ పొందేలా గ్రామస్థాయిలో అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ ఘనపురం రమేశ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు తెలు శ్రీశైలం, ఉడుత రమేశ్, గణపురం ఎల్లం, గ్రామ నాయకులు కాయిత కృష్ణమూర్తి, గుండెల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మగ్ధుంపూర్‌లో ఘనంగా శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమం




**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 22:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలకు నిర్వహించిన ఫల, పుష్పాది, జలాది వాసాల పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాంతంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పాడి, పంటలు సమృద్ధిగా పండి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు. దేవాలయ ప్రతిష్ఠా కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్,ఉప సర్పంచ్ లాస్య,మాజీ సర్పంచులు మాయోజు చక్రపాణి,కదారి ప్రభాకర్ రెడ్డి, అచ్చిన మల్లయ్య, మాజీ ఎంపీటీసీసభ్యుడు బట్ట బాలరత్నం తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

● సెప్టెంబరు 3న సిద్దిపేటలో జిల్లా సదస్సు విజయవంతం చేయాలి

● దేవులపల్లి రాజేం దర్, జిల్లా అధికార ప్రతినిధి, మహాజన రాజ్యాధికార సమితి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 22:** చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మహాజన రాజ్యాధికార సమితి జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే దళితుల హక్కుల సాధన కోసం మరో దశ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ ఆదేశాల మేరకు నంగునూరు మండల కేంద్రంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగాల నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవులపల్లి రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 3వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవులపల్లి రాజేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. దళితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దళితుల సంక్షేమ పథకాలు పేరుకే ఉన్నాయని చెప్పారు. క్షేత్రస్థాయిలో వాటి ప్రయోజనాలు అర్హులకు అందడం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.15 వేల కోట్లతో స్వయం ఉపాధి రుణాలు అందించాలని కోరారు. దళితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో హక్కులు, సంక్షేమ పథకాలు సాధించే వరకు విశ్రమించకుండా పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబరు 3న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా సదస్సుకు దళితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, కట్ట భూమయ్య, దేవులపల్లి సిద్దయ్య, దేవులపల్లి చంద్రయ్య, దేవులపల్లి కరుణాకర్, దేవులపల్లి యాదగిరి, దమ్మగళ్ల బాలరాజు, దేవులపల్లి నితిన్, గణేశ్, పాకల గణేశ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 22.** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంథని నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దుద్దిళ్ల శీను బాబుల ఆదేశాల మేరకు కమాన్ పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీమల సందీప్ హాజరయ్యారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర వహించాలని అన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంథని నియోజక వర్గానికి రాష్ట్ర మంత్రి అభివృద్ధి ప్రదాతగా నిలిచి కోట్లాది రూపాయలు మంజూరు చేయించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనేక సంక్షేమ పథకాలు చేయడం జరుగుతుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రెబల్ రాజ్ కుమార్ ఇప్పటికే కొనసాగుతుండగా ప్రధాన కార్యదర్శులుగా భూష శ్రావణ్,కుమ్మరి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా ఆకుల వెంకటేష్,బిల్లా వెంకటేష్, కార్యదర్శులుగా చొప్పరి శ్రీకాంత్,కోల రాజేష్, అధికార ప్రతినిధిగా వేల్పుల సాయి భవాని, కోశాధికారులుగా రేగొండ సందీప్,దొంతల రమేష్, ప్రచార కమిటీ కన్వీనర్ గా గుంజపడుగు నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జెమినీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

■ సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలి: ఎమ్మార్పీఎస్ నాయకులు

■ ఎమ్మార్పీఎస్ దామర మండల ఇంచార్జ్ ఆరేపల్లె పవన్ మాదిగ

■ ఎమ్మార్పీఎస్ దా మర మండల కో ఇిఇన్చార్జ్ గోవిందు రవికుమార్ మాదిగ




**దామర ప్రజావాణి ఆగస్టు 22** దామెర: ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని ఎమ్మార్పీఎస్ దామెర మండల ఇన్‌చార్జి ఆరేపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి చదువుకున్న యువతను భాగస్వాములను చేస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. పరకాల నియోజకవర్గంలోని దామెర గ్రామంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం వెలుపుల శ్రీనివాస్ మాదిగ, కొడకండ్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆరేపల్లి పవన్ మాదిగ, విశిష్ట అతిథులుగా దామెర మండల సహ ఇన్‌చార్జి గోవిందు రవికుమార్ మాదిగ, మాజీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ హాజరై మాట్లాడారు. పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు అన్నారు. మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. కుల వ్యవస్థ కారణంగా మెజార్టీ అణగారిన వర్గాలు పేదరికంలోనే కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. పేదరికం, వివక్షకు కారణమవుతున్న కుల వ్యవస్థను నిర్మూలించి దోపిడీ, పీడన, అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

చదువుకున్న యువతను గ్రామ కమిటీల్లో భాగస్వాములను చేయాలని, రాజకీయ పార్టీలతో సంబంధం లేని యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్‌తోపాటు అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటు చేసి ఉద్యమాన్ని విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.

దామెర గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

- అధ్యక్షుడు: దామెర ప్రశాంత్ మాదిగ
- అధికార ప్రతినిధి: ఈరెల్లి హరీష్ మాదిగ
- ప్రధాన కార్యదర్శి: కొడకండ్ల శ్రీను మాదిగ
- ఉపాధ్యక్షులు: కిరణ్ మాదిగ, దామెర సురేష్ మాదిగ, ఎడ్ల విజయ్ మాదిగ
- కోశాధికారి: దామెర సతీష్ మాదిగ
- కార్యదర్శులు: ఈసంపల్లి సందీప్ మాదిగ, నక్క రాజేందర్ మాదిగ
- సహాయ కార్యదర్శి: దామెర కృష్ణమూర్తి మాదిగ

కార్యక్రమంలో ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు పుట్ట బిక్షపతి మాదిగ, దామెర కుమార్ మాదిగ, దామెర రమేష్ మాదిగ, దామెర బొబ్బిలి మాదిగ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులను నాయకులు అభినందించారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే మండల కమిటీల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దామెర మండల సహ ఇన్‌చార్జి గోవిందు రవికుమార్ మాదిగ కోరారు.

# జన్నారపు కట్టయ్య దశదినకర్మకు హాజరైన పగడాల కాళీప్రసాద్



**నడికూడా ప్రజావాణి ఆగస్టు 22** కౌకొండ: గ్రామానికి చెందిన జన్నారపు కట్టయ్య దశదినకర్మ కార్యక్రమానికి శనివారం పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళీప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కట్టయ్య చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కట్టయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పగడాల కాళీప్రసాద్ మాట్లాడుతూ కట్టయ్య మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని అన్నారు. కష్టసుఖాల్లో ప్రజలకు అండగా నిలవడం, ఆపదలో ఉన్న కుటుంబాలను పరామర్శించడం తన బాధ్యతగా భావిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ జాతీయ మండలి సభ్యుడు మేకల రాజవీరు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు మేకల నరేష్, నడికూడ మండల అధ్యక్షుడు దివాకర్, కౌకొండ 74వ బూత్ అధ్యక్షుడు అల్లె నవీన్, 10వార్డ్ నెంబర్ మేకల రవళి, గోల్కొండ నిఖిల్, రాజేష్,ప్రభాస్, అల్లె శోభన్, కోమల, అజయ్, స్వల్పల సురేష్, రాజు, , చంటి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం తహశీల్దార్ కార్యాలయంలో గాలికి ఎగిరిన సమయపాలన: భోజనం వేళ పేరుతో అధికారుల దర్జా, ప్రజల అవస్థలు!

**వెంకటాపురం-నూగూరు, ఆగస్టు 22 (ప్రజావాణి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల తహశీల్దార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్య వైఖరి పరాకాష్టకు చేరిందని స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జిదారులకు అధికారుల సమయపాలనా రాహిత్యం శాపంగా మారింది. ప్రతినిత్యం మధ్యాహ్నం భోజన సమయం పేరుతో కార్యాలయం నుంచి వెళ్తున్న అధికారులు, సిబ్బంది గంటల తరబడి తిరిగి రాకపోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం భోజన విరామ సమయం నిర్ణీతంగా ఉన్నప్పటికీ, మధ్యాహ్నం 1 గంటకే కుర్చీలు ఖాళీ చేసి వెళ్తున్న అధికారులు మళ్లీ సాయంత్రం 3:30 గంటలు దాటినా విధుల్లోకి రాకపోవడంపై ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, భూ సర్వేలు, రిజిస్ట్రేషన్లు మరియు ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మండల పరిధిలోని మారుమూల గ్రామాలు, గూడేల నుంచి రోజువారీ కూలీ పనులు వదులుకుని, వేల రూపాయల ఛార్జీలు పెట్టుకుని వస్తున్న నిరుపేద ప్రజలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల తరబడి కార్యాలయ వరండాల్లో, చెట్ల కింద వేచి చూసీ చూసీ






అలసిపోతున్నామని, కనీసం సమాధానం చెప్పే నాథుడు కూడా కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అత్యవసర పనుల కోసం వచ్చి గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంటే, మరోవైపు పనులు కాక రోజులు, వారాల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు.
ఇంత జరుగుతున్నా మండల స్థాయి అధికారుల తీరుపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే కింది స్థాయి సిబ్బందికి జవాబుదారీతనం లేకుండా పోతోందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజా సేవకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన రెవెన్యూ శాఖలో ఇలాంటి పరిస్థితి నెలకొనడం శోచనీయమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వెంకటాపురం తహశీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరుతో పాటు ఖచ్చితమైన సమయపాలన పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేయాలని మండల ప్రజలు, రైతాంగం డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత బ్రేక్‌ఫాస్ట్ ట్రయల్ రన్ పరిశీలన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించనున్న బ్రేక్‌ఫాస్ట్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని పెద్దపల్లి నోడల్ అధికారి కల్పన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్ అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి కల్పన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూస్, బ్యాగులు, ఉచిత భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ కళాశాలకు హాజరై, అధ్యాపకులు బోధించే అంశాలను శ్రద్ధగా అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. డ్రగ్స్, మద్యపానానికి దూరంగా ఉండాలని హితవు పలికారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంటర్మీడియట్ బోర్డు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఉష, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు

**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 22.** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం జరుగుతుందని కమాన్ పూర్ మండలం పేరాపల్లి సర్పంచ్ బొంగోని నరేష్ గౌడ్ అన్నారు. శనివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పేరాపల్లి గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాలను సర్పంచ్ సదయ్య అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి ఇందిరమ గృహాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారి కే ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సాయి శ్రీ, ఉపసర్పంచ్ పల్లవి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నోజు రాజయ్య తోపాటు నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై సమగ్ర చర్చ జరగాలి

- ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం ఇచ్చి బలమైన విధానం రూపొందించాలి:
- తెలంగాణ ప్రజా ఫ్రంట్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై సమగ్ర చర్చ జరిపి, ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం ఇస్తూ బలమైన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 23న హన్మకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న బహిరంగ చర్చా వేదికకు సంబంధించిన కరపత్రాలను శనివారం పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు చేసిన త్యాగాలు చారిత్రాత్మకమైనవని అన్నారు. వేలాది మంది ఉద్యమకారుల పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత



ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య, యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ వంటి కీలక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని జిల్లా కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యమకారుల హక్కులు, నిరుద్యోగ యువత సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో అవసరమైన మార్పులపై ప్రభుత్వం సమగ్రంగా దృష్టి సారించాలని కోరింది. టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యోగుల కమిటీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉదయం 11 గంటలకు హన్మకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్‌లో 'బహిరంగ చర్చా వేదిక' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు ఉపాధి, ఇళ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఖాళీ పోస్టుల భర్తీ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ బలోపేతం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై బహిరంగ చర్చ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కంపల్లి అంజన్న, కె. రాజు, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, సామాజిక ఉద్యమకారులు రామిల్ల బాపు, మంచినీళ్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ వన్ టౌన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 22** మిర్యాలగూడ పట్టణ భారతీయ జనతా పార్టీ వన్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధా బాలకృష్ణ గారికి పలు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువల అభివృద్ధి పనులు తారతమ్యం లేకుండా చేపట్టాలని కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా దోమల సమస్య తీవ్రంగా పెరిగిందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పలు వార్డుల్లో వీధికుక్కల బెడద అధికంగా ఉందని, వాటిని పట్టించి సంరక్షణ కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని వార్డుల్లో సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ ద్వారా రాత్రి వేళల్లో నైట్ పెట్రోలింగ్‌ను మరింత విస్తృతంగా నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వన్ టౌన్ అధ్యక్షులు బంటు గిరి, ఉపాధ్యక్షులు మూల రాజిరెడ్డి, కొంగరి వెంకటరమణ, చిలుకూరు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెలుగు నాగరాజు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బంటు యాదగిరి, ఓబీసీ వన్ టౌన్ అధ్యక్షులు మండల సోములు, సీనియర్ నాయకులు చిలుకూరి రమాదేవి శ్యామ్, పోరెడ్డి, కంచుకొమ్ముల వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వాసనల 'తీజ్' సంబరం.. అక్షరశాలల్లో సంస్కృతి గలగల!

- శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ప్రకృతి ఆరాధన.. బంజారా సంప్రదాయాల కనులపండుగా.
- ర్యాంకుల వేటలో మూలాలను మరుస్తున్న తరుణాన.. విద్యార్థుల సాంస్కృతిక చైతన్యం.
- సమాజాన్ని ఆలోచింపజేస్తున్న పాఠశాల యాజమాన్యం చొరవ.










**కేసముద్రం ఆగష్టు 22,ప్రజావాణి.** పుస్తకాల మోత.. మార్కుల వేట.. గ్లోబలైజేషన్ పరుగుల నడుమ నేటి తరం తన అస్తిత్వాన్ని, మట్టి మూలాలను మరుస్తున్న తరుణంలో.. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ శనివారం ఒక అద్భుతమైన సాంస్కృతిక వేదికగా మారింది. గిరిజనుల ఆత్మగౌరవానికి, ఆకుపచ్చని ప్రకృతి ఆరాధనకు సజీవ సాక్ష్యంగా నిలిచే 'తీజ్' పండుగను పాఠశాల ఆవరణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నాలుగు గోడల మధ్య అక్షరాలు నేర్పడమే కాదు, సమాజపు మూలాలను గౌరవించడమే నిజమైన విద్య అని నిరూపించిన ఈ వేడుక, చూసే ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించి, ఆలోచింపజేసింది.

**తండాని తలపించిన పాఠశాల.. నవధాన్యాల కాంతులు.!**
కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు సాంప్రదాయ బంజారా దుస్తులు, కంచు ఆభరణాలు ధరించి గిరిజన పల్లె పడుచుల్లా మెరిసిపోయారు. మొలకెత్తిన నవధాన్యాల బుట్టలను తలపై పెట్టుకుని వారు లయబద్ధంగా ఆడుతుంటే.. ఆధునిక పాఠశాల ప్రాంగణం కాస్తా ఒక సాంప్రదాయ గిరిజన తండాలా మారిపోయింది. వారు చేసిన సంప్రదాయ నృత్యాలు, పాడిన పాటల్లోని మట్టి వాసన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. మన మూలాల్లో ఇంతటి అందం, అంతర్లీనమైన జీవన వేదాంతం ఉందా అని ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయేలా ఆ ప్రదర్శనలు సాగాయి.

**ప్రకృతిని ప్రేమించే సంస్కృతి.. సమాజానికి ఒక సందేశం!**
ఈ వేడుకను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చిర్రయాకాంతం గౌడ్ మాట్లాడిన మాటలు కేవలం ఉపన్యాసంగా కాకుండా, నేటి సమాజానికి ఒక దిక్సూచిలా నిలిచాయి.

**ప్రకృతితో అనుబంధం:**
తీజ్ పండుగ అంటే కేవలం వినోదం కాదు.. సకాలంలో వర్షాలు కురిసి, లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రకృతిని దైవంగా భావించి పూజించే మహోన్నత సంస్కృతి అని ఆయన గుర్తుచేశారు.

**బాధ్యత మనదే:**
ఆధునిక విద్యను అందిస్తూనే, పిల్లలకు మన సంస్కృతిపై గౌరవాన్ని, అవగాహనను పెంచడం విద్యాసంస్థల కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

**విద్యావ్యవస్థకు ఒక మేల్కొలుపు.!**
పుస్తకాల సంచుల బరువుల నడుమ నలిగిపోతున్న నేటి విద్యావిధానంలో, శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ యాజమాన్యం తీసుకున్న ఈ చొరవ అభినందనీయం. చదువు అంటే కేవలం మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదు.. సమాజం, సంస్కృతి, తోటి మనుషుల పట్ల గౌరవాన్ని నేర్పడమేనని ఈ కార్యక్రమం నిరూపించింది. కార్పొరేట్ సంస్కృతి వైపు పరుగులు పెడుతున్న మిగతా పాఠశాలలకు కూడా ఈ ప్రయోగం ఒక మార్గదర్శిగా మారాలి. గిరిజన ఆచారాలను గౌరవిస్తూ నిర్వహించిన ఈ పండుగ. ప్రతి ఒక్కరి హృదయంలో, సమాజంలో ఎప్పటికీ చెరగని ముద్రగా నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## అదనపు కలెక్టర్ కు ఆహ్వాన పత్రం అందజేత

**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు22.** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ కి ఆది వరహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ శనివారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలకు తప్పకుండా హాజరు కావాలని అరుణశ్రీని దామోదర్ కోరగా ఆమె సుముఖంగా స్వామివారి దర్శనానికి తప్పకుండా వస్తానని అన్నారు. ఆయన వెంట ఈవో కొసనకాంతరెడ్డి డైరెక్టర్ చాట్ల రాయమల్లు ఉన్నారు.



## కాకతీయ హైస్కూల్‌లో నీటి పొదుపుపై అవగాహన






**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 22, ప్రజావాణి:** మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో ఎస్ఎల్ఎం (స్టూడెంట్ లీడ్ మూవ్‌మెంట్)కార్యక్రమంలో భాగంగా "నీటిని పొదుపు చేద్దాం.. భవిష్యత్ తరాలను కాపాడుదాం" అనే సందేశంతో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లీడ్ కోఆర్డినేటర్ పావని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. నీటిని వృథా చేయకుండా వినియోగించడం,అవసరం లేనప్పుడు కుళాయిలు మూసివేయడం, లీకేజీలను వెంటనే సరిచేయడం, వర్షపు నీటిని సంరక్షించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు ముఖ్య అతిథిగా త్రీడీ ఆర్టిస్ట్ డి. శివరామకృష్ణ పాల్గొని, నీటి ప్రతి చుక్క అమూల్యమని, నీటిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

- ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం.
- గ్రామ సర్పంచ్ యమునా శ్రీనివాస్.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డ్స్ జల్లారం సర్పంచ్ యమునా శ్రీనివాస్ పంపిణీ చేయడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుంది ఇందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు ఈ కార్డుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా సు లభంగా జరిగే అవకాశం ఉందని తెలియజేశారు స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల లబ్ధిదారుల వివరాలు డిజిటల్ విధానంలో అందుబాటులో ఉండడంతో రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట పడుతోందని అన్నారు కార్డుల పంపిణీతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల సేవలు మరింత సులభంగా అంద ను న్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శి యువకులు పాల్గొన్నారు

ప్రజావాణి
తెలుగు డైలీ
ఆదివారం ,
ఆగస్టు 23, 2026



# రాఖీ పండుగ పై అపోహాలు వద్దు...

- పౌర్ణమి తిథిపై స్పష్టత ఆగస్టు 28న రాఖీ పండుగ.
- స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు.



**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** రాఖీ పండుగను ఎప్పుడు నిర్వహించాలనే విషయం లో ప్రజల్లో నెలకొన్న అపోహాలను వీడాలని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు శనివారం రోజు తెలిపారు. ఆగస్టు 27 , 28 తేదీల్లో పౌర్ణమి తిథి ఉండటంతో రాఖీ పండుగ నిర్వహణ పై సందేహాలు వ్యక్తమవు తున్నాయని ఆయన పేర్కొన్నారు. పౌర్ణమి తిథి ఆగస్టు 27న ఉదయం 9:08 గంటలకు ప్రారంభ మై , ఆగస్టు 28న ఉదయం 9:48 గంటలకు ముగుస్తుందని తెలిపారు. శాస్త్రోక్తంగా పౌర్ణమి తిథి ఆధారంగా ఆగస్టు 28న రాఖీ పండుగ నిర్వహించు కోవడం సముచితమని శ్రవణాచార్యులు నేడు ఆలయానికి విచ్చేసిన భక్తులకు వివరించారు. అలాగే ఆగస్టు 28న ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు , మధ్యాహ్నం 12:14 నుంచి 1:05 గంటల వరకు రాహు కేతు దోష నివారణ కు పూజలు నిర్వహించు కోవచ్చని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్య మాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, శాస్త్రోక్తమైన వివరాలను తెలుసుకుని రాఖీ పండుగను నిర్వహించు కోవాలని ఆయన సూచించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి,ఆగస్టు 22 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో అకాల మరణం చెందిన ఎలకంటి మణెమ్మ, సాన భాగయ్య, గౌరవేణి లక్ష్మీ, ఎల్లుమెట్ల లక్ష్మి కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు (పీఏ సిఎస్ చేర్మెన్)ఒగ్గు దామోదర్పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని,ఎవరు అధైర్యపడవద్దని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరీ శ్రీనివాస్ రెడ్డి, రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అమరాజు ప్రశాంత్, పుల్ల పోచయ్య, ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి, కోరుకొప్పుల సంపత్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ,శ్రీ కట్ట మైసమ్మ 4వ వార్షికోత్సవ వేడుకలు

- పాల్గొన తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు



**మేడిపల్లి ఆగస్టు 22( మన ప్రజావాణి)** శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ,శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లీ4వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి,బండి శ్రీరాములు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు,భక్తులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి,శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చంద్రారెడ్డికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్తూరి సాయి,దేవరాజు,భాను, కృష్ణ,శేఖర్,రాజు,మధుకర్ రెడ్డి,సంగమేష్,శ్రవణ్ రెడ్డి, రమ,భక్తులు,స్థానిక నాయకులు,యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితురాలికి రూ.3.50 లక్షల ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**ప్రజావాణి శాయంపేట** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని వ్యాధుల చికిత్స కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి దానం మేఘన కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోడుప్పల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

- తుప్పత్ ఆనంద్
- శ్రీ బంగారు మైసమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష
- రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో, తెలంగాణలో బిజెపి దే అధికారం



**మేడిపల్లి ఆగస్టు 22( మన ప్రజావాణి )**తెలంగాణ సంస్కృతిక, చారిత్రాత్మక వైభవానికి ప్రతికైన బోనాల పండుగను ఆషాఢ,శ్రావణ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా వాడ వాడల అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇది మహాకాళి (పోచమ్మ, ఎల్లమ్మ,మైసమ్మ తదితర గ్రామ దేవతలకు) అంకితమైన పండుగ. తెలంగాణ రాష్ట్ర పండుగ. 'బోనం'అనగా'భోజనం' అని అర్థం. కొత్త మట్టి లేదా రాగి కుండలో అన్నం,పాలు,బెల్లం కలిపి వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ కుండలను పసుపు, కుంకుమ,వేప ఆకులు, జ్యోతితో అలంకరిస్తారు. మహిళలు వీటిని తమ తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో ఆలయాలకు తీసుకువెళతారు. ఆషాఢ మాసంలో గోల్కొండ కోటలోని జగదాంబిక మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పించడంతో ప్రారంభమైన బోనాల పండుగ ఉత్సవాలు పోతురాజుల ఆటలు, శివసత్తుల నృత్యాలు, జాతర చివరి రోజు నిర్వహించే'రంగం'(భవిష్యవాణి) కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యత సంతరించు కున్నాయి. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ ప్రజలకు,భక్తులకు కొంగుబంగారంగా వెలిసిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. బోడుప్పల్ పరిధిలో నేడు జరిగే బోనాల పండుగ సందర్భంగా బిజెపి నాయకులు తుప్పత్ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి,ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో బోనాల పండుగను జరుపు కోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం విశ్వ గురువుగా ఎదుగు తుందని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జిహెచ్ఎంసి,మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని,తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లిని వేడుకున్నట్లు తుప్పత్ ఆనంద్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా లింగాభిషేకం

- ఫైజాబాద్ హనుమాన్ ఆలయంలో శ్రావణ ప్రత్యేక పూజలు
- గురుస్వామి ఘనోరె రాజేందర్ ఆధ్వర్యంలో -ఘనంగా అభిషేకం భక్తులకు తీర్థప్రసాదాల వితరన
- ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు





**చిలిపిచేడ్, ఆగస్టు 22 (ప్రజావాణి)**చిలిపిచేడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని హనుమాన్ దేవాలయంలో గురుస్వామి ఘనోరె రాజేందర్ ఆధ్వర్యంలో లింగాభిషేకం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి తోరణాలు, పూలతో దేవాలయాన్ని, దేవతా మూర్తులను అందంగా అలంకరించారు. శాస్త్రోక్తంగా గణపతి పూజతో ప్రారంభించి, శివలింగానికి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పాలు, తేనె, చక్కెర, పెరుగు, గంగా జలంతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక మంగళహారతి నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని శివపరమాత్ముని ప్రార్థించారు. గురుస్వామి రాజేందర్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా శ్రావణ మాసం, కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, ఇకముందు కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు. గ్రామప్రజల సాకారంతోని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నాం, శ్రావణ మాసం చివరి రోజున హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో 24 గంటల అఖండ భజన (సత్తా) నిర్వహిస్తామని, కడాయి వేసి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తామని తెలియజేశారు.

# ప్రకృతే ప్రథమ గురువు

- జీవం పుట్టుక, మనుగడకు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరం
- పంచ భూతాలే సృష్టి మూలాలు
- పంచ భూతాలే పదార్థం, పదార్ధమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 22(ప్రజా వాణి )** విశ్వంలో జీవం, పుట్టుక, మనుగడకు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరము,ఈ ఐదింటిని పంచ భూతాలు అని పిలుస్తారు ,పంచ భూతాలే సృష్టి మూలాలు,పంచ భూతాల ద్వారా ఏర్పడిన ప్రాణులు, పంచ భూతాల ద్వారా వచ్చిన వాటిని ఆహారంగా స్వీకరిస్తూ కొంతకాలం జీవించి, ఆ తర్వాత తిరిగి పంచ భూతాలైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంలోనే కలిసిపోతాయి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం సర్వంతర్యామి. పంచభూతాలే పదార్థం, పదార్థమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి.గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశాల సమ్మిలితమే ప్రకృతి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశాల కలయికే మానవ దేహం. అన్ని ప్రాణుల కన్నా మనుష్యులు అత్యంత తెలివైన ప్రాణులు కావడంతో ప్రకృతిలోని అన్నింటిపై ఆధిపత్యం కలిగి పైచేయి సాధించారు. అదేక్రమంలో ప్రకృతి నియమాలను ఉల్లంఘించి మానవులు సృష్టిస్తున్న విధ్వంసానికి నిరంతరం భారీ మూల్యం చెల్లిస్తున్నారు. జీవ చక్రాన్ని అర్థం చేసుకుంటూ, ప్రకృతి నియమాలను పాటిస్తూ ప్రతి మనిషి,మనిషిగా జీవించడానికి ప్రయత్నించాలి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం మరియు వాటి ద్వారా లభించే వాటిని సరైన క్రమంలో సద్వినియోగం చేసుకుంటూ మానవీయ విలువలు పెంపొందించాలి. మానవీయ సంస్కృతిని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. పంచ భూతాల నుండి వచ్చిన మనిషితో సహా మరేవి శాశ్వతం కావు. పంచ భూతాలు మాత్రమే యదార్ధమైనవి, శాశ్వతమైనవి. భూమి ఓర్పుతో ప్రేమను పంచుతుంది. గాలి నిరంతరం కదులుతూ చైతన్యాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అగ్ని సాహసంతో మండుతూ వేడిని, వెలుగునిస్తుంది. ఆకాశం సమానతకు అద్దం పడుతుంది. నీరు స్వచ్ఛతను చాటుతుంది. ఒకప్పుడు మానవులు పంచ భూతాల ప్రకృతితో మమేకమవుతూ, వాటికి అనుగుణంగా తమ జీవన విధానాన్ని కొనసాగించారు. నేటి నాగరిక మానవులు అనాగారికంగా వ్యవహరిస్తూ ప్రకృతిలోని వనరులను ధ్వంసం చేస్తూ విధ్వంస సంస్కృతికి వారసులుగా మారుతున్నారు. తోలి మానవులు ఆహారం లేదా అవసరాల కోసం ఇతర జీవులతో ఘర్షణ (విజాతి ఘర్షణ) పడేవారు. నేటి మానవులలో కొందరు అత్యాశతో కూడిన సంపద, ఆధిపత్యం, అధికారం కోసం సాటి మానవులతో విపరీతమైన ఘర్షణ (సజాతి ఘర్షణ) పడుతున్నారు. సాటి మనుష్యులపైబల ప్రయోగాన్ని, హింసను ప్రయోగిస్తున్నారు. అది పూర్తిగా అనాగరిక చర్య. ఈ ఘర్షణ ఇలాగే కొనసాగితే కాలక్రమేనా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోతుంది. మన పూర్వీకులు ప్రకృతిలో ఉండే గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం మొదలైన అంశాల పట్ల ఆసక్తిని కనబరుస్తూ, వాటిని పరిమితంగా వినియోగించుకుంటూ ప్రకృతితో మమేకం అవుతూ జీవించేవారు. మధ్య యుగాలలో ఏర్పడిన మత సంస్కృతి మనుషుల మధ్య విభజన రేఖను గీస్తూ మానవత్వాన్ని మంట కలుపుతుంది. మనిషిని మనిషిగా చూడలేని దౌర్భాగ్యమైన, అతి దారుణమైన సంస్కృతిని పెంచి పోషిస్తుంది. కులం, మతం ఆధారంగా మనుషులను పూర్తిగా వేరు చేయడమే గాక పరస్పరం శత్రువులుగా చిత్రీకరించింది. మతాలు తమ తమ సంస్కృతి, సంప్రదాయాల పేరుతో ప్రజల మధ్య మూర్ఖత్వంతో కూడిన గుడ్డి నమ్మకాలను, అంద విశ్వాసాలను బలంగా రూపొందించి అమలు చేస్తూ మానవులను అసమర్థ జీవన విధానంలోకి నెట్టి వేస్తున్నాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలు జరిపిన అవిరాల కృషిని, విజ్ఞానాన్ని సైతం అమాంతం తొక్కి పడుతున్నాయి. ప్రజల మధ్య శాస్త్రీయ,స్నేహ భావజాలాన్ని పెంపొందించకుండా అడ్డుకుంటు న్నాయి. మానవ మనుగడకి, సకల జీవరాశులకి అత్యంత అవసరమైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం మొదలైన ప్రకృతి పరమైన యదార్థ అంశాల పట్ల ప్రజలకు అపారమైన అవగాహన, ఆచరణ కలిగించాల్సిన సందర్భాన్ని తోసిపుచ్చి, అన్నింటికి కారణం దేవుడనే తప్పుడు నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. మానవులతో సహా సకల ప్రాణుల పుట్టుక, మనుగడ, మరణం తదితర అన్ని అంశాలు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంతోనే ముడిపడి ఉన్నాయన్న యదార్థ సంగతిని దాచి పెట్టి, కొంతమంది మనుషులను మహాపురుషులుగా చిత్రీకరించి వారి స్థానంలో విగ్రహాలను ప్రోత్సహించి మూఢ విశ్వాసాలను ప్రజల మనస్సుల్లో నింపారు. మనిషికి పంచేంద్రియాలు ఎంత ముఖ్యమో సకల జీవరాసులకు గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం అంతే అవసరం. ఇవన్నీ పదార్థ రూపంలో, భౌతిక రూపంలో కనబడుతూ వాస్తవికతను, యదార్థతను కలిగి ఉన్నాయి. సకల జీవరాసులలో మనుషులు మాత్రమే దైవత్వం అనే భావనను ఏర్పరచుకొని తమ మనుగడ సాగిస్తున్నారు. మనుషులు మినహా మరే ఇతర జీవరాసులు దైవం అనే భావన లేకుండానే జీవిస్తున్నాయి. దైవం అనే చర్చ మానవ మానుగడలో అప్రధానమైనది, కొందరు మానవులు దైవం అనే భావనను కలిగి ఉండి వాస్తవిక జీవన విధానానికి దూరంగా ఉంటూన్నారు. అశాస్త్రీయతను, శాస్త్రీయతగా ప్రజలచేత నమ్మిస్తూ, సకల జీవరాసులకు, సమస్త ప్రకృతికి వినాశనకారిగా మారుతున్నారు. ఆధిపత్య పాలకులు, వారి బంధు-మిత్రులు అభివృద్ధి పేరుతో విచ్చలవిడి వనరుల వినియోగంతో ప్రకృతిని విధ్వంసం చేస్తున్నారు. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం కలుషితం చేస్తున్నారు. మానవ జీవితాలను దుర్భరం చేస్తూ, సమాజ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు ప్రకృతి ద్వారా చైతన్యం పొంతూ పాలకులపై వత్తిడి తెవాలి. విధ్వంసంతో కూడిన అనవసర వనరుల వినియోగాన్ని నిలువరించాలి. ప్రకృతి ఆధారిత మానవాభివృద్ధి ప్రణాళికలు రచించాలి. ప్రకృతే ప్రథమ గురువు.



ప్రకృతి పాఠాలు నేర్వాలి. మానవీయ విలువలతో నవ సమాజ నిర్మాణానికి పూను కోవాలి. అందుకోసం మానవ జీవన సరళిలో ప్రకృతి ఆధారిత మార్పులను ఆహ్వానించాలి. ప్రకృతి నియమాలను నిరంతరం ఆచరించాలి. వాస్తవికత, శాస్త్రీయత, మానవీయ విలువల ఆధారంగా జీవించాలి. దైనందిన జీవితంలో పంచ భూతాల ప్రాధాన్యతను, స్ఫూర్తిని మరువకూడదు. స్వచ్ఛత, సమానత్వం, సాహసం, చైతన్యం, ప్రేమ కలిగి ఉండాలి. గుడ్డిగా దేన్ని నమ్మకూడదు, నిరంతరం పరిశీలించాలి, పరీక్షించాలి,ఫలితాలను సరిచూసు కోవాలి. ఇతరుల ఆహారపు అలవాట్లు, వేష ధారణ, మనో భావాలను గౌరవించాలి. ప్రకృతి, సహజ వనరుల పరిరక్షణకు బద్ధులై ఉండాలి, అత్యాశతో కూడిన అనవసర వినియోగం, విధ్వంసానికి పూనుకోవద్దు. మనుషులను లేదా వ్యక్తులను దైవాలుగా లేదా దైవానికి ప్రతినిధులుగా చూడొద్దు. ఏ రకంగానైనా సాటి మానవుల పట్ల వివక్షత చూపరాదు, మానవుల పట్ల హింస (సజాతి ఘర్షణ)కు పాల్పడరాదు. అమానవీయ విలువలతో కూడిన మానవ జీవన సంస్కృతి, నాగరికతలను భూమి, గాలి,నీరు, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాల సైద్ధాంతిక అవగాహనతో మానవీకరించాలి. భౌతిక, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారిత మానవ జీవన సంస్కృతి, నాగరికతలను ప్రజల మధ్య నెలకొల్పాలి. ఆచరణాత్మక ఆలోచన, కార్యాచరణ, భావజాల వ్యాప్తితో ప్రజలను చైతన్య పర్చాలి. విశ్వ మానవ శ్రేయస్సు కోసం కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, లింగ భేదం చూపకుండా ఈ భావజాల వ్యాప్తి మరియు కార్యాచరణలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలి.గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం పట్ల సరైన అవగాహన, ఆచరణను కలిగి వున్నప్పుడే మానవ జీవితాలకు ఒక సార్ధకత లభిస్తుంది. సమాజంలో నెలకొని ఉన్న మతపరమైన ఆధిపత్య, మూఢత్వ సంస్కృతి, సాంప్రదాయాలకు భిన్నంగా గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం ప్రధాన భూమికగా నూతన సంస్కృతి, సాంప్రదాయాలను ఏర్పరుచుకొని, ఇప్పటి వరకు యదార్థ జీవన విధానం కోసం పాటుపడిన తత్వవేత్తలను, వారు ప్రవచించిన సిద్ధాంతాలను, సమూహాలను ఆలంబనగా చేసుకొని మానవీయ కోణంలో వాస్తవిక జీవన విధానంతో నవ సమాజ నిర్మాణానికి దారులు వెతుకుదాం.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా యూరాలజీ శస్త్రచికిత్సలు

● సూపర్ డెంట్ డా శ్రీధర్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22:** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో యూరాలజీ విభాగానికి సంబంధించిన రెండు శస్త్రచికిత్సలను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రజలకు సూచించారు. పెద్దపల్లి జిల్లా చందపల్లి గ్రామానికి చెందిన 59 ఏళ్ల మహిళ మూత్ర విసర్జన సమయంలో మంటతో జిల్లా ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఆమె ఎడమ కిడ్నీలో దీర్ఘకాలంగా రాళ్లు ఉండటంతో కిడ్నీ పనితీరు పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. నాన్-ఫంక్షనల్ కిడ్నీ శరీరంలో ఉండటం వల్ల భవిష్యత్తులో ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్యులు లెఫ్ట్ నెఫ్రెక్టమీ (లెఫ్ట్ నీఫరెక్టమీ ) శస్త్రచికిత్స నిర్వహించి ఆ కిడ్నీని విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. అలాగే పెద్దపల్లి జిల్లా నిమ్మనపల్లి గ్రామానికి చెందిన 46 ఏళ్ల మహిళకు నెల రోజుల క్రితం కిడ్నీలో రాళ్లు ఉండటంతో డీజే స్టెంట్ డి జె స్టెంట్ ) అమర్చారు. తాజాగా ఆమెకు డీజే స్టెంట్ రిమూవల్ (డీజే స్టెంట్ రిమోవల్ ) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ రెండు శస్త్ర చికిత్సల్లో యూరాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, అనస్తీషియా వైద్యులు డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి, డాక్టర్ కృష్ణవేణితో పాటు ఓటీ సిబ్బంది పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్య బృందంతో పాటు ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న యూరాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గొడిసెలపేటలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి గ్రామ శాఖల అధ్యక్షుల నియామకం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 22 (ప్రజావాణి)** :జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిసెలపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్ పీ) గ్రామ శాఖ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి రేణిగుంట్ల సాగర్ సూచనలతో ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఈ నియామక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గొడిసెలపేట గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా అరిక్కిల్ల ప్రశాంత్, ఎంఎస్ పీ గ్రామ అధ్యక్షుడిగా గజ్జెల మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ పార్టీలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంస్థ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులు అరిక్కిల్ల ప్రశాంత్, గజ్జెల మల్లయ్య మాట్లాడుతూ... మాదిగల హక్కులు, వర్గీకరణ రిజర్వేషన్లు, సామాజిక న్యాయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ ఉమ్మడి మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# హంగర్గ వీర జవానుకు గ్రామస్థుల ఘన స్వాగతం

- దేశ సేవ ముగించి స్వగ్రామానికి చేరిన గొడుగు గంగాధర్.
- పదవి విరమణ సైనికుడికి పోతంగల్ నుండి హంగర్గ వరకు అభినందన ర్యాలీ.
- సొంత పాఠశా లలోనే సన్మానం.95 మంది విద్యార్థులకు దుస్తుల పంపిణీ.





**కోటగిరి/ప్రజావాణి:**–పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామ పాఠశాలలో చదువుకొని దేశ సైనికుడిగా 15 సంవత్సరాల సుదీర్ఘ కాలం భారత మాత సేవ చేసి పదవీ విరమణ పొంది న గొడుగు గంగాధర్ కు గ్రామస్థులు శనివారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల కేంద్రం నుండి హంగర్గ గ్రామం వరకు ఆయనకు అభినందన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హంగర్గ ప్రాథమికోన్నత పాఠశాలలో పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో గొడుగు గంగాధర్ తాను చదువుకున్న పాఠశాలలో చదువుతున్న 95 మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. రానున్న రోజులలో పాఠశాల అభివృద్ధికి తన వంతుగా తోచిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామస్తులు గొడుగు గంగాధర్ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. 15 సం.ల సుదీర్ఘ కాలం భారత మాత సేవ చేసి పదవీ విరమణ పొందడం గర్వకారణమని కొనియాడారు. సొంత గ్రామ పాఠశాలలో చదువుకొని దేశ సరిహద్దుల్లో సేవ చేసి తిరిగి అదే పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు .గొడుగు గంగాధర్ లాంటి వీర జవాన్లు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, యువత దేశ సేవ వైపు ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోటగిరి మండల ఏఎంసీ మాజీ చైర్మెన్ నీరడి గంగాధర్, సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ దుర్కి గోపి, పోతంగల్ మండల ఎంఈఓ సాయిలు, హంగర్గ ప్రాథమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజ నర్సింహను కలిసిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**తెలంగాణ రాష్ట్ర వైద్య , ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ , శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర రాజనర్సింహని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శని వారం రోజు హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని మంత్రి దామోదర రాజనర్సింహకి అందజేశారు. అనంతరం ఆలేరు నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు , ముఖ్యంగా వైద్య , ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశాలపై ఇరువురు చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంత్రి దృష్టికి పలు అంశాలను తీసు కెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి , ప్రజా సంక్షే మానికి సంబంధించిన అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# ప్రతి బాలబాలికకు భద్రమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత... !

● జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం-2024 క్రింద బాలల సంరక్షణ అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రత్యేక అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, తల్లి కోడి తన రెక్కల కింద పిల్లలను పెట్టుకుని ప్రమాదాల నుండి ఎలా ఆప్యాయంగా కాపాడుకుంటుందో, సమాజంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అదే రీతిలో ప్రేమతో, బాధ్యతతో సంరక్షించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలపై, తమ ప్రాథమిక హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో చిన్న పిల్లలకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్' గురించి సరైన రీతిలో అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలన్నారు. అనవసరపు స్పర్శను గుర్తించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు (భయం, ఒంటరితనం, ఆందోళన) కనిపిస్తే టీచర్లు వెంటనే గమనించాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే మార్గదర్శకులుగా నిలవాలన్నారు. బాలల సంరక్షణ అధికారులు తమ విధులను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, పిల్లలపై జరుగుతున్న వేధింపులపై తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలన్నారు. "మొక్కై వంగనిది.. మానై వంగునా.." అనే సామెతను గుర్తు చేస్తూ, బాల్యం నుంచే పిల్లలకు మంచి నడవడిక, బుద్ధులు, నైతిక విలువలు నేర్పించడం చాలా అవసరమని తెలిపారు. బాల్యాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దితేనే వారి భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సమాజం చాలా వేగంగా మారుతోందని, దీనివల్ల బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయని అన్నారు. అధికారులందరూ చట్ట పరిధిని, తాజా నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్టాల అమలు క్షేత్రస్థాయిలో మాత్రమే స్పష్టమైన ఫలితాలను ఇస్తుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు. బాలల సంక్షేమం, హక్కుల కాపాడటంలో ఎలాంటి అలసత్వానికీ తావులేదని స్పష్టం చేశారు. ప్రతి బిడ్డకు సురక్షితమైన వాతావరణం కల్పించేలా జువైనల్ జస్టిస్ యాక్ట్, పోక్సో చట్టం వంటి విధానాలను బాధ్యతాయుతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు డా. పి.పి. కృష్ణ అర్జున్, డా. జి.వి. మహేష్ నాథ్, వి. శ్రీనయ్య, ఎం. శ్రీనివాస్, ఎం. కల్పన, వి. శివ రంజని, టి. మురళి మోహన్, పి. దేవి మానస, షేక్ మీరా ఖాసీం సాహెబ్, కె. జ్యోతిర్మయి, బి. రజని, వై. బిందుప్రియ, ఏ. ప్రవీణ్, బి. నాగలక్ష్మి, జి. అఖిల గౌడ్, వి. దీప్తి, జి. నిష్క, బి. నాగ సుమ బాల, వి. లావణ్య, జిల్లా బాల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయం లో మహా అన్నదానం



**బీర్కూర్ :** శ్రావణ శనివారం సందర్భంగా కోదండ రామాలయంలో హమాలి యూనియన్ వారి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం.. జరిపించినందుకు ప్రతి హమాలి యూనియన్ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యుల తరుపున సీతారామ లక్ష్మణ హనుమంతుల ఆశీస్సు ఉండాలని కోరుకుంటున్నాము మరియు . ఈరోజు మీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఇంత పెద్ద గా జరిపినందుకు హమాలి యూనియన్ అధ్యక్షులు పోశెట్టి మరియు ఉపాధ్యక్షులు భూమయ్య ల కు శ్రీ కోదండ రామాలయం తరఫున చిన్న సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.....

# రూపా రెడ్డి ఉపాధ్యాయురాలి హత్యపై శ్రీ వేద పాఠశాల ఆగ్రహం



**కోటగిరి/ప్రజావాణి:** -నల్గొండ జిల్లా నాగార్జున పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు రూపా రెడ్డి దారుణ హత్యకు వ్యతిరేకంగా శనివారం కోటగిరి మండల కేంద్రంలో శ్రీ వేద ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి పై వారు బైఠాయించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాల ని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, వందలాది మంది విద్యార్థులు పాల్గొని మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

# భారతి సిమెంట్ విక్రయాల్లో 12వ సారి స్టేట్ టాపర్‌గా సవేరా ఏజెన్సీస్




**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** భారతి సిమెంట్ విక్రయాల్లో సవేరా ఏజెన్సీస్ మరో అరుదైన ఘనతను సాధించింది. వరుసగా 12 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాప్ సేల్స్ పెర్ఫార్మర్‌గా నిలిచి, తన సత్తాను మరోసారి చాటుకుంది. 2026 ఆగస్టు 21న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో నిర్వహించిన ఆఫ్‌సైట్ బిజినెస్ రివ్యూ మీట్ సందర్భంగా సవేరా ఏజెన్సీస్‌కు తెలంగాణ స్టేట్ టాపర్ అవార్డును ప్రదానం చేశారు. భారతి సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ హరీష్ కామర్తి, వైస్ ప్రెసిడెంట్ సేల్స్ కొండల్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును సవేరా ఏజెన్సీస్ ప్రతినిధులు అందుకున్నారు. ఈ సందర్భంగా సవేరా ఏజెన్సీస్ భాగస్వాములు తీగల శంకర్ రెడ్డి స్వప్న, జక్క వెంకట్ రెడ్డి క్రాంతి మాట్లాడుతూ, ఈ ఘనత తమ సంస్థపై నమ్మకం ఉంచిన కస్టమర్లు, డీలర్లు, భాగస్వాములు మరియు సంస్థ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. వరుసగా 12 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధత, నాణ్యత మరియు సేవా దృక్పథంతో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సవేరా ఏజెన్సీస్‌కు లభించిన ఈ ఘనత పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# కేజీబీవీలో నాసిరకం భోజనం.. అధికారుల ఆగ్రహం

● మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు తహసీల్దార్ హెచ్చరిక



**చింతలపాలెం, ఆగస్టు 22 (ప్రజావాణి) :**స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థిను లకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారనే ఫిర్యాదుల పై శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. తహసీల్దార్ బి. రామకృష్ణారెడ్డి, ఆర్ఐ ఆత్రేయ పాఠశాలను సందర్శించి భోజన నాణ్యత, వంటశాల మరియు మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. తనిఖీలో వెలుగుచూసిన లోపాలు:అల్పాహారంలో నిర్లక్ష్యం రోజూ ఉదయం కేవలం కిచిడీ మాత్రమే పెడుతున్నారని గుర్తించి, మెనూ ప్రకారం ఇడ్లీ తదితర టిఫిన్లు అందించాలని ఆదేశించారు. నీళ్ల చారులా సాంబార్ పప్పు లేకుండా సాంబార్‌ను నీటిచారులా తయారు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం నాణ్యత కూడా సరిగా లేదని గుర్తించారు. చికెన్ పరిమాణంలో కోత విద్యార్థినులకు ఒక్క చికెన్ ముక్క మాత్రమే వేస్తున్నట్లు తేలింది. నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికీ కనీసం 150 గ్రాముల చికెన్ వడ్డించాలని స్పష్టం చేశారు. అపరిశుభ్ర మరుగుదొడ్లు మరుగుదొడ్లు అపరిశు భ్రంగా ఉండటంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, వెంటనే వసతులు మెరుగుపరచి నాణ్యమైన ఆహారం అందించాలని పాఠశాల నిర్వాహకులను అధికారులు గట్టిగా ఆదేశించారు.

# కొత్తపెల్లి హవేలి మండలంలో ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక



**కొత్తపెల్లి హవేలి:** సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ నూతన మండల కమిటీల జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో భాగంగా ఎంఎస్పీ కొత్తపెల్లి హవేలి మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అంబేద్కర్ ఆర్చి వద్ద మండల ఇన్‌చార్జి దండు అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, జాతీయ సీనియర్ నాయకుడు రుద్రవరపు రామచందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కమిటీని ప్రకటించి, సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. నూతన కమిటీ:అధ్యక్షుడిగా కొమ్ము మహేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మేక అశోక్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా లంక రవి మాదిగ, ఉపాధ్యక్షులుగా దేవుని నర్సింగరావు మాదిగ, కాదశి ప్రశాంత్ మాదిగ, కోశాధికారిగా లింగాల శివచరణ్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ కరీంనగర్ జిల్లా రూరల్ మండల ఇన్‌చార్జి దండు వరలక్ష్మి మాదిగతో పాటు గాలి వెంకటస్వామి మాదిగ, జేరిపోతుల మల్లేశం మాదిగ, గుడిపాక స్వామి మాదిగ, కవంపల్లి నారాయణ మాదిగ, జేరిపోతుల మధు మాదిగ, కొమ్ము రామసాయం మాదిగ, జేరిపోతుల సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కన్నెపల్లిలో ఘనంగా వన మహోత్సవం



**ఆగస్టు 22, ( ప్రజావాణి) కౌటాల:** మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శనివారం వన మహోత్సవంలో భాగంగా బండు ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర్లె పార్వతి మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించేందుకు గ్రామస్తులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లె సమత, వార్డు సభ్యుడు తిరుమలేష్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, సీసీ శంకర్, టీఏ మంగళ్‌సింగ్, ఎఫ్ఏ వెంకటేష్, వివోఏ దేవాజి, కరోబార్ నాగేష్, మేట్ రాజశేఖర్, భూ యజమాని లెండుగూరె బాపూరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: మన తెలంగాణ ఆటో యూనియన్

- 24న ఆటోల బంద్‌కు సంపూర్ణ మద్దతు



**హసన్‌పర్తి:** ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న ఆటోల బంద్‌కు మన తెలంగాణ ఆటో యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. డ్రైవర్ సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 24న నిర్వహించే బంద్‌కు ఆటో డ్రైవర్లందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షులు తాళ్ల మధు, గౌరవ అధ్యక్షులు జన్ను కిషన్, ప్రధాన కార్యదర్శి మట్టెడ శ్రీనాథ్, క్యాషియర్ కుక్కల చంద్రమౌళి, సలహాదారుడు మేకల ప్రభాకర్, బోడ రవీందర్, ఉపాధ్యక్షులు బిగుల రవీందర్ తదితర డ్రైవర్ సోదరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22:** పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లిలో చిరంజీవి అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ఆదేశాల మేరకు చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు వెన్నం రవీందర్, చిరంజీవి రక్త, నేత్రదాన జిల్లా కన్వీనర్ సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముత్యాల రాజ్‌కుమార్, జున్నూరి ఆంజనేయులు, ముత్యాల రవి, జెట్టి సతీష్, పోతుల ప్రవీణ్, పులిపాక నవీన్, ఎండీ రఫీక్, నాగుల మల్లేష్, ఈదునూరి విజయ్, కలువల నాగరాజ్, ఈదునూరి మల్లేష్ తదితరులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు పాంపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. అభిమానులు చిరంజీవి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

## IFTU కార్మిక సంఘం భవన నిర్మాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ మృతి కార్మిక సంఘానికి తీరని లోటు



**గరిడేపల్లి ఆగస్టు 22(ప్రజావాణి)**పిట్ట గణేష్ IFTU భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్లాడుతూ గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన కామల్ల నవీన్ అకాల మరణం కార్మిక సంఘానికి తీరని లోటు అని భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధికోసం ఆయన ఆయన కృషి అభినందనీయం అని రేపు అన్ని కార్మిక సంఘాలు ఆయన మృతికి సంతాపం గా స్వచ్ఛంధంగా బంద్ కొనసాగించాలి అని పిలుపునిచ్చారు

# యువత సమస్యలపై డివైఎఫ్ఐ గళం



**ఆగస్టు 22, ( ప్రజావాణి)**కొమురం భీం ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని రోజ్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 4వ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగం, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు, విద్యారంగ సమస్యలపై చర్చించారు. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో యువత కోసం పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. యువజన సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంపీడీవో దామోదర్



**చిన్నశంకరంపేట, ఆగస్టు22, మన ప్రజావాణి;**చిన్నశంకరంపేట మండల పరిధిలోని జంగారాయి తండా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను, పరిశుభ్రతను ఆయన పరిశీలించారు. వంటశాలను, బియ్యం నిల్వలను, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు అన్నం, పప్పు, గుడ్డు సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులు, వంట సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రీ--సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రీ--సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో కొనసాగుతున్న రీ--సర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా భగత్‌వీడు గ్రామానికి చెందిన ఎ. వీరభద్రం, కె. శ్రీనివాస రెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, తదితరుల భూముల సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రీ--సర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియలో సర్వే బృందాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. శాటిలైట్ సాంకేతికతను ఉపయోగించి సర్వే నిర్వహిస్తున్నందున క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న భూ విస్తీర్ణం మేరకే వివరాలు నమోదవుతాయని కలెక్టర్ తెలిపారు. రీ--సర్వే ద్వారా నమోదు చేసే భూ వివరాలు భవిష్యత్‌లో అనేక సంవత్సరాల పాటు ఉపయోగపడతాయని, అందువల్ల డేటా ఎంట్రీ సమయంలో ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రీ--సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్‌ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలు, డేటా ఎంట్రీలో నమోదు చేసిన వివరాలకు పూర్తి అనుసంధానం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఆర్ఐ జ్యోతి , సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత... ప్రజల మనిషి శంకర్ నాయక్!

- కష్టమొస్తే నేనున్నానంటూ కదిలొచ్చే 'నాయకుడు'.
- పదవులున్నా, లేకున్నా జనం మధ్యే మహబూబాబాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్.
- కేసముద్రం మండల పర్యటనలో కన్నీళ్లు తుడిచిన మాజీ ఎమ్మెల్యే.



**కేసముద్రం ఆగష్టు 22,ప్రజావాణి.** రాజకీయాలు అంటే కేవలం ఓట్లు, సీట్లు మాత్రమే కాదు... ప్రజల కష్టసుఖాల్లో భాగమవ్వడమేనని నిరూపిస్తున్నారు మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్. పదవి ఉన్నా, లేకపోయినా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ 'మా శంకరన్న' అని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. శనివారం కేసముద్రం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన సాగించిన పర్యటన, బాధిత కుటుంబాలను ఆయన ఆదుకున్న తీరు శంకర్ నాయక్ ప్రజా హృదయ నేతృత్వానికి మరోసారి అద్దం పట్టింది.

**ప్రతి ఇంటా తానేనై...**

కార్యకర్తలకు, ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుండే శంకర్ నాయక్ శనివారం కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించారు. బేరువాడ గ్రామంలో గుండెపోటుతో ఆసుపత్రి నుంచి కోలుకుని ఇంటికి వచ్చిన గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా రామ్మూర్తిని పరామర్శించిన శంకర్ నాయక్, తనకు చేతులు చేయి వేసి ధైర్యం చెప్పారు. ఆటో ప్రమాదానికి గురైన మల్లేష్‌ను కలిసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ పెద్ద దిక్కుగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం.**

పర్యటన పొడవునా శంకర్ నాయక్ మానవీయ కోణం స్పష్టంగా కనిపించింది. బేరువాడ మాజీ సర్పంచ్ బోడా సిరి నాయక్ మాతృమూర్తి బోడ మంగమ్మ మరణవార్త విని కలత చెందిన ఆయన, ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ధనసరి గ్రామంలో మాడాల యాకయ్య కుటుంబానికి, గాంధీనగర్‌లో అజ్మీర దేవుల కుటుంబ సభ్యులకు కొండంత అండగా నిలిచారు. తాళ్ల పూసపల్లికి చెందిన కుంట వీరమ్మ, బలవంతుల సుశీల కుటుంబాలను పరామర్శించి, ఏ కష్టమొచ్చినా తన తలుపు తట్టవచ్చని, పార్టీ ఎల్లప్పుడూ తోడుంటుందని అభయమిచ్చారు. బాధల్లో ఉన్న కార్యకర్తల భుజం తట్టి, కన్నీరు తుడుస్తూ ఆయన చూపిన ఆప్యాయత అక్కడి వారి మనసులను గెలుచుకుంది.

**ప్రజల కోసమే నిరంతర శ్రమ.**

జనంలో ఉంటూ, జనం కోసం బతికే నాయకుడిగా శంకర్ నాయక్ కి నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ పర్యటనలో ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రావుల వినయ్ రెడ్డి నడిచారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈసం విజయలక్ష్మి లక్ష్మీనారాయణ, ఏర్పుల సునీత కుమారస్వామి, శంకర్, కదిరే ఉపేందర్, రమేష్, మాజీ ఎంపీటీసీలు బోడ కవిత రాజేందర్, కొమ్ము రాహుల్, గొర్రె వెంకన్న సహా వందలాది మంది కార్యకర్తలు జననేత వెంట నడిచారు. పదవులకు అతీతంగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న శంకర్ నాయక్ గారే తమ నిజమైన ఆత్మీయుడని కేసముద్రం మండల ప్రజలు కొనియాడారు.

# ప్రమాద బాధితుడికి సకాలంలో ప్రథమ చికిత్స.. ఆసుపత్రికి తరలింపు





**మేడ్చల్ ఆగస్టు 22 (ప్రజావాణి):-** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడికి 108 సిబ్బంది సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సిబ్బంది చూపిన వేగం, సేవా తత్పరతకు ఇది నిదర్శనంగా నిలిచింది. తూర్కపల్లి సమీపంలో ఓ యువకుడు ప్రయాణిస్తున్న కారు ఆటోను తప్పించే క్రమంలో అదుపుతప్పి ప్రైవేట్ బస్సును ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల వారు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 ఈఎంటి యాదమ్మ, పైలట్ ప్రభాకర్ ఎలాంటి ఆలస్యం చేయకుండా ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన యువకుడి పరిస్థితిని పరిశీలించి, ఈఆర్సిపి డాక్టర్ మనీష్ సూచనల మేరకు అక్కడికక్కడే అవసరమైన ప్రథమ చికిత్స అందించారు. అనంతరం బాధితుడిని సురక్షితంగా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సకాలంలో 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడం, వెంటనే వైద్య సహాయం అందించడం వల్ల బాధితుడికి మెరుగైన వైద్యం అందే అవకాశం కలిగింది.

ప్రమాద సమయంలో 108 సేవలు.. ఒక నమ్మకం

రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తొలి కొన్ని నిమిషాలు ఎంతో కీలకం. ప్రమాదాన్ని గమనించిన ప్రజలు వెంటనే 108కు సమాచారం అందించడం, అంబులెన్స్ సిబ్బంది సూచనలను పాటించడం ద్వారా బాధితులకు సకాలంలో వైద్యం అందే అవకాశం ఉంటుంది. ఈ ఘటనలోనూ స్థానికుల అప్రమత్తతకు తోడు 108 సిబ్బంది వేగంగా స్పందించడం కీలకంగా మారింది. బాధితుడికి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించిన ఈఎంటి యాదమ్మ, పైలట్ ప్రభాకర్ సేవలను బాధితుడి కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయంలో విధి నిర్వహణలో చూపిన వారి చొరవ స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

# ఈహెచ్ఎస్ సేవలకు మరింత బలోపేతం

- బీబీఆర్ ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ పరిశీలన





**మేడ్చల్ ఆగస్టు 22(ప్రజావాణి):-** ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈహెచ్ఎస్ సేవలపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ బాలానగర్‌లోని బీబీఆర్ ఆసుపత్రిని సందర్శించి ఈహెచ్ఎస్ సేవల నిర్వహణను పరిశీలించారు.

**నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి**

ఆసుపత్రిలో ఈహెచ్ఎస్ లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది? లబ్ధిదారులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా? అనే అంశాలను డీఎంహెచ్ఓ పరిశీలించారు. ఈహెచ్ఎస్ పరిధిలో అందిస్తున్న వైద్య సేవలు, లబ్ధిదారుల నమోదు వివరాలు, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.

**లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా సేవలు**

ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈహెచ్ఎస్ ద్వారా అందే వైద్య సేవలు అత్యంత కీలకమైనవని, సేవలు పొందే సమయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డా. కె. ఆనంద్ సూచించారు. నమోదు ప్రక్రియలో పారదర్శకత పాటించడంతో పాటు, అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. లబ్ధిదారులకు అందించే వైద్య సేవల నాణ్యతపై నిరంతరం దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

**బాధ్యతాయుత సేవలే లక్ష్యం**

ఈహెచ్ఎస్ కింద వైద్యం పొందే ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన సేవలు అందేలా ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకం ఉద్దేశ్యం లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతుందని ఈ పరిశీలన ద్వారా స్పష్టమవుతోంది. ఈహెచ్ఎస్ సేవల్లో నాణ్యత, నమోదు ప్రక్రియలో పారదర్శకత, లబ్ధిదారులకు సకాలంలో వైద్యం ఇవే ప్రధాన లక్ష్యాలుగా వైద్య ఆరోగ్య శాఖ ముందుకు సాగుతోంది.

ఆదివారం ,
ఆగస్టు 23, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# రాజకీయ ఖైదీల అందరిని విడుదల చేయాలని ధర్నా

● ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ జోగా రణధీర్



**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని ఆగస్టు 29న హైదరాబాద్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్ ) రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ జోగ రణదిర్ ఆధ్వర్యంలో, శనివారం రోజున గూడూరు మండల కేంద్రములోని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈ క్రింది విదంగా వ్యాఖ్యానించారు. ఆగస్టు 29వ, తారీకు శనివారం రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు హైదరాబాద్ ఇందిర పార్క్ లో ప్రభుత్వాలు ప్రజాస్వామిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ.. రాజ్యాంగం కల్పించిన సంక్షేమ విధానాలను విస్మరిస్తూ, కొనసాగిస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తారు. ఈ క్రమంలో మన దేశంలో ఎనిమిది దశాబ్దాలుగా ప్రజల జీవించే హక్కు, జీవనోపాధి హక్కుల కోసం బలమైన పోరాటాలకు ప్రధానంగా అడవులు, అడవి చుట్టూ ఉన్న మైదాన ప్రాంతాలు కేంద్రంగా మారాయి. నిర్దిష్ట రాజకీయ దృక్పథంతోనే ఆ ఉద్యమాలు కొనసాగాయి. లక్షలాది ఆదివాసీలు 'జల్, జంగల్, జమీన్, ఆత్మ గౌరవం' కోసం పోరాడుతున్నారు. ఆ ఉద్యమాలపై తీవ్రమైన అణచివేత నిరంతరాయంగా కొనసాగుతున్నది. దేశవ్యాప్తం గానూ, తెలంగాణ రాష్ట్రంలోనూ ఎంతో మంది మావోయిస్టులనే ఆరోపణలతో జైళ్ళలో మగ్గుతున్నారు. కొందరు ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగానే ఉంటున్నారు. బెయిలుపై విడుదల చాలా కష్టంగా మారింది. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల డీజీపీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, మహారాష్ట్రల లో మావోయిస్టు ఉద్యమం ఇక ఏమీ మిగలలేదనీ, ముగిసి పోయిందనీ ప్రకటించి ఉన్నారు. ఆ స్థితిలో గత ఏడాది కాలంగా ఉద్యమం వీడి బయటకు వచ్చిన వందలాది మంది మావోయిస్టు నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం కేసులు తీసివేయకపోయిన అరెస్టు చేయకుండా ఇళ్లకు పంపించి వేసింది. కానీ ఆ మావోయిస్టు ఉద్యమానికి సహకరించారనే కారణంతో, లేదా ఆ ఉద్యమంలో పని చేశారనే కారణంతో వందలాది సాధారణ కార్యకర్తలు మాత్రం విచారణ ఖైదీలుగా ఏళ్ళ తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు. ఇందులో 90 శాతం మంది ఆదివాసులే! వాళ్ళందరినీ ఇప్పటికీ ప్రభుత్వం జైళ్లలోనే ఉంచడం ఎలా న్యాయం అవుతుంది? మావోయిస్టు ఉద్యమం ముగిసిందని పార్లమెంటు లో హోంమంత్రి ప్రకటన చేసిన నేపథ్యంలో, ఇప్పుడు జైళ్ళలో ఉన్న వారిని ఆ కేసులన్నింటినీ రద్దు చేసి వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ ఖైదీలు అందరిని విడుదల చేయాలని, జైళ్లలో నిర్బంధించిన ఆదివాసుల కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని, ప్రజా సంఘాల నాయకులు, మేధావులపై పెట్టిన అక్రమ ఊపా కేసులు ఎత్తివేయాలని, తెలంగాణ ఉద్యమకారులపై, ముస్లిం మైనారిటీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఊపా చట్టాన్ని రద్దు చేయాలని, ఎన్ ఐ ఏ రద్దు చేయాలని, తలపెట్టిన ఈ ధర్నాకు అధ్యక్షతగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ వహిస్తారు. వక్తలుగా రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక కన్వీనర్ లు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండ రామ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యుడు కూనంనేని సాంబశివ రావు, సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, తదితరులు పాల్గొంటారు. కావున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థి, కర్షక మేధావులు 29 ఆగస్ట్ 2026, రాజకీయ ఖైదీల విడుదల కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ జోగా రణధీర్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ పడిగ శ్రీను, మధు, నారాయణ, అశోక్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల జెన్‌కో ఎదుట 10వ రోజూ కొనసాగిన ఆమరణ దీక్ష

● తీవ్ర అస్వస్థతకు గురైన ముగ్గురు కాంట్రాక్ట్ ఉద్యోగులు
● హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలింపు



**?చింతలపాలెం ఆగస్టు 22 ( ప్రజావాణి) :**పులిచింతల జెన్‌కో ప్రాజెక్టు వద్ద ఆన్‌ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధనకై చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష శనివారం నాటికి పదో రోజుకు చేరింది. సుదీర్ఘంగా కొనసాగుతున్న దీక్ష కారణంగా ముగ్గురు కార్మికుల ఆరోగ్య పరిస్థితి విషమించింది. విషయం తెలుసుకున్న చింతలపాలెం తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ పరమేష్‌లు మేళ్లచెరువు పీహెచ్‌సీ వైద్య బృందంతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి రక్తపోటు, షుగర్ స్థాయిలు పడిపోవడంతో పాటు ఆరోగ్యం క్షీణించిందని వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ముగ్గురు బాధితులను హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఉద్యోగుల ఆందోళన తీవ్రరూపం దాల్చుతుండటంతో పరిస్థితిని అధికారులు, వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కార్మిక సంఘాల నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# వృద్ధులు, బీడీ కార్మికుల నుంచి చేయూత పింఛన్ దరఖాస్తులు స్వీకరించాలి

● సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**బెజ్జంకి,ఆగస్టు 22 (ప్రజావాణి)**వృద్ధులు, బీడీ కార్మికుల నుంచి చేయూత కొత్త పింఛన్ దరఖాస్తులు స్వీకరించాలని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన కొత్త పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియలో వృద్ధులు, బీడీ కార్మికులను విస్మరించడం సరికాదని అన్నారు. పోర్టల్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు స్వీకరించేలా వెసులుబాటు కల్పించాలని కోరారు.ఆగస్టు 31 తుది గడువును పొడిగించి, దరఖాస్తుల స్వీకరణను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ప్రజలకు అండగా.. ప్రతి కుటుంబానికి భరోసాగా..

● దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** ప్రజల సుఖదుఃఖాల్లో తోడుగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావించే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఈరోజు పలు కుటుంబాలను పరామర్శించి, వారి బాధలో భాగస్వాములయ్యారు.భూంపల్లి గ్రామానికి చెందిన కుంట రేణుక, అతికం విజయ గార్లు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ బక్కి వెంకటయ్య గారు కలిసి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అదేవిధంగా మోతే గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి, కుమారుడిని కోల్పోయిన భూమవ్వ ఎల్లం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఆర్థిక సహాయం అందించి, భరోసా కల్పించారు.మీరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన చిటుకుల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే దుబ్బాక ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి షాదుల్ గారు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. ఏ ఆపద ఎదురైనా.. వారి వెంట నిలబడి ధైర్యం చెప్పే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రజల మనిషిగా తన బాధ్యతను నిరంతరం నిర్వర్తిస్తున్నారు.ప్రజల కష్టమే తన కష్టం.. ప్రజల కన్నీళ్లే తన కన్నీళ్లు..ప్రతి కుటుంబానికి అండగా.. దుబ్బాక ప్రజలకు భరోసాగా.. కొత్త ప్రభాకర్ రెడ్డి నిలిచారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడికి సన్మానం

● ఎస్సి వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా.



**ముస్తాబాద్ / ప్రజావాణి** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ సమావేశం నూతనంగా నియమితులైన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కాంపల్లి శ్రీనివాస్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... తనను ముస్తాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కే.కే. మహేందర్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పండుగు ప్రదీప్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాజీపేటలో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర





**రాయికల్: ఆగస్టు 22 (ప్రజావాణి):**భక్తి భావం,ధర్మ పరిరక్షణే లక్ష్యంగా కొనసాగుతున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చేరుకుంది.శనివారం సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉపసర్పంచ్ కాయిత సంజీవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు యాత్రకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అర్చకులు చిలుకమర్రి శ్యామసుందరాచార్యులు,వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, ప్రతి ఒక్కరి ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరగాలని ఈ కలశ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు.దేశంలో ధర్మాన్ని, ధర్మపాలకులను దేశద్రోహులు,విదేశీ విద్రోహ శక్తుల నుండి కాపాడటమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఇంతటి పవిత్రమైన యాత్ర ధర్మాజీపేటకు రావడం గ్రామం చేసుకున్న అదృష్టంగా సర్పంచ్ పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ కు శ్రీరామ కలశాన్ని, ఉపసర్పంచ్ కు చిన్న జీయర్ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, కలశంలో 'శ్రీరామ' నామాన్ని స్మరించేలా చేసి భక్తులకు అక్షింతలు వేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మారంపెల్లి గంగాధర్,కొత్తకొండ శ్రీనివాస్,మ్యాకల సరిత, జోగినిపెల్లి సుకన్య, సుప్రజ,మెండె గీత, వాకిటి సరిత,నిమ్మల లక్ష్మి, వాకిటి అక్షయ తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చందాపూర్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**చిన్నశంకరంపేట, ఆగస్టు22, మన ప్రజావాణి:** మండల పరిధిలోని చందాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకొని, పోతురాజు వేషధారణలో సందడి చేశారు. దీంతో పాఠశాల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్, ఎంపీడీవో దామోదర్ హాజరయ్యారు.వారితో పాటు పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనను అతిథులు అభినందించారు. విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచడమే ఈ వేడుక ఉద్దేశమని ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఆపదలో అండగా.. ప్రభాకరన్న

● ప్రమాదాన్ని గమనించిన వెంటనే కాన్వాయ్ నిలిపి.. క్షతగాత్రులకు భరోసా





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక: ప్రమాదం కనిపించగానే కాన్వాయ్‌ను నిలిపి, క్షతగాత్రుల వద్దకు స్వయంగా చేరుకున్నారు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి. సిద్దిపేట నుంచి దుబ్బాకకు వెళ్తున్న సమయంలో ఇర్కోడు--తొర్నాల మధ్య పండ్లను రవాణా చేస్తున్న టాటా ఏస్ వాహనం బోల్తా పడటాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించారు.వాహనం దిగి ప్రమాద స్థలానికి చేరుకున్న ఆయన..కరీంనగర్‌కు చెందిన బాధితులను పరామర్శించి,వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు ఎలాంటి ఆలస్యం లేకుండా వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసులకు సమాచారం అందించి, బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించేలా చూడాలని సూచించారు.అంతటితో ఆగకుండా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై విచారణ జరిపి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తీరుపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ -ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరియు -తిప్పన విజయసింహ రెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 22**మిర్యాలగూడ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరయ్యారు.సుందర్ నగర్‌లోని విట్రోస్ సంస్థల చైర్మన్ రాకేష్ సోదరుడు సాయితేజ పెళ్లికొడుకు కార్యక్రమానికి, అలాగే చైతన్య నగర్‌లో నిర్వహించిన పెళ్లికూతురు కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం శ్రీమన్నారాయణ గార్డెన్స్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షం గౌడ్, సందేషి అంజన్ రాజు, వి0జం శ్రీధర్, వేలిచేటి రామకృష్ణ, మోహన్ రావు, పునాటి లక్ష్మీనారాయణ, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, సూర్యా నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, వల్లపట్ల వినోద్, చామర్తి వెంకటేశ్వర్లు ,భూక్య రాంబాబు, మహేష్, దేవయ నాయక్, కొండలు తదితరులు ఉన్నారు..

# సర్వాపురంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

● గ్రామ అధ్యక్షునిగా దండు రాజశేఖర్



**నడికూడ, ఆగస్టు 22:** నడికూడ మండలం సర్వాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడికూడ మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతిసాగర్ మాదిగ, మండల కో-ఇన్‌చార్జి మేకల రవి మాదిగ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా దండు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా దండు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా దండు చందును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దండు రాజశేఖర్ మాట్లాడుతూ.. మాదిగల శక్తిని మహాశక్తిగా మార్చేందుకు ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, గ్రామంలోని మాదిగల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. సర్వాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణానికి త్వరలో కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో దండు సురేష్ దండు సాంబయ్య దండు సుధాకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు.. సీఐటీయూ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ



**మేడ్చల్ ఆగస్టు 22 (ప్రజావాణి):-** సీఐటీయూ అనుబంధ బీసీడబ్ల్యూ యూనియన్ ఆధ్వర్యంలో అడ్డాలపై పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని సీఐటీయూ మేడ్చల్ మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.. లేబర్ కార్డు కలిగి ఉండటం వల్ల భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల వరకు, సహజ మరణానికి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం, కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.30 వేలు, ప్రసవ సమయంలో రూ.30 వేలు, అంగవైకల్యానికి రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. అందువల్ల భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9951408268, 7569266582, 7993929594 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీడబ్ల్యూ యూనియన్ జిల్లా నాయకులు అశోక్, మండల నాయకులు ఎన్. కృష్ణ, జి. శ్రీను, స్వామి, చి. కృష్ణ, ఎల్లం, ఎల్లయ్య, అస్తరమ్మ, రజిని, సుతారి గూడా శ్రీను, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ ప్రధాన రహదారి గుంతలమయం..!

● చినుకు పడితే చిత్తడే.. 12 రోజులుగా రోడ్డుపై రోడ్డు మెటీరియల్.





**కొండాపూర్ ఆగస్టు 23(ప్రజావాణి):**మల్కాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా రహదారి మొత్తం చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా తయారవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సుమారు 15 రోజుల క్రితమే రెడీమిక్స్ మెటీరియల్‌ను తీసుకొచ్చి రహదారికి ఇరువైపులా పోశారు. అయితే ఇప్పటివరకు ఆ మెటీరియల్‌ను గుంతల్లో వేసి రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో సమస్య మరింత తీవ్రమైందని వాహనదారులు చెబుతున్నారు. ప్రస్తుతం రోడ్డుపై పేరుకుపోయిన కంకర కారణంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రహదారి గుంతలను పూడ్చి, రోడ్డు పనులను పూర్తిచేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మురుగేశన్ వేలుకు రాష్ట్ర ఆర్టీఐ యాక్టివిస్ట్ విభాగం చైర్మన్‌గా నియామకం






**శేరిలింగంపల్లి, ఆగష్టు 21(మన సమగ్ర ప్రజావాణి) :-** నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (రిజి.)తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ యాక్టివిస్ట్ విభాగం చైర్మన్ గా మురుగేశన్ వేలును నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మఖ్తాబ్ రాయ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాది పాటు ఆయన ఈ బాధ్యతలను నిర్వర్తించనున్నారు.సమాజంలోని యువత, విద్యార్థులు,కార్మికులు, ఉద్యోగులు,మహిళలు,చిన్నారులు తదితరులకు వారి హక్కులపై అవగాహన కల్పిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంస్థ సూచించింది.మురుగేశన్ వేలును రాష్ట్ర చైర్మన్‌గా నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన మురుగేశన్ వేలు, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# బాలల భద్రతకు ఎవరు బాధ్యులు?

- 72 బాల్యవివాహాలకు బ్రేక్.. 65 పోక్సో కేసులు.
- "పిల్లల కదలికలను గమనించండి.. సమస్య వస్తే మౌనం వహించొద్దు"
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి...జడ్జి, కలెక్టర్, ఎస్పీ.



**మహబూబాబాద్, (కేసముద్రం )ఆగస్టు 22,ప్రజావాణి.** ఒక బాలిక బడికి ఎందుకు రావడం లేదు? ఒక విద్యార్థి ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పు ఎందుకు వచ్చింది? చిన్న వయసులోనే పెళ్లి మాటలు ఎందుకు వినిపిస్తున్నాయి? పిల్లలు మొబైల్‌కు ఎందుకు బానిసలవుతున్నారు? మత్తు పదార్థాల వైపు యువత ఎందుకు ఆకర్షితులవుతోంది?

ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వానిది కాదు.. ప్రతి తల్లిదండ్రి, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి పౌరుడిదే. బాలల రక్షణపైమహబూబాబాద్ జిల్లా యంత్రాంగం శనివారం ఇచ్చిన సందేశం ఇదే.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విద్యాశాఖ సమన్వయంతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, బాలల రక్షణకు సంబంధించిన అధికారులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం బాలల భద్రతపై సమాజానికి కీలక సందేశాన్ని ఇచ్చింది.

**72 బాల్యవివాహాలకు అడ్డుకట్ట**

చిన్న వయసులో పెళ్లి.. పెద్ద సమస్యలకు దారి అనే విషయాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు తమ దృష్టికి వచ్చిన 72 బాల్యవివాహాలను సంబంధిత శాఖల సమన్వయంతో అడ్డుకున్నామని తెలిపారు.బాల్య వివాహం ఒక కుటుంబ వ్యవహారం కాదని.. అది బాలిక భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే వివాహం చేయడం వల్ల విద్యకు దూరమై, ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు.

**బడి మానేసిన బాలికపై ఓ కన్నేయాలి!**

జిల్లా పర్యటనల్లో పాఠశాలలు, బాలికల వసతి గృహాలను పరిశీలిస్తున్న సందర్భంగా డ్రాప్‌అవుట్ అయిన కొందరు టీనేజ్ బాలికలు గర్భం దాల్చిన విషయాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇలాంటి పరిణామాల వెనుక ఉన్న కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు."విద్యార్థి మార్కులు మాత్రమే చూడొద్దు.. అతని మనసును కూడా చదవాలి" అన్నట్టుగా ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలని సూచించారు.పిల్లల కుటుంబ పరిస్థితులు, మానసిక స్థితి, స్నేహాలు, చదువుపై ఆసక్తి తగ్గడం వంటి అంశాలను ఉపాధ్యాయులు నిత్యం పరిశీలించాలని, అవసరమైనప్పుడు తల్లిదండ్రులు, సంబంధిత అధికారుల సహాయం తీసుకోవాలని తెలిపారు.

**65 పోక్సో కేసులు.. అప్రమత్తత అవసరం!**

పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టంపై గ్రామస్థాయి నుంచి పాఠశాలల వరకు విస్తృత అవగాహన అవసరమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కె.మురళీమోహన్ అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 65 పోక్సో కేసులు నమోదయ్యాయని తెలిపారు. పిల్లలకు తమ హక్కులు, రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని కోరారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలలపై లైంగిక, మానసిక వేధింపుల నివారణకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోక్సో చట్టంపై కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

**పిల్లల భద్రత.. ఇంటి నుంచే మొదలు!**

పిల్లల రక్షణలో పాఠశాల పాత్ర ఎంత ముఖ్యమో..కుటుంబం పాత్ర కూడా అంతే ముఖ్యమని అధికారులు స్పష్టం చేశారు.తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి. వారి సమస్యలను చెప్పుకునే వాతావరణం ఇంట్లో ఉండాలి. పిల్లల ప్రవర్తనలో అనూహ్య మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా కారణాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.

**డ్రగ్స్ వద్దు.. భవిష్యత్తు ముద్దు!**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు.క్షణికానందం కోసం డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు.మాదక ద్రవ్యాల విక్రయాలు, సరఫరాపై జిల్లాలో కఠిన నిఘా కొనసాగుతోందని తెలిపారు. యువత తమ శక్తిని చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వైపు మళ్లించాలని సూచించారు.

**మొబైల్ చేతిలో ఉండాలి.. జీవితం చేతుల్లోంచి జారకూడదు!**

స్మార్ట్‌ఫోన్ జ్ఞానం పెంచే సాధనంగా ఉండాలి కానీ జీవితాన్ని నియంత్రించే అలవాటుగా మారకూడదని కలెక్టర్ సూచించారు.అవసరానికి మించి స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలని, కుటుంబంతో గడిపే సమయంలో, నిద్ర సమయంలో మొబైల్‌ను పక్కన పెట్టే అలవాటు చేసుకోవాలని కోరారు.

**"చట్టం తెలుసుకుంటే.. ప్రమాదాన్ని ముందే ఆపొచ్చు"!**

యువతలో చట్టాలపై అవగాహన పెంచి సురక్షిత సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు.పోక్సో చట్టం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి అంశాలపై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.షీ టీమ్స్, సైబర్ క్రైమ్ విభాగం, పోలీస్ పెట్రోలింగ్ ద్వారా విద్యార్థులు, యువతకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు.

**సమస్య కనిపిస్తే.. మౌనం వద్దు**

బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసినా, బాలలపై వేధింపులు జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా "మనకెందుకు" అనే ఆలోచన చేయొద్దని అధికారులు సూచించారు.

**సమాచారం ఇవ్వడం.. ఒక బాలుడి జీవితాన్ని కాపాడే తొలి అడుగు కావచ్చు.**

అత్యవసర పరిస్థితుల్లో:

112 / 100 -- పోలీస్ అత్యవసర సహాయం

1098 -- చైల్డ్ హెల్ప్‌లైన్,

1091 -- ఉమెన్ హెల్ప్‌లైన్,

1930 -- సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్.

**ఉపాధ్యాయుడి చూపు.. ఒక జీవితానికి రక్ష!**

బాలల రక్షణపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా ముగిసిపోకుండా.. ప్రతి పాఠశాల నుంచి ప్రతి ఇంటికి చేరాలని అధికారులు ఆకాంక్షించారు.

ఒక ఉపాధ్యాయుడు గమనిస్తే ఒక బాల్యవివాహం ఆగవచ్చు.ఒక తల్లిదండ్రి మాట్లాడితే ఒక పిల్లవాడి సమస్య బయటపడవచ్చు.ఒక పౌరుడు సమాచారం ఇస్తే ఒక చిన్నారి జీవితం కాపాడబడవచ్చు. అందుకే బాలల భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.. సమాజం మొత్తం బాధ్యత.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి చి. పంచాక్షరి దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి శాలిని షాకేలి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, సీడబ్ల్యూసీ సభ్యురాలు నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఉద్యోగుల సమీక్ష సమావేశం...

- 27న కలెక్టరేట్ లో వేలాది మంది ఉద్యోగులతో మహాధర్నా.
- సెప్టెంబర్ 10 న చలో హైదరాబాద్.
- ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలి.
- ఈహెచ్ఎస్ ను అమలు చేసి నగదు రహిత వైద్య సేవలు అందించాలి.
- పిఆర్సి నివేదికను తెప్పించి అమలు చేయాలి.
- ఉద్యోగులకు రావాల్సిన 6 పెండింగ్ డీఏలను ఒకేసారి విడుదల చేయాలి.
- కొత్త పెన్షన్ సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలి.
- పెన్షనర్లకు ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి.





**ఆగస్టు 22 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటడ్ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలని విజయవంతం చేయాలని శనివారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సన్నాహక సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పదేపదే హామీ ఇస్తున్న సమస్యల అమలుకు నోచుకోలేక అనేకసార్లు వేచి చూడాల్సి వస్తుంది. చివరిగా రాష్ట్ర సీఎం స్వయంగా ఉద్యోగ సంఘాలను పిలిచి సుమారు 3:00 గంటల పాటు చర్చలు జరిపి స్వయంగా హామీ ఇచ్చినప్పటికి నేటి వరకు ఎలాంటి అమలుకు నోచుకోలేదు. అందువలనే ఉద్యోగులు ఈనెల 27న పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగింది. సీఎం ఆదేశాల మేరకు మా సమస్యలను వెంటనే అమలుపరచాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. సెప్టెంబర్ 10వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సన్నాహక సమావేశంలో తీర్మా నించినది. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ జెఎసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , ఎం.డి.ఖదీర్ , కె. శ్రీకాంత్ , పెండెం శ్రీనివాస్ , కె.మోహన్ రెడ్డి , అమరేందర్ రెడ్డి , ఎం. యాదయ్య , ఆర్. శైలజ , కె. ఆనంద్ , ఎం.డి అజీజ్ అలీ ఖాన్ , పి. శ్రీకాంత్ రెడ్డి , వి. అశోక్ కుమార్ , కె. వినోద్ రెడ్డి , మొయిజున్నిసా బేగం , ఎన్. లక్ష్మీనరసింహ రెడ్డి , మెహతాబ్ సైదులు , గణ గాని శశికాంత్ గౌడ్ , పి. శ్రీకాంత్ , బి. శ్రీనివాస , రాజు , బోయ రాములు, జి. లింగయ్య , జి. శ్రీనివాస్ , కె. రమేష్ , వి. నరేందర్ , కె. యశోద , ఎం. కృష్ణ , బి. బాలరాజు తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు దిగ్గజం సూరవరం

- సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 22(ప్రజా వాణి )** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంట్ సభ్యుడు,కమ్యూనిస్టు మేధావి అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాల సాధనకై నేటితరం కమ్యూనిస్టులు ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థి దశ నుండే ఉద్యమాలను అలవర్చుకొని కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందడుగు వేయించిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా అనేక చారిత్రాత్మక భూ పోరాటాలకు నాయకత్వం వహించి, రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి దక్కేలా చేసిన ఘనత సురవరంకే దక్కుతుందన్నారు.సింగరేణి బొగ్గు గని కార్మికుల హక్కుల సాధన, వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపుదల, కరువు ప్రాంతాలకు సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం అనేక పోరాటాలు నడిపారు.తన మాటల ద్వారా ఎంతోమంది యువతను, మేధావులను ఉద్యమంలోకి ఆకర్షించి తెలంగాణలో పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దారు.నల్గొండ ఎంపీగా గెలిచి నియోజకవర్గంలో రక్షిత మంచినీటి పథకాలు,రోడ్లు, ఉపాధి అవకాశాల కల్పన వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేపట్టారని తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం రూపకల్పనలో కీలకపాత్ర పోషించారన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న కాలంలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి ఉద్యమానికి ఊపిరి పోశారు.చివరి శ్వాస వరకు సీపీఐ ఉద్యమంలో తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకొని, సీపీఐ 100 సంవత్సరాల వేడుకలలో వీల్ చైర్‌పై వచ్చి, శ్వాస ఇబ్బందిగా ఉన్నప్పటికీ కార్యకర్తలకు తన అనుభవాలతో చివరి ప్రసంగం చేసి స్ఫూర్తిని నింపారని గుర్తుచేసుకున్నారు.ఆయన చూపిన బాటలో నడుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మేదరమెట్ల గిరిప్రసాద్, భూక్య హరినాయక్,కోటేశ్వరీ, మాగం లోకేష్ ,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది ఉచిత చేప పిల్లలు ఎట్లా...?

- పేరుకుపోయిన బకాయిలు 120 కోట్ల పై మాట..?
- దరఖాస్తు చేసేందుకు ముందుకు రాని గుత్తేదారులు...?
- ప్రశ్నార్థకంగా మారి న ఉచిత చేప పిల్లల పథకం...!
- ముగిసిన టెండర్ల గడువు... ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రభుత్వం..?
- ఈ నెలాఖరుకైన ఉ చిత చేప పిల్లల పంపిణీ ఉంటుందా...?





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పథకం ఈ ఏడాది ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యేక వాతావరణ పరిస్థితులు పాత బకాయిలు సుమారు 120 కోట్ల నుండి 128 కోట్ల వరకు పెండింగ్లో ఉండటం వలన 32 జిల్లాలకు గాను 15 జిల్లాలలో గుత్తేదారులు దరఖాస్తులు చేయకపోవడం విశేషం. ప్రధానంగా 2024 2025 సంవత్సరంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు సుమారు 120 కోట్ల కు పైగా పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. దీంతో నిర్వహణ ఖర్చులు పెరగటం రవాణా ప్రభుత్వ ధరలు గిట్టుబాటు కాకపోవటంతో గుత్తేదారులు ఆయా జిల్లాలలో దరఖాస్తులు చేసేందుకు వెనకడుగు వేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. ప్రజావాణి సేకరించిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5800 సంఘాలలో సుమారు నాలుగు లక్షల పైగా మత్స్యకారులు జీవనోపాధి పొందుతున్నట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సుమారు 26000 చెరువులు రిజర్వాయర్లు జలాశయాలలో ఉచిత చేప పిల్లలను వదిలి మత్స్యకారులకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం ఇటీవల 116 కోట్లు బడ్జెట్టు కేటాయించి అమలు చేసేందుకు గాను ఉచిత చేప పిల్లలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించి ఇటీవల ఆశించిన మేర టెండర్ల దరఖాస్తులు రాకపోవడంతో ఇటీవల ప్రభుత్వం మూడు రోజులు గడువు పెంచి నేటి వరకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినప్పటికీ 15 జిల్లాలలో ఒక్క దరఖాస్తు కూడా అందకపోవడం విశేషం. 32 జిల్లాల గాను 17 జిల్లాలలో టెండర్ల్కు దరఖాస్తు చేసినట్లు సమాచారం. టెండర్స్ దాఖలు కానీ జిల్లాలకు పొరుగున ఉన్న జిల్లాల గుత్తేదారులతో చేప పిల్లలను సరఫరా చేయాలని ప్రభుత్వం మత్స్యశాఖ అధికారులు సూచనప్రాయంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ ఏడాది ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులు అరకొరగా కురుస్తున్న వర్షాలు కొన్ని జిల్లాలలో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదు కావడం లాంటి పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది ఉచిత చేప పిల్లల విడుదల ఆలస్యం అయినట్లు ప్రభుత్వ అధికారులు సంబంధిత శాఖ అధికారులు అంగీకరిస్తున్నారు. ఈ నెల ఆఖరు లోగా చేప విత్తనాలను ఆయా సంఘాలకు సరఫరా చేసి మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు మత్స్యకారులు మత్స్యకార సంఘాల అధ్యక్షులు కోరుతున్నారు. కాగా దేశంలో మంచినీటి నీటి వనరుల్లో చేపలను ఉత్పత్తి చేసే రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలుస్తున్నప్పటికీ గత ఏడాది సుమారు 7 వేలకోట్ల మత్స్య సంపద దిగుబడి అయినప్పటికీ నేటికీ తెలంగాణ వ్యాప్తంగా చేప పిల్లలు అందకపోవటంతో మత్స్యకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ



**బీర్కూరు:** బీర్కూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రేంజర్ల అనిల్, ప్రధాన కార్యదర్శిగా కవిత పండరి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరిగే ధర్మతేజ మాట్లాడుతూ.. బీర్కూరు మండలంలోని సర్పంచుల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. సర్పంచుల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, రాములు, శ్రీనివాస్, రమేష్, రాంచందర్తో పాటు పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి అంజయ్య నగర్ లో కూలిన ఏడు అంతస్తుల భవనం ఇద్దరు కార్మికులు మృతి



**చందానగర్ :(ప్రజావాణి) అగస్టు 22:** అంజయ్య నగర్ లో జరిగినటువంటి సంఘటన పైన బాధ్యులుగా చేరుస్తూ సీఎం సి కమిషనర్ గారిని మరియు డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ గారి పైన శాఖ పరమైన చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని మీ మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు ఎందుకంటే అభం శుభం తెలియని అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయినయి ఈ రోజు దీనికి ఎవరు బాధ్యులు గతంలో మేము చాలాసార్లు ఫిర్యాదులు చేసినా గాని సీఎం సి కమిషనర్ గారు ఏ ఒక్క అక్రమ కట్టడం పైన కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడినారు ఎందుకంటే వీరిపైన తీవ్ర ఒత్తిడితో ప్రభుత్వం పనిచేస్తుంది కాబట్టి ఇప్పటికైనా సిఎంసి కమిషనర్ గారు మేల్కొని అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేసి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోక ముందే మేల్కొని కిందిస్థాయి అధికారుల పైన చర్యలు తీసుకుని వెంటనే పనులు నిలిపివేయగలరు ఇట్టి సంఘటన జరిగిన దానికి బాధ్యులు డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ టౌన్ ప్లానింగ్ ఏసిపి టౌన్ ప్లానింగ్ టిపిఎస్ సంతోష్ గారు తదితర అధికారుల పైన శాఖ పరమైన చర్య తీసుకొని వెంటనే వీరిని సస్పెండ్ చేసి ఎవరైతే అమాయకులు ఈరోజు ప్రాణాలు కోల్పోయారో వారికి ప్రభుత్వం కోటి రూపాయలు వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చి నిరుపేదలైతే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఇంట్లో ఉద్యోగానికి పనికొచ్చే వారు ఉంటే ఉద్యోగాలు ఇచ్చి వారి జీవితాలను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు

# ప్రభుత్వ ధాన్యానికి 'కాపలా'.. డిఫాల్ట్ మిల్లర్లకు ఇక చుక్కలే!

- సిఎంఆర్ బియ్యంలో అక్రమాలకు చెక్.. బకాయిలు ఎగ్గొడితే కేసులే!
- మహబూబాబాద్లో అ ధికారుల ఉక్కుపాదం.. 'మిషన్ కే-100'తో మిల్లర్లలో కలకలం!
- ప్రజాధనం కాజేస్తే చూస్తూ ఊరుకోం.. బకాయిల రికవరీతో పాటు చట్టపరమైన చర్యలు!




**మహబూబాబాద్, (కేసముద్రం)ఆగస్టు 22, ప్రజావాణి.** ప్రభుత్వ ధాన్యం అంటే ప్రజల చెమట.. రైతు కష్టం.. ప్రజాధనం. అలాంటి ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందించాల్సిన సిఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్కు పాల్పడితే ఇక ఉపేక్షించేది లేదని మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ చర్యలతో స్పష్టం చేస్తోంది. ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం, బకాయిల విషయంలో నిర్లక్ష్యం వహించిన మిల్లర్లపై కేసులు నమోదు చేస్తూ.. బకాయిల రికవరీకి చర్యలు చేపడుతోంది.

**'డిఫాల్ట్' అంటే.. ఇక కేసే!**

సిఎంఆర్ బియ్యం డెలివరీలో డిఫాల్ట్ అయిన మిల్లర్లపై ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాలతో అధికారులు చర్యలు వేగవంతం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు ఐదు రైస్ మిల్లులపై కేసులు నమోదు కాగా, ప్రత్యేకంగా చేపట్టిన 'మిషన్ ఖ-100'లో భాగంగా మరో మూడు డిఫాల్ట్ మిల్లులపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇది కేవలం కేసుల నమోదు మాత్రమే కాదు.. ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి రూపాయిని తిరిగి రాబట్టే దిశగా సాగుతున్న చర్యలుగా అధికారులు చెబుతున్నారు.

**కేసముద్రంలోనూ చర్యల కొరడా.!**

కేసముద్రంలోని శ్రీ తిరుమల బిన్నీ రైస్ మిల్లు, శ్రీ బాలాజీ ఆగ్రో ఇండస్ట్రీస్ తదితర డిఫాల్ట్ మిల్లులపై కేసులు నమోదు చేసి, ప్రభుత్వ బకాయిలను రికవరీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రభుత్వ ధాన్యం, సిఎంఆర్ బియ్యం డెలివరీ, బకాయిల చెల్లింపుల విషయంలో నిబంధనలు పాటించాల్సిందేనన్న సంకేతం స్పష్టమవుతోంది.

**నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో.!**

వెంగంపేటకు చెందిన ధనలక్ష్మి ఇండస్ట్రీస్ ఖరీఫ్ 2023--24 సీజన్కు సంబంధించిన సిఎంఆర్ డెలివరీలో డిఫాల్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయిలు పెండింగ్లో ఉండటంతో సంబంధిత చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

**ప్రజాధనం విషయంలో రాజీ లేదు.!**

రైతుల నుంచి సేకరించిన ధాన్యం చివరకు ప్రజల ఆహార భద్రతకు, ప్రభుత్వ వ్యవస్థకు సంబంధించినదే. అందుకే సిఎంఆర్ వ్యవస్థలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగితే అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టినా.. సీఎంఆర్ బియ్యం డెలివరీలో డిఫాల్ట్ జరిగినా.. ప్రభుత్వ బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేసినా చర్యలు తప్పవన్న సందేశాన్ని తాజా కేసులు స్పష్టం చేస్తున్నాయి.

**మిల్లర్లకు స్పష్టమైన హెచ్చరిక!**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తాలను నిర్ణీత గడువులోగా చెల్లించకుండా డిఫాల్ట్ చేసే మిల్లర్లపై ఇకపై కేసులు, బకాయిల రికవరీ, ఇతర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట.. ప్రభుత్వ ధాన్యానికి రక్షణ.. ప్రజాధనానికి భద్రత అనే లక్ష్యంతో పౌరసరఫరాల శాఖ చర్యలు కొనసాగిస్తే, ప్రభుత్వ ధాన్యం వ్యవహారాల్లో పారదర్శకత మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రజల ధాన్యం.. ప్రజల హక్కు. ప్రభుత్వ బకాయిలు ఎగ్గొడితే.. చట్టం ముందు లెక్క చెప్పాల్సిందే!

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 22** మిర్యాలగూడ మండలంలోనియాదగిరిపల్లి జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి ప్లాంట్ ను శనివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తులలక్ష్మారెడ్డిప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి శుద్ధి చేసిన తాగునీటి ని తాగి, విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేసి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాంట్ ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని, దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరుశ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ "దోపిడీకి" కాంగ్రెస్ ప్రభుత్వ యత్నం...!

- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్









**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే కబ్జాలు అనే పరిస్థితి నెలకొన్నదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. శనివారం ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని క్షమాపణలు చెప్పినంత మాత్రాన ప్రజలు ఈ చర్యలను ఎలా సహిస్తారని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భూభారతి పేరుతో దోపిడీకి పాల్పడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షమాపణలు చెప్పి బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారని 22ఏ నిషేధిత భూముల విషయంలో గతంలో 8, 9 లక్షల ఎకరాలుగా ఉన్న భూములు ఇప్పుడు కోటి ఎకరాలకు ఎలా చేరుకున్నాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ వంద శాతం పూర్తయిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారని, అది నిజమని నిరూపించేందుకు ఏ గ్రామానికైనా వచ్చి రైతు రుణమాఫీపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. తన అంతు చూస్తానని మంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని, అయితే ముందుగా ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి కొరత, సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ కనీసం ముగ్గురు మంత్రులు ఈ అంశంపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆరోపించారు. రాజీవ్ సాగర్ నిర్మాణం పూర్తయిన ఏడాదికే లైనింగ్ కూలిపోయిందని, దీనిపై ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం పెడబొబ్బలు పెడుతోందని, పేదలను ఆదుకునేందుకు కృషి చేయకుండా వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 23 ఎకరాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, కేబినెట్ ఆమోదంతో జీవో జారీ చేయించానని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. అయితే జర్నలిస్టుల సంక్షేమం కోసం కనీస చర్యలు కూడా చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన విలువైన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు కేటాయించడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల ఆస్తులు, రైతుల సమస్యలు, పేదల ఇళ్లు, జర్నలిస్టుల సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన సమాధానం ఇవ్వాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# గుడుంబా రహిత సమాజమే లక్ష్యం

- గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు
- 1500 లీటర్ల బెల్లం పానకం
- 20 లీటర్ల నాటు సారాయి
- రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- 6 మంది తయారీ దారులపై కేసు నమోదు
- మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్,



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 22(ప్రజా వాణి )** నాటు సారా తయారు చేసిన, విక్రయించిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని మరిపెడ సిఐ ఎల్. పవన్ కుమార్ హెచ్చరిం చారు. శనివారం మరిపెడ మండలంలోని సోమ్లాతండలో గుడుంబా స్థావరాలపై సామూహికంగా దాడులునిర్వహించారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసించేసి, 20 లీటర్ల నాటు సారాయిని స్వాధీన పర్చుకున్నారు. ఆరుగురు తయారీ దారులను అదుపులోకి తీసుకొని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిస్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తులకి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మత్తు పదార్థాలు, ఇంట్లో పిల్లలు ప్రవర్తన పై అవగాహన కల్పించాలని పిల్లలతల్లిదండ్రులకు సూచించారు. చట్టవ్యతిరేక చర్యలు పాల్పడితే కఠిన చర్యలుతప్పవని హెచ్చరించారు. 25 సంవత్సరాల వయసు పిల్లలు గుడుంబాకు మత్తుకు బానిసలై తమ జీవితాలను మధ్యంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎస్సై గంద్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్, సీరోల్ ఎస్సై సంతోష్ తోపాటు 20 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో 97 రద్దు చేయాలి

- పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు
- విద్యార్థుల ఆందోళనకు మాజీ మంత్రి హరీశ్‌రావు మద్దతు





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 22:** పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేసే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేలా తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.పాలిటెక్నిక్ కళాశాలలను ఐటీఐలతో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాజ్‌గోపాల్‌పేట్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న హరీశ్‌రావు అక్కడికి చేరుకుని విద్యార్థులను కలుసుకుని వారి ఆందోళనకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, "నేను కూడా పాలిటెక్నిక్ విద్యార్థినే. ఆ చదువుల ప్రాముఖ్యత, విద్యార్థులు పడే కష్టాలు నాకు బాగా తెలుసు" అని అన్నారు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు ఏడు దశాబ్దాల సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర ఉందని, ఈ విద్య ద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో సుమారు 95 శాతం మంది నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని హరీశ్‌రావు తెలిపారు. నామమాత్రపు ఫీజులతోనే డిప్లొమా స్థాయిలో నాణ్యమైన సాంకేతిక, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం వారికి లభిస్తోందన్నారు.

పాలిటెక్నిక్ విద్యను ఐటీఐ వ్యవస్థలో కలిపితే దాని ప్రత్యేకత, స్థాయి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉందని, ఈ విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఐటీఐలతో విలీనం చేస్తే ఇంజనీరింగ్‌లో ప్రవేశానికి సంబంధించిన ప్రస్తుత అవకాశాలు దెబ్బతిని, విద్యార్థులు మళ్లీ ఇంటర్మీడియట్ చదవాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. దీంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.

**ముందస్తు అభిప్రాయ సేకరణ లేకుండానే నిర్ణయం**

ఎలాంటి ముందస్తు అభిప్రాయ సేకరణ లేకుండా, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, మేధావులతో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని హరీశ్‌రావు విమర్శించారు. కనీస విధివిధానాలను కూడా స్పష్టంగా వెల్లడించకపోవడంతో విద్యార్థులు తమ భవిష్యత్తుపై అయోమయానికి గురవుతున్నారని అన్నారు.

పటిష్టమైన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను తెలంగాణ విద్యాశాఖ పరిధి నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి మార్చే ప్రయత్నం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. దీనివల్ల నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను ఇతర శాఖల పరిధిలోకి మార్చే ప్రతిపాదనలు, బిల్లులను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఏఐసీటీఈ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే, ఎస్‌బీటీఈటీ బోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు కొనసాగాలని స్పష్టం చేశారు. జీవో 97ను రద్దు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాశానని, అసెంబ్లీలో కూడా విద్యార్థుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ విద్యార్థి విభాగం పూర్తి అండగా ఉంటుందని హరీశ్ రావు ప్రకటించారు. పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను పాత విధానంలోనే యథాతథంగా కొనసాగించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు.

# నర్మెటలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు





**ప్రజావాణి,నంగనూరు, ఆగస్టు 22** నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో పాటు హోమం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.పురాతన సంప్రదాయాన్ని కొనసాగిస్తాంనూతన ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి కొనసాగుతున్న ఆలయ సంప్రదాయాలను పరిరక్షిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, పునరుద్ధరిస్తామని తెలిపారు. ఆలయ పునరుద్ధరణలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో బోరుబావిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి భక్తులు, గ్రామ ప్రజలు సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.నూతన ఆలయ కమిటీ: అధ్యక్షుడు రాళ్లబండి రమణచారి, ఉపాధ్యక్షుడు బండోజు మల్లేశం చారి, ప్రధాన కార్యదర్శి బండోజు చంద్రశేఖర్ చారి, కోశాధికారి కాయితోజు నరసింహచారి, సహాయక కార్యదర్శి రాళ్లబండి బ్రహ్మచారి, నూటకోడూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి: ట్రస్మా

- టీచర్లకు రక్షణ.. విద్యార్థులకు క్రమశిక్షణ





**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-** కొండమల్లేపల్లి లోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్,డైరెక్టర్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు శాంతియుతంగా ర్యాలీ చేపట్టి రూపారెడ్డి మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ట్రస్మా అధ్యక్షుడు ఎన్. సుదీర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే క్రమంలో ఉపాధ్యాయులు సూచనలు, మందలింపులు చేయాల్సి వస్తుందని, వాటిని నేరపూరిత చర్యలుగా పరిగణించకుండా చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విధులు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల ప్రవర్తన,సెల్‌ఫోన్ వినియోగం,నగదు వినియోగం తదితర అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాల సమయం అనంతరం పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నైతిక విలువలు,క్రమశిక్షణపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని, పాఠశాలల్లో కౌన్సెలింగ్ తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు.ఉపాధ్యాయులకు రక్షణ,విద్యార్థులకు క్రమశిక్షణ కల్పించినప్పుడే విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సుదీర్ పేర్కొన్నారు.ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల భద్రత అంశంపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని కూకట్ పల్లి లో బయోడైవర్సిటీ పార్క్ ప్రారంభం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 22 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో బయోడైవర్సిటీ పార్క్ ఘన ప్రారంభోత్సవం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో ఈ రోజు బయోడైవర్సిటీ పార్క్ జీవ వైవిధ్య ఉద్యానవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. చందన తెలిపారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, ఎ. దేవసేన, ప్రోత్సాహంతో మరియు సత్సంగ్ ఫౌండేషన్ ఇండియా కు చెందిన ప్రవీణ్ కమరుద్దీన్ సహకారంతో, ఈ బయోడైవర్సిటీ పార్క్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది ఈ బయోడైవర్సిటీ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలభాస్కర్ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలను నాటారుఈ బయోడైవర్సిటీ పార్క్‌లో మొత్తం 1,500 మొక్కలను నాటడం జరిగింది. ఈ మొక్కల సంరక్షణ పరిరక్షణ బాధ్యతలను సత్సంగ్ ఫౌండేషన్ ఇండియా నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ డా. ఎన్. చందన తెలిపారు.



ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలభాస్కర్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించారు. అనంతరం, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐ.ఏ.ఎస్ మొక్కలను నాటిన తరువాత విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. సివిల్ సర్వీసెస్‌లో విజయాన్ని సాధించి ఐ.ఏ.ఎస్. అధికారి కావడానికి అవసరమైన కృషి, పట్టుదల, ప్రణాళికాబద్ధమైన చదువు గురించి వివరించడంతో పాటు, తాను సాధించిన ప్రయాణంలోని వ్యక్తిగత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చిందిఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కరుణాకర్ అధ్యాపకులు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, ఇతర విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లిలో ప్రారంభించారు.

# సినారె విగ్రహ సాక్షిగా రెడ్డి భవన్ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయొద్దు

- అసాంఘిక కార్య కలాపాలపై మండిపడ్డ మెరుపుల రాకేష్ రెడ్డి
- భవనం పేరు మా ర్చాలి లేదా సినారె విగ్రహాన్నైనా తరలించాలి
- నిర్వాహకులు, ప్ర భుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్





**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 22 (ప్రజావాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని నంది కామన్--మారుపాక రోడ్డులో ఉన్న రెడ్డి భవన్ ఇటీవల అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడంపై జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి స్వగ్రామమైన హన్మాజీపేటకు చెందిన మెరుపుల రాకేష్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, దూరప్రాంత సందర్శకులు, రెడ్డి సమాజ బంధువుల సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనం ఈ రోజు ఆత్మ గౌరవాన్ని కోల్పోవడంపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ గర్వకారణమైన సినారె విగ్రహం ముందే ఇలాంటి పనులు జరగడం దురదృష్టకరమని, ఇది ఏ ఒక్కరిపైనో చేసిన వ్యక్తిగత విమర్శ కాదని, సమాజ గౌరవానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు.?'రెడ్డి భవన్' అనే పేరు వెనుక ఒక సమాజపు ఆత్మగౌరవం దాగి ఉందని, కేవలం ధనార్జనే ధ్యేయంగా భావించి సమాజానికి తలవంపులు తెచ్చే కార్యకలాపాలు నిర్వహించడం బాధాకరమన్నారు. నిర్వాహకులు వెంటనే స్పందించి ఇలాంటి పనులకు స్వస్తి పలకాలని, లేనిపక్షంలో 'రెడ్డి భవన్' అనే పేరును తొలగించి, మా గ్రామ ముద్దుబిడ్డ ప్రపంచ సాహితీవేత్త సినారె విగ్రహాన్ని మరో గౌరవప్రదమైన ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. 'బలగం' వంటి చిత్రాల ద్వారా సంస్కృతిని చాటిన పవిత్రమైన రాజన్న నేలపై ఇలాంటి పరిస్థితులు తలెత్తడం సమంజసం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, రాజన్న ఆలయ పవిత్రతను, రెడ్డి సమాజ ఆత్మగౌరవాన్ని కాపాడాలని నిర్వాహకులను, ప్రభుత్వాన్ని కోరారు.

# ఆర్మూర్ మండల క్రీడా పోటీలపై సమావేశం

**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 22(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రవీందర్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్మూర్ మండల పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన వేదికలు, తేదీలను ప్రకటించారు. ఇందులో భాగంగా ఆర్మూర్ గ్రామీణ మండల స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబర్ 9, 10, 11 తేదీల్లో పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మగ్గిడిలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు దీకొండ కిషన్ తెలిపారు. అదేవిధంగా ఆర్మూర్ పట్టణ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించి సోమవారం మరోసారి సమావేశం నిర్వహించి వేదిక, తేదీలను ఖరారు చేస్తామని ఎంఈఓ రవీందర్ తెలిపారు.మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# విశిష్ట సేవలకు హెడ్ కానిస్టేబుల్స్ కి ప్రశంసా పత్రం అందజేసిన

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ (ఐపిఎస్)



**బెజ్జంకి,ఆగస్టు 22 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో గత ఆరు నెలలుగా క్రైమ్ విభాగంలో విశిష్ట సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ మీసాల రమేష్ యాదగిరిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్రీమతి రష్మీ పెరుమాల్, ఐపీఎస్ అభినందించారు.విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, ధైర్యసాహసాలు, ప్రజాసేవ పట్ల అంకితభావం, వృత్తి నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రశంసా పత్రంతో పాటు క్యాష్ రివార్డ్‌ను అందజేశారు.నేర నియంత్రణ, దర్యాప్తు, ప్రజల భద్రత కోసం రమేష్ యాదగిరి అందించిన సేవలు పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచాయని కమిషనర్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి పోలీస్ శాఖకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గణన పత్రాల డిజిటలైజేషన్ పూర్తి.. బి ఎల్ ఓ లకు ఘన సన్మానం.

**కొండాపూర్ ఆగస్టు 22:** మండలంలోని మొత్తం 46 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన గణన పత్రాల (ఎన్యుమరేషన్ ఫామ్స్) డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా బిఎల్ఓ సూపర్‌వైజర్లు, బి ఎల్ ఓ లను ఘనంగా సన్మానించారు.తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, నిర్దేశిత సమయంలో గణన పత్రాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడంలో బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు, బి ఎల్ ఓలు విశేష కృషి చేశారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఈ పనిని సమన్వయంతో పూర్తి చేయడంపై అధికారులు వారిని అభినందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో భాగంగా అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించిన బి ఎల్ వోలు, బి ఎల్ ఓ సూపర్‌వైజర్ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గణన పత్రాల డిజిటలైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరి కృషి కీలకమైందన్నారు.సన్మాన కార్యక్రమంలో కొండాపూర్ మండల తహసీల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్య శ్రీ, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్నికల విభాగం) విశ్వేశ్వర్తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు, బి ఎల్ ఓ లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో కీలకమైన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన బి ఎల్ ఓ ల కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



# బాలికల భవిష్యత్‌కు సుకన్య సమృద్ధి పథకం భరోసా

● 20 మంది బాలికల సుకన్య ఖాతాలకు నగదు అందజేత



**బెజ్జంకి, ఆగస్టు 22 (ప్రజావాణి)** బాలికల భవిష్యత్‌కు ఆర్థిక భరోసా కల్పించేందుకు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బెజ్జంకి సర్పంచ్ పెద్దన్న సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో, బెజ్జంకి సబ్ పోస్టాఫీస్ సహకారంతో సుకన్య ఖాతాల ప్రారంభ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దన్న, ఐలేని శ్రీనివాస్ రెడ్డి 20 మంది బాలికల సుకన్య ఖాతాలకు నగదు అందించారు. బాలికల భవిష్యత్ అవసరాలకు సుకన్య సమృద్ధి యోజన ఎంతో ఉపయోగకరమని సబ్ పోస్టుమాస్టర్ సౌమిత్రి శ్రీవాస్తవ్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఎలుకంటి పద్మ, అంగన్‌వాడీ టీచర్లు, బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు సాధన సమితి కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలుగూరి నరేష్ నియామకం

● నియామకద పత్రం అందించిన రాష్ట్ర దళితబంధు సాధన సమితి అధ్యక్షులు కొగిలా మహేష్




**జమ్మికుంట ఆగస్టు 22 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పట్టణంలోఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు సాధన సమితి కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను ఊరూరా ప్రచారం చేస్తామని దళిత సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు తెలిపారుఈ సందర్భంగా కోలుగూరి నరేష్ మాట్లాడు హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ గత 2 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం చాలా అందందగా ఉందని రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో పోరాటం చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ అన్న కి ధన్యవాదలు తెలియజేసారు.

# రాజబహద్దూర్ వెంకటరామిరెడ్డి జయంతి ఘనంగా నిర్వహణ

● పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం



**ఇల్లంతకుంట, ఆగస్టు 22 (ప్రజావాణి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజబహద్దూర్ వెంకటరామిరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి బంధుమిత్రులు ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడి పరామర్శ





**చిలుకూరు ఆగస్టు20 22(ప్రజావాణి):** చిలుకూరు మండలం, జర్రిపోతులగూడెం ఎస్ఆర్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు భీమ్లా, హేమ్లా కుమారుడు అనారోగ్యం /గాయంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు కితా వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చిలుకూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు విజయలక్ష్మి బానోతు, అనూష రవికుమార్, బానోతు కృష్ణ నాయక్, విజయలక్ష్మి చంద్రు నాయక్, శైలజ లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టు అమృనాయక్, భాను నాయక్, మోహనరావు,మురళి, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తోట నాగయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుగులోతు భీమ్లాకు ధైర్యం చెప్పారు.

# పంగిడిపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

●ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు





**ప్రజావాణి ఆగస్టు 22** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామం లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంగిడిపల్లి సర్పంచ్ వలిగే కళ్యాణి జిపిఏ మరియు పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాల పూరి కనక రత్నం తిప్పారపు యుగేందర్ సాంబయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

● అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందిస్తాం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి







**ఆత్మకూర్ ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 22** పరకాల, ఆగస్టు 22: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర మండలాల పరిధిలోని అర్హులైన పేద కుటుంబాల లబ్ధిదారులకు ఆయన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు లభించిందన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 88,384 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 1,832.06 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 18,365 మంది కొత్తగా లబ్ధిదారులు చేరారని ఎమ్మెల్యే వెల్లడించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత చేరువ చేసేందుకు ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డులు అందక ఎంతోమంది పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే విమర్శించారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా.. అర్హతను బట్టి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

● గూడూరులో 1,000 మందికి పైగా విద్యార్థుల తో ఘనంగా 2కె రన్

● జండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్.






**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలో యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా, మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, గూడూరు మండల కేంద్రం లో మన ఊరు - మన బాధ్యత '2కె రన్ -- ఫర్ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన 1,000 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, యువత దురలవాట్లకు దూరం గా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాంతం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం పై అనుమానం ఉన్న సందర్భాలలో పరీక్షల ద్వారా గుర్తించే విధానం గురించి అవగాహన కల్పించారు. యువత ఇటువంటి పరిస్థితులకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్‌ను విక్రయించడం, సరఫరా చేయడం, రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎం డి పి ఎస్. చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. మైనర్లకు సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణదారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కిరాణా, పాన్ షాపుల వద్ద మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం కోసం యాంటీ - డ్రగ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56999కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "అభివృద్ధి కోసం పార్టీ మారిన ఎమ్మెల్యేకు రాయికల్ అభివృద్ధి ఎందుకు కనపడటం లేదు?"

● మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**రాయికల్; ఆగస్టు 22(ప్రజావాణి)** అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు రాయికల్ అభివృద్ధి ఎందుకు కనపడటం లేదని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రశ్నించారు. రాయికల్ మండల పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భూపతిపూర్ నుండి వీరాపూర్ వరకు 4 కి.మీ రోడ్డు పనులకు 2023లో రూ. 2.80 కోట్లు మంజూరు చేసి అప్పటి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారని, కేసీఆర్ హయాంలో మంజూరైన ఆ నిధులు మూడేళ్లు గడిచినా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారినా గతంలో శంకుస్థాపన చేసిన పనులను కొనసాగించడం కొత్త ప్రభుత్వ బాధ్యత అని, ఇది పార్టీల ప్రభుత్వం కాదు ప్రజాస్వామ్య ప్రభుత్వం అన్నారు. రాయికల్ మున్సిపల్ పట్టణంలో బీఆర్ఎస్ హయాంలో మంజూరైన రూ. 15 కోట్ల పనులు, 60 డబుల్ బెడ్ రూమ్ ఇళు అసంపూర్తిగా ఉండి నిరుపయోగంగా ఉన్నాయని, 60 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 10 ఏళ్లు అయినా పనులు పూర్తి చేయలేకపోతున్నారని విమర్శించారు. మైతాపూర్ లో లెవల్ బ్రిడ్జికి కోటి రూపాయలు, రాయికల్ నుండి రామోజీపేట బ్రిడ్జీ, మూటపల్లి నుండి కొత్తపేట బ్రిడ్జికి రూ. 50 లక్షలు, మోరపెల్లి నుండి సింగరావుపేట లెవల్ బ్రిడ్జికి రూ. 50 లక్షలు కేసీఆర్ హయాంలో మంజూరైనా అన్నీ అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. జగిత్యాల పర్యటనకు వచ్చిన రెవెన్యూ, రోడ్డు భవనాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కూడా ఈ అసంపూర్తి పనులపై కనీస జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రిగా రెవెన్యూ నింపుకోవడం కాదు, ప్రజల రెవెన్యూ పెంచాలన్నారు. రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధి పనుల గురించి మంత్రికి ఎమ్మెల్యే ఎందుకు చెప్పలేదని, ప్రజలకు అవసరమైన ఆర్డీవో కార్యాలయాన్ని పట్టణంలో కాకుండా ఎమ్మెల్యే ఇంటి దగ్గర ఎందుకు శంకుస్థాపన చేశారని, సారంగాపూర్ మండలం బట్టపెల్లి పోతారంలో సాగు, తాగునీటి ఇబ్బందులు ఎమ్మెల్యేకు కనపడటం లేదా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో చేసిన పనులే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క పని కూడా చేయలేదని, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షుడు బర్కం మల్లేష్, అనిల్, మాజీ ఏఎంసీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయికుమార్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, రమాపతి రావు, గంగారెడ్డి, రాంప్రసాద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ"దీక్షిత్"కు ప్రశంస ఎంతో గర్వకారణం

● ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు

● దీక్షిత్ కు ప్రేరణ నిచ్చిన' గైడ్ టీచర్స్'కూ ప్రశంస..



**ప్రజావాణి,నెల్లికుదురు:** విద్యార్థి సింగరం దీక్షిత్ ను భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పోస్టు కార్డు ద్వారా అభినందిస్తూ ప్రశంసించడం ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు అన్నారు. మండల కేంద్రం నెల్లికుదురు లోని తెలంగాణ మోడల్ స్కూల్ కి చెందిన సింగరం దీక్షిత్ ప్రతిష్టాత్మకమైన ప్రేరణ అనుభవపూర్వకమైన అభ్యసనం కు ఎంపికై
గుజరాత్‌లోని ఐఐటీ అహ్మదాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అసాధారణ ప్రతిభ కనబరిచాడు. దీంతో దేశ ప్రధాని పోస్ట్ కార్డు ద్వారా అభినందించడంతో శనివారం స్థానిక పీఎం శ్రీ మోడల్ స్కూల్లో దీక్షిత్ ను ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి ప్రేరణ కార్యక్రమానికి ఎంపికై ఎంతో ప్రతిభ కనబరిచి పీఎం మోడీతో ప్రశంసించబడటం తమ పాఠశాలకే కాక జిల్లాకే తలమానికమన్నారు.

**గైడ్ టీచర్స్ సతీష్,అంజుమ్ సుల్తానా కు అభినందన..**

విద్యార్థి దీక్షిత్ కు ప్రేరణ కార్యక్రమం పై పరిచయం చేసి ఇందుకోసం ప్రేరేపించి కావలసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తుంది గైడ్ గా వ్యవహరించిన మోడల్ స్కూల్ టీచర్స్ టి.సతీష్, ఎం.ఎ అంజుం సుల్తానా లను ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రేరణకు సెలెక్ట్ కావడానికి విద్యార్థికి మీరు అందించిన సమాచారం, విజ్ఞానం,మెళకువలు అసామాన్యమైనవని దీంతో పాఠశాల కు జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రాచుర్యం లభించి గొప్ప పేరు వచ్చిందన్నారు. నిజంగా మీ కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
ఆదివారం, ఆగస్టు 23, 2026
జనరల్ న్యూస్

# గొర్రెలు,మేకల పెంపకం దారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

- చెంగిచెర్లలో ఘనంగా గొర్రెలు,మేకల పెంపకదారుల 4వ రాష్ట్ర మహాసభలు
- పెంపకదారులు కు రూ.2 లక్షల రుణాలు వెంటనే విడుదల చేయాలి
- గొర్రెలు,మేకల పెంపకందారులు సంక్షేమమే లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత
- ప్రభుత్వం ఆదుకోవాలన్న అధ్యక్షకార్యదర్శులు కె.గోపాల్,ఉడుత రవీందర్

**మేడిపల్లి అగస్టు 22(మన ప్రజావాణి)** గొర్రెలు,మేకల పెంపకందారుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత అన్నారు.ఈ మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,మేకల పెంపకదారుల సంఘం (జీఎంపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ రాష్ట్ర మహాసభలు చెంగిచెర్లలో ఘనంగా ప్రారంభమ య్యాయి.మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన గొర్రెలు,మేకల పెంపకదారులు,సంఘ నాయకులు ,ప్రతినిధులు పాల్గొంటున్నారు.మహాసభల అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చెంగిచెర్ల మండి నుంచి జీజీఆర్ గార్డెన్ వరకు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.డప్పు కళాకారులు,వివిధ జానపద నృత్య బృందాలు,సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలతో ర్యాలీ ఆకట్టుకుంది. అనంతరం సంఘం జెండాను ఆవిష్కరించి మహాసభలను అధికారికంగా ప్రారంభించారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ సరిత,జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్, ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరిత



మాట్లాడుతూ తెలంగాణక ప్రభుత్వం గొర్రెలు, మేకలు పెంపకందాలరుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అనంతరం జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్,ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. పెంపకదారుల అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల వడ్డీ రాయితీ రుణాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పశు పోషకులకు సులభ రుణాలు అందించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలని కోరారు.రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మాంస ఉత్పత్తులు సమృద్ధిగా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్న తరహాలో తెలంగాణలో కూడా మటన్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసి గొర్రెలు,మేకల పెంపక రంగంలో పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటు
లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గొల్ల, కురుమ వృత్తిదారుల సంప్రదాయ కళలు, సంస్కృతిని ప్రభుత్వం పరిరక్షించి ప్రోత్సహిం
చాలని కోరారు.గొర్రెలు,మేకల పెంపకదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో వీధి కుక్కల దాడులు ఒకటిగా మారాయని జీఎంపీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల్లో వందల సంఖ్యలో గొర్రెలు,మేకలు మృతి చెందడంతో పెంపకదారులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు.ఒక్కో మందపై దాడి జరిగితే లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోందని





పేర్కొన్నారు.కుక్కల దాడుల్లో మృతి చెందిన గొర్రెలు,మేకలకు ప్రభుత్వం ప్రత్యేక నష్టపరిహారం అందించాలని,బాధిత పెంపకదారులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామాలు,శివారు ప్రాంతాల్లో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు పశుసంవర్ధక శాఖ ద్వారా బీమా సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. పెంపకదారుల జీవనాధారమైన పశుసంపదను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో చోటుచేసుకున్న అవకతవకలను అరికట్టి,అర్హులైన లబ్ధిదారులకు కొత్త విడతలో గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో పెంపకదారులు ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలు, పశుసంవర్ధక రంగ అభివృద్ధి తదితర అంశాలపై చర్చలు జరగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిద జిల్లాల ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా సీపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గట్టి రామయ్య గుండెపోటుతో హఠాన్మరణం

- అంతిమయాత్రలో పాల్గొని పార్థీవదేహానికి నివాళులు అర్పించిన దనసరి మంత్రి సీతక్క





**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. సీనియర్ నాయకుడు, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రామయ్య గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలిసిన తక్షణమే ?రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) హుటా హుటిన వాటాయి గ్రామానికి చేరుకున్నారు. మంత్రి సీతక్కకు, గట్టి రామయ్య సుదీర్ఘకాలంగా అత్యంత సన్నిహితుడిగా, నమ్మినబంటుగా సేవలందించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెంటనే ఓటాయి గ్రామానికి చేరుకుని రామయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించి, కంటతడి పెట్టుకున్నారు. ?పార్టీ కష్టకాలం నుంచి రామయ్య తన వెంట నిలిచారని, ఆయన మృతి వ్యక్తిగతంగా తనకు, పార్టీకి తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన సీతక్క, ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ అంతిమ యాత్రలో కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆయన శ్రేయోభిలాషులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని, ఓటాయి గ్రామ సర్పంచ్ గట్టి రామయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కలం వీరులను ధిక్కరిస్తే ప్రజాస్వామ్యం ప్రశ్నిస్తుంది

- హుజురాబాద్ జర్నలిస్టుల రిలే దీక్షలో చుంచు కుమార్ సంచలన వ్యాఖ్యలు



**ప్రజావాణి ఆగస్టు 22** జర్నలిస్టుల హక్కులపై దాడి జరిగితే కలం ఉద్యమంగా మారుతుంది రెండు రోజుల్లో పరిష్కారం చూపాలి లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం రహస్య తొవ్వ హుజురాబాద్ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కలం నేడు తన హక్కుల కోసం ప్రశ్నిస్తుంది ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భావించే జర్నలిస్టుల తమ న్యాయమైన హక్కుల కోసం రిలే నిరాహార దీక్షకు దిగలిసిన పరిస్థితి రావడం పాలక వ్యవస్థ ఆత్మ పరిశీలన తీసుకోవలసిన అంశం అని ఆశిల భారతీయ జర్నలిస్టుల ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రతినిధి చుంచు కుమార్ అన్నారు హుజురాబాద్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చేపట్టిన రిలే దీక్షకు ఆయన సంఘీభావం ప్రకటించారు గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్న సమస్యలను మానవ దృక్పథంతో పరిశీలించి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

- కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలతో సందడి.. విద్యార్థులకు సేవా కార్యక్రమాలు

**అమీన్పూర్, ఆగస్టు 22 (ప్రజావాణి):**పద్మభూషణ్, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చిరంజీవిపై అభిమానాన్ని సేవా కార్యక్రమాల ద్వారా చాటుకుంటూ మెగా అభిమానులు కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు.ఉదయం మియాపూర్‌లోని సాయిరంగా థియేటర్ వద్ద చిరంజీవి 50 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్, అశోక్‌నగర్, జ్యోతి థియేటర్, పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం, ఇస్నాపూర్ చౌరస్తా, రుద్రారం, గణేష్‌గడ్డ తదితర ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని దంగేటి సత్యనారాయణ సందర్శించి రక్తదాతలను అభినందించారు. అనంతరం అక్కడ కేక్



కట్ చేసి చిరంజీవి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం అభినందనీయమని ఆయన అన్నారు.అలాగే జోగిపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫికేషన్ ఫిల్టర్‌ను విరాళంగా అందించారు. విద్యార్థులకు పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. బొల్లారంలోనూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కౌసల్యనగర్‌లో ఏర్పాటు చేసిన మెగా క్యాంపును దంగేటి సత్యనారాయణ సందర్శించి నిర్వాహకులను అభినందించారు.




ఈ సందర్భంగా దంగేటి సత్యనారాయణ మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. చిరంజీవి చూపిన సేవా స్ఫూర్తితో భవిష్యత్తులోనూ రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, పేదలకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో మెగా అభిమానులు శివరాజు, శర్మ, రామారావు, శ్రీనాథ్, బుజ్జి, గణపతిరావు, సుబ్బారావు, అప్పారావుతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి అందని పంచదార



**రాయికల్; ఆగస్టు 22(ప్రజావాణి)** సామాన్యుడి వంటింట్లో తీపికి చేదు అనుభవం మిగులుతోంది. నిత్యావసరమైన చక్కెర ధర అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలోకి వెళ్లింది.రాయికల్ పట్టణంలోని కిరాణా దుకాణాల్లో కిలో చక్కెర ధర ఏకంగా రూ. 70కి చేరింది. నెల రోజుల క్రితం వరకు రూ. 48 నుండి 52 మధ్య ఉన్న ధర ఇప్పుడు రూ. 70కి ఎగబాకడంతో జనం బెంబేలెత్తుతున్నారు.హోల్ సేల్ లోనే కిలో రూ. 62-65 ఉంటే రిటైల్ లో రూ. 70 పలుకుతోందని వ్యాపారులు చెబుతున్నారు. పండగల సీజన్ తో డిమాండ్ పెరగడం, మిల్లుల నుండే ధర పెంచడమే కారణమని అంటున్నారు.టీ, కాఫీ నుండి పిల్లల స్వీట్ల వరకు చక్కెర లేనిదే ఏదీ కాదు. ఇప్పటికే నూనె, పప్పు ధరలతో ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు చక్కెర భారం తోడైందని గృహిణులు వాపోతున్నారు. టీ కొట్లు, హోటళ్ల నిర్వాహకులు ధర పెంచలేక, నష్టంతో అమ్మలేక సతమతమవుతున్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ధరలను అదుపు చేసి, రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకు చక్కెరను అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# కౌకొండలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా చుక్క రాజేష్ ఏకగ్రీవ ఎన్నిక

**నడి కూడా ప్రజావాణి ప్రతినిధి ఆగస్టు 22** కౌకొండ, ఆగస్టు 22: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా నడికూడ మండలం కౌకొండ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.గత కొంతకాలంగా కౌకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్‌కు పూర్తిస్థాయి గ్రామ కమిటీ లేకపోవడంతో కార్యకలాపాలు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని నాయకులు తెలిపారు. గ్రామంలో కమిటీని పునర్నిర్మించి, ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.
కోకొండా గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ నడికూడ మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతిసాగర్ మాదిగ, ఎంఎస్పీ మండల నాయకుడు మేకల రవి మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేసి, ప్రజా సమస్యలపై సంఘటితంగా పోరాటాలు నిర్వహించాలని



నాయకులు పిలుపునిచ్చారు.
నూతన కమిటీ అధ్యక్షుడిగా చుక్క రాజేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా జన్నారపు రఘుపతి మాదిగ ఎన్నికయ్యారు.
ప్రధాన కార్యదర్శులు: జన్నారపు కుమారస్వామి మాదిగ, మేకల కుమారస్వామి మాదిగ.
ఉపాధ్యక్షులు: జన్నారపు కరుణాకర్ మాదిగ, మేకల శ్రీకాంత్



మాదిగ, హరేల్లా శ్రీకాంత్ మాదిగ.
కోశాధికారి: జలుగురి రమేష్ మాదిగ.
కార్యదర్శులు: మేకల మొగిలి మాదిగ, చుక్క భాస్కర్ మాదిగ, బొల్లె రంజిత్ మాదిగ, మాదారపు బిక్షపతి.
సహాయ కార్యదర్శులు: జన్నారపు సాంబయ్య మాదిగ, మేకల మధు మాదిగ, పురేళ్ల సాయికిరణ్, చుక్క త్రిమూర్తి.
నూతన కమిటీ సభ్యులు గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో గ్రామస్థాయి నుంచి బలమైన సంస్థాగత నిర్మాణం చేపట్టడంలో భాగంగా కౌకొండలో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు నాయకులు వెల్లడించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు

- టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ చౌదరి గౌడ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22** ప్రజల్లో విశ్వాసం, రాజకీయ బలం కోల్పోయిన పుట్ట మధు తీవ్ర నిరాశలో ఉన్నారని, అందుకే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్ విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని అన్నారు. గత పాలనలో ఏం అభివృద్ధి చేశారో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు అన్ని వాస్తవాలను గమనిస్తున్నారని, ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలను తప్పుదోవ పట్టించే రోజులు పోయాయని స్పష్టం చేశారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని చౌదరి గౌడ్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్న సమర్థవంతమైన నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం పుట్ట మధు రాజకీయ అసహనానికి నిదర్శనమని అన్నారు.కేవలం బీసీల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప, బీసీల అభివృద్ధికి పుట్ట మధు చేసిన నిజమైన కృషి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. బీసీ పేరుతో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని ఎంత ప్రయత్నించినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ప్రజలు ప్రస్తుతం అభివృద్ధి, నిజాయితీతో కూడిన ప్రజాసేవను మాత్రమే కోరుకుంటున్నారని చౌదరి గౌడ్ పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. పుట్ట మధు ఇకనైనా వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి.. పటాన్‌చెరు పోలీసుల సూచనలు

- మైత్రి గ్రౌండ్‌లో వాకర్స్‌కు సైబర్ క్రైమ్‌పై అవగాహన

**పటాన్‌చెరు, ఆగస్టు 22 (ప్రజావాణి):** ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు పటాన్‌చెరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మైత్రి గ్రౌండ్‌లో వాకర్స్‌కు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొని సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తెలియని లేదా అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, ఏటీఎం/డెబిట్ కార్డు పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర రహస్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించే ముందు వాటి నిజస్వరూపాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు.
ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు సమాచారం అందించాలని సీఐ ఎం. రవీందర్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సురక్షితమైన డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.



# మెగాస్టార్ చిరంజీవి 71 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



ప్రజావాణి ఆగస్టు 22 పద్మ విభూషణ్ మెగాస్టార్ శ్రీ కొణిదెల చిరంజీవి గారి 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపూర్ అంజనిపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపించేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం కమలాపూర్ బస్టాండ్ ప్రాంగణంలో మెగాస్టార్ చిరంజీవి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు గట్టు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి గారు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడంతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు

# 25వ తేదీన దివ్యాంగుల సదరం క్యాంపు

- దివ్యాంగుల UDID క్యాంపు తేదీలో మార్పు : ఎంపీడీవో దామోదర్



చిన్నశంకరంపేట,ఆగస్టు22, మన ప్రజావాణి: దివ్యాంగులకు UDID ప్రత్యేక క్యాంపు తేదీలో మార్పు చేసినట్లు చిన్నశంకరంపేట ఎంపీడీవో దామోదర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్రకటన ప్రకారం ఈనెల 26వ తేదీన దివ్యాంగుల UDID క్యాంపు నిర్వహించాల్సి ఉండగా, 26వ తేదీన మిలాద్–ఉన్–నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు ఉన్న నేపథ్యంలో క్యాంపును 25వ తేదీకి మార్చినట్లు తెలిపారు.ఆగస్టు 25వ తేదీన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెదక్ నందు UDID శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు.నూతన చేయూత పెన్షన్ల దరఖాస్తు గడువు ఈనెల 31తో ముగుస్తున్నందున ఇంకా ఖణ×ణ ధృవీకరణ పత్రం రాని దివ్యాంగులు ఆదివారం (ఆగస్టు 24) సాయంత్రం వరకు మీ–సేవలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి సోమవారం స్లాట్ బుక్ అయి మంగళవారం (25.08.2026) శిబిరంలో సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.దరఖాస్తు చేసుకున్న వారికి DRDA కార్యాలయం నుండి, మండల APM ల ద్వారా సమాచారం అందించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# మున్సిపల్ పరిధిలో 28వ వార్డులోకాంగ్రెస్ పార్టీలోకి పలువురు నాయకులు చేరికలు

- మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఆధ్వర్యంలో చేరికలు



జమ్మికుంట ఆగస్టు 22 (ప్రజావాణి) జమ్మికుంట పట్టణ కేంద్రంలో 28వ వార్డ్ లో శనివారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌన్సిలర్ ఒగ్గు రమేష్ 28 వార్డ్ లోని యువకులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై మొగ్గుచూపిన వారిని పార్టీ లోకి ఆహ్వానిస్తూ పలువురు యువకులకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో చేరారు ఈ సందర్భంగా 28వ వార్డులోని యువకులు కాంగ్రెస్ పార్టీ పై ఆసక్తి పెంచుకొని పార్టీలో చేరాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఒగ్గు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఆదరిస్తున్నారని అభిమానిస్తున్నారని అందుకని పార్టీపై అభిమానంతో పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో 13 వార్డు కాంగ్రెస్ పార్టీనాయకులు ఎగిత అశోక్ వార్డు అధ్యక్షులు లింగంపల్లి అన్వేష్ నూతనంగా పార్టీ లో చేరిన గాదే శ్రీధర్ లింగంపల్లి అభిలాష్ ఠాకుర్ శివకుమార్ గోగికారి సాయికుమార్ రాం పూర్ణ చందర్ రామ్ లక్ష్మణ్ మూడెం రంజిత్ దాసారపు వాసులు చేరారు.

# హైజంప్ లో స్వర్ణ పతకం సాధించిన వరుణ్ సాయి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక




చిలుకూరు, ఆగస్టు22 (ప్రజావాణి): చిలుకూరు పాఠశాలకు చెందిన 7వ తరగతి–బి విద్యార్థి యు. వరుణ్ సాయి అండర్–14 విభాగంలో హైజంప్‌లో స్వర్ణ పతకం సాధించి ప్రతిభను చాటాడు. 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ (బాలురు ు బాలికలు) సౌత్ జోన్ పోటీలకు సంబంధించిన జిల్లా స్థాయి ఎంపికల్లో వరుణ్ సాయి అద్భుత ప్రతిభ కనబరిచి హైజంప్‌లో ప్రథమ స్థానాన్ని సాధించాడు.ఈ విజయంతో యు. వరుణ్ సాయి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సూర్యాపేట జిల్లా తరఫున ఎంపికయ్యాడు.విద్యార్థి సాధించిన ఈ ఘన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరయ్య, ఏటీపీ బ్రహ్మాచారి, పీఈటీలు రాజ్ కుమార్, మట్టయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ స్థాయిలో"శ్రీవీణ"కు గుర్తింపు



ప్రజావాణి,నెల్లికుదురు:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన పట్నం శెట్టి శ్రీవీణ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకున్నారు. వ్యవసాయ నేపథ్యానికి చెందిన నాగరాజు కుమార్తె శ్రీవీణ, పరిశోధనా రంగంలో విశేష ప్రతిభ కనబరిచారు.ఆమె రూపొందించిన "ఏ ప్రోడక్ట్ డెవలప్మెంట్ ఆఫ్ మిల్లెట్ చిక్కి యూజింగ్ పాప్డ్ పేర్ల్ మిల్లెట్ "అనే పరిశోధనా పత్రం ఐఐపి సిరీస్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమైంది. ఈ పరిశోధనకు గ్లోబల్ రిజిస్ట్రేషన్ కూడా లభించింది.పెర్ల్ మిల్లెట్ (సజ్జలు)ను ఉపయోగించి పోప్డ్ మిల్లెట్‌తో మిల్లెట్ చిక్కీ తయారీపై ఆమె పరిశోధన నిర్వహించారు. మిల్లెట్లను విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో ఈ పరిశోధన ప్రాధాన్యత సంతరించుకుంది.మునిగలవీడు గ్రామానికి చెందిన యువతి అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాన్ని ప్రచురించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీవీణ సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

# ఇళ్ల స్థలాల కోసం కదం తొక్కిన జర్నలిస్టులు...!

- టీడబ్ల్యూజెఎఫ్ పాదయాత్రకు అపూర్వ స్వాగతం






నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఆగస్ట్ 22 శనివారంపాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజాభివృద్ధి కోసం దశాబ్దాలుగా చేస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తించి చిరకాల కోరిక ఇళ్లస్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో శనివారం చేపట్టిన పాదయాత్రలో జర్నలిస్టులు కదం తొక్కారు. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో కూసుమంచి రోడ్డులోని స్థానిక బివిఆర్ పెట్రోల్ బంక్ నుండి ప్రారంభమైన జర్నలిస్టుల పాదయాత్రకు పాత్రికేయ మిత్రులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఎదురేగి పూలమాలలు వేసి అపూర్వ స్వాగతం పలికారు. కోలాటం, డప్పు వాయిద్యాలు, డీజేతో కొనసాగిన పాదయాత్ర స్థానిక తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది. తహసీల్దార్ రాంప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ కు పాదయాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా జర్నలిస్టు కె నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత అనేక దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తినే నమ్ముకుని కుటుంబాలను త్యాగం చేసి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తమ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల జీవితాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు తప్ప తమ జీవితాలలో వెలుగులు నింపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయ మిత్రుల కలంపోటుతో మారిన ప్రభుత్వాలు, పాలకులు వాళ్ళ బ్రతుకులను మార్చుకుంటున్నారని తప్ప జర్నలిస్టుల బాగోగులను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్టుల జీవితాలను బాగు చేస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం, ఇండ్లు కట్టిస్తామంటూ గొప్పలు చెప్పిన వివిధ పార్టీలు, నాయకులు గద్దెనెక్కినాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పాలకులను మేల్కొల్పి కనువిప్పు కలిగించేందుకే టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు పిలుపునిచ్చామన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తన కలం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు నైజాం దొరలను గడగడలాడించిన అమరజీవి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం నుండి పాదయాత్రను చేపట్టామన్నారు. ఈ పాదయాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. పాదయాత్రకు అన్ని మండలాలలోని జర్నలిస్టు మిత్రులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా పాలకులు తక్షణమే స్పందించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాదాసు వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను తక్షణమే ప్రభుత్వ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మారుతి నాగేందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, భవాని, పవన్, తిరుపతిరావు, రాంబాబు, పెంద్ర అంజయ్య, దేగల వెంకటేశ్వరరావు, కందికొండ శ్రీనివాసరావు, ఎన్డి కర్ణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?

- ధర్మారం సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేశారా?
- నిధుల దుర్వినియోగం, నాణ్యతా లోపాలపై కలెక్టర్, క్వాలిటీ కంట్రోల్, ఏసీబీ విచారణ జరపాలి



ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గంజన్నారం మండలం, మంచిర్యాల జిల్లా:జన్నారం మండలం ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ధర్మారం గ్రామం నుంచి నిర్మించిన నూతన సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే సంబంధిత అధికారులు బిల్లులు మంజూరు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పనులు పూర్తికాకుండానే బిల్లులు మంజూరు చేయడం జరిగిందా? నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం మెటీరియల్ వినియోగిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. రోడ్డు నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన బేస్, సేడు మట్టి తదితర పనులను నిబంధనల ప్రకారం పూర్తి చేశారా లేదా అనే అంశాన్ని క్వాలిటీ కంట్రోల్ అధికారులు సాంకేతికంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ అంశంపై గతంలో ప్రజావాణి ప్రతినిధి ద్వారా పత్రికా ప్రకటన విడుదల చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని పనులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

బిల్లుల మంజూరుపై సమగ్ర విచారణ

సీసీ రోడ్ల పనులు పూర్తికాకముందే బిల్లులు మంజూరు చేసినట్లు విచారణలో తేలితే, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు లేదా బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

క్వాలిటీ కంట్రోల్ అధికారులు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదిక ఇచ్చే వరకు, ఇంకా చెల్లించాల్సిన బిల్లులు ఉంటే వాటిని నిలిపివేయాలని కోరుతున్నారు. ఇప్పటికే చెల్లింపులు జరిగి ఉంటే వాటికి సంబంధించిన రికార్డులు, కొలత పుస్తకాలు (వీడీ), వర్క్ ఆర్డర్లు, బిల్లులు, వౌచర్లు, చెల్లింపు వివరాలు తదితరాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామపంచాయతీ నిధుల వినియోగంపైనా విచారణ చేయాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందా, పనులు పూర్తికాకముందే బిల్లులు డ్రా చేశారా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వ నిధులను ఖర్చు చేశారా అనే అంశాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అదేవిధంగా ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్లు మరియు ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనుల నాణ్యతను సంబంధిత క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేయాలని కోరుతున్నారు.

పంచాయతీ సిబ్బంది సమయపాలనపై కూడా ఆరోపణలు

ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయపాలన పాటించడం లేదని, కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరుతున్నారు.

గ్రామపంచాయతీ విద్యుత్ వినియోగం, వివిధ ఖర్చులు, బిల్లులు మరియు నిధుల వినియోగంపై కూడా పూర్తి స్థాయి తనిఖీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్, పంచాయతీరాజ్ కమిషనర్ స్పందించాలి

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీసీ రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర అభివృద్ధి పనులపై మంచిర్యాల జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే విచారణకు ఆదేశించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అవినీతి లేదా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలు లభిస్తే, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అవినీతి ఆరోపణలు నిజమని తేలిన సందర్భంలో అవినీతి నిరోధక శాఖ (ఋజదీ) ద్వారా కూడా సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. అవసరమైతే చట్టబద్ధంగా లభ్యమయ్యే బ్యాంకు లావాదేవీలు, అధికారిక రికార్డులు, బిల్లులు, వర్క్ ఆర్డర్లు, కొలత పుస్తకాలు మరియు ఇతర సంబంధిత ఆధారాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ నిధులు ప్రజల అభివృద్ధి కోసం వినియోగించాల్సి ఉండగా, పనుల నాణ్యతలో రాజీ పడకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ధర్మారం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం లేదా అవినీతి జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం... సంతోషంగా బ్రతుకుదాం...

- ప్రతి ఒక్కరితో స్నేహ భావంతో మెలగాలి
- సింగరేణి కార్మికుల శ్రమ గుర్తించదగినది
- రాష్ట్ర హైకోర్టు న్యా యమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక
- పట్టణంలో, బెల్లంపల్లిలో నూతన కోర్టు భవనాలు ప్రారంభం









టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జి – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఏ వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జి – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జి కె నిరోష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై, గౌరవ వందనం స్వీకరించి, మొక్కలను నాటారు. అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక మాట్లాడుతూ, కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్కవారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంధాల ప్రకారం ప్రజలలో శాంతి లేకపోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూనకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనం అందజేశారు. కోర్టు భవనాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జి – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జి కె నిరోష న్యాయ పీఠాన్ని అధిరోహించి, సాంప్రదాయ బద్ధంగా కోర్టు హాల్లో మూడు కేసులను పరిశీలించారు.అనంతరం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో నూతన కోర్టు భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది,బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సులబ్ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలి

● ఆరు నెలలుగా జీతాలు లేక కార్మికుల ఇబ్బందులు

**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 22**సింగరేణి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో పనిచేస్తున్న సులభ్ కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండి జాఫర్, కార్యదర్శి టి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులను సులభ్ సంస్థ గానీ, సింగరేణి యాజమాన్యం గానీ పట్టించుకోవడం లేదని



ఆరోపించారు. జీతాలు ఇవ్వమని అనేకసార్లు కోరినప్పటికీ సింగరేణి డబ్బులు ఇవ్వడం లేదంటూ సులభ్ సంస్థ జీతాలు ఇవ్వకుండా దాటవేస్తోందని తెలిపారు. ఐఎఫ్టియు డిమాండ్ చేయడంతో గత ఏడు నెలల నుండి రావాల్సిన జీతాల్లో ఒక నెల జీతం మాత్రమే చెల్లించి, ఆరు నెలల జీతాలు బకాయిలుగా ఉంచారన్నారు. కేవలం సులభ్ సంస్థ మీదనే ఆధారపడి బతుకుతున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కార్మికులు ఆందోళనకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. వెంటనే కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు చేయబోయే ఆందోళనలకు సులభ్ సంస్థ, సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు డివిజన్ నాయకులు ఆర్ అజయ్, ఎస్ కనకయ్య,ఎం సారయ్య,ఈపద్మ,సునీత,మహేశ్వరిలు పాల్గొన్నారు.

# సండ్రోన్ పల్లి రైతు వేదికలో డిజిటల్ వ్యవసాయంపై శిక్షణ

● రైతు సేవల్లో సాంకేతికతపై అవగాహన

**మన ప్రజావాణి మందమర్రి రూరల్:- ఆగస్టు 22**మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారిచే శనివారం డిజిటల్ వ్యవసాయం – రైతు సేవల్లో సాంకేతికత, ఆధునిక వ్యవసాయానికి కొత్త దిశ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ హాజరై, మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ యాప్‌లు, ఇంటర్నెట్, ఉపగ్రహ చిత్రాలు, డిజిటల్ సేవలను ఉపయోగించి వ్యవసాయాన్ని మరింత సులభతరం, సమర్థవంతం, లాభదాయకంగా మార్చడమే డిజిటల్ వ్యవసాయమని వివరించారు. డిజిటల్ వ్యవసాయంలో ముఖ్యమైన సేవల్లో భాగంగా రైతు రిజిస్ట్రీ లో రైతుల వివరాలు



భూమి పంటలకు సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ గా నమోదు చేస్తారని తెలిపారు. డిజిటల్ పంట నమోదు లో భాగంగా పంటల సర్వే, సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ విధానం నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎరువుల బుకింగ్ సేవల్లో భాగంగా ఎరువులను డిజిటల్ విధానంలో బుక్ చేసుకోవడం బుక్ జరుగుతుందని వివరించారు. వాతావరణ సమాచారంలో భాగంగా వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణ హెచ్చరికల ఆధారంగా పంటల నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. డిజిటల్ మార్కెట్ సమాచారంతో పంటల ధరలు, మార్కెట్ డిమాండ్, విక్రయ అంశాలు తెలుసుకోవచ్చునని వివరించారు. మొబైల్ వ్యవసాయ సలహాలతో చీడపీడలు, వ్యాధులు, ఎరువులు, పంటల యాజమాన్యంపై నిపుణుల సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సేవల వల్ల రైతులకు చాలా ప్రయోజనాలు కలుగుతాయన్నారు. సమయానికి వ్యవసాయ సమాచారం, సరైన పంట యాజమాన్య నిర్ణయాలు, ఇన్ పుట్ ఖర్చుల తగ్గింపు, మార్కెట్ సమాచారంతో మెరుగైన విక్రయ నిర్ణయాలు, ప్రభుత్వ సేవలను సులభంగా పొందడం వంటివి కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం రాజశేఖర్, ఎస్ కనకరాజు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కృషి సఖిలు, రైతులు పాల్గొన్నారు.

# 27న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మహా ధర్నా

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 22**ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 27న నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి(టిజిఈజేఏసి) జిల్లా నాయకులు తెలిపారు. మహా ధర్నాకు అనుమతి కోరుతూ టిజిఈజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి లు శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల సహాయ పోలీసు కమిషనర్(ఏసిపి) ప్రకాష్ లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయం, జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగుల అభీష్టం మేరకు మహా ధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయమైన డిమాండ్లను త్వరగా



పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగుల సమస్యలను ప్రతిబింబించే ఉద్యోగుల గొంతుక పత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్ దేశ్‌పాండే, అత్తె సుధాకర్, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపు



రావు, శ్రవణ్‌కుమార్, గోపాల్ రాంకుమార్, తిరుపతి, నడిమెట్ల సత్యనారాయణ,ఎండీ యూసఫ్,రాజేందర్,వసంత్‌లు పాల్గొన్నారు

# మానవత్వమే మా సేవా ధ్యేయం.. అనాథలకు అంతిమ వీడ్కోలులోనూ ఆత్మీయత

● ఒకేరోజు ఇద్దరు అనాథలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన ఎండీఆర్ ఫౌండేషన్

**పటాన్‌చెరు, ఆగస్టు 22 (ప్రజావాణి):** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంతో పాటు, ఎవరూ లేని వారికి చివరి సమయంలోనూ ఆత్మీయతను అందించడమే తమ సేవా ధ్యేయమని ఎండీఆర్ ఫౌండేషన్ మరోసారి చాటుకుంది. ఒకేరోజు ఇద్దరు అనాథలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకుంది. పటాన్‌చెరు పట్టణంలోని ఎం.జీ. రోడ్ మహంకాళి దేవాలయం సమీపంలో అనారోగ్యంతో ఓ వ్యక్తి రోడ్డుపై ఉన్న విషయాన్ని స్థానికులు ఎండీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సదరు వ్యక్తి మృతి చెందారు. అదేవిధంగా పటాన్‌చెరు బస్టాండ్ సమీపంలో రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆయన మృతి చెందారు. ఈ రెండు ఘటనల్లో మృతుల వివరాలు తెలియకపోవడంతో పాటు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఎవరూ లేని మృతులకు కూడా గౌరవప్రదమైన అంతిమ వీడ్కోలు అందించాలనే ఉద్దేశంతో ఎండీఆర్ ఫౌండేషన్ సభ్యులు



ముందుకు వచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ఇద్దరికీ గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. "ఎవరూ లేని వారికి మేమున్నాం. మనిషి జీవితంలో చివరి ప్రయాణం కూడా గౌరవప్రదంగా సాగాలి. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అనాథలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు. అనాథలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఎండీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను స్థానికులు



అభినందించారు. మరణానంతరం కూడా ప్రతి మనిషికి గౌరవం దక్కాలనే మానవతా విలువను ఎండీఆర్ ఫౌండేషన్ చాటిచెప్పింది.

# బయ్యారంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

**ప్రజావాణి ఆగష్టు 22 బయ్యారం:** సంతులాల్‌పోడు తండాలో స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎలినినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆరుతడి, అంతర పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. చాగర్లమూడి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో పెసర విత్తనాలు చల్లి సాగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇర్సులాపురంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాసమల్ల మంగమ్మ కుటుంబాన్ని పరామర్శించి, ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు. కొత్తపేట గంధంపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ విభాగం నుంచి మంజూరైన రూ.30 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాఠశాల నిర్మాణానికి స్థలం దానం చేసిన వెంకటేశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే నిర్ణయాలను సహించం

● చేవెళ్ల డిక్లరేషన్‌పై ఆగస్టు 26న 'చాయ్ పే చర్చ': మాదిగ శక్తి



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 22** కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ఆగస్టు 26న ప్రకటించనున్న ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాల్లో ఆందోళన నెలకొందని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని, భారత ఎరుకల కులవృత్తుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కండెల వెంకటేష్ అన్నారు. ఈ డిక్లరేషన్ అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉంటే తీవ్రంగా వ్యతిరేకిస్తామని వారు స్పష్టం చేశారు. చేవెళ్లలోని ఎస్వీఆర్ మైదానంలోనే దళిత, గిరిజన, ఆదివాసీ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే లక్ష్యంతో ఆగస్టు 26న 'చాయ్ పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, భవిష్యత్ ప్రయోజనాలపై కార్యక్రమంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సమస్త దళిత, గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబాలతో కలిసి భారీ సంఖ్యలో తరలివచ్చి 'చాయ్ పే చర్చ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా తమ గళాన్ని వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి ఉపాధ్యక్షులు కండెల పెద్ద వెంకటేశ్వర్లు, వనం గంగయ్యతో పాటు స్థానిక దళిత, గిరిజన నాయకులు బ్యాగరి సుదర్శన్, ఎరుకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫార్మ్ హౌస్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి





**మన ప్రజావాణి, మందమర్రి:- ఆగస్టు 22** మందమర్రి శివారు సర్వే నెంబర్ 347/2లోని 3 ఎకరాల 20 గుంటల భూమిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఫార్మ్ హౌస్ నిర్మాణం జరుగుతోందని, ఇది 1/70 చట్ట నిబంధనలకు సైతం విరుద్ధమని వెంటనే ఆ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ భూమి చట్టపరమైన స్థితి, నిర్మాణ అనుమతులను అధికారులు తక్షణమే సమగ్రంగా పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. చట్ట ప్రకారం భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, అక్రమ నిర్మాణాన్ని తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ భూమిని భూమిలేని పేద ప్రజలకు, అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ జలసిరి కార్యక్రమంపై అవగాహన సమావేశం

**దండేపల్లి, ఆగస్టు 22 (మన సమగ్ర ప్రజావాణి):**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమంపై దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన రైతులను గుర్తించి, ప్రతి రైతు తన పొలంలో ఫారం పాండ్ (వ్యవసాయ నీటి కుంట) తవ్వుకునేలా



ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు పంటలకు నీటి లభ్యత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జె.డి. ప్రసాద్, తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీవో ప్రసాద్, ఏపీవో దుర్గాదాస్ పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, వీవీజీ రామ్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన స్థాయి క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

● జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

● ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల తనిఖీపై సమీక్ష



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 22(ప్రజా వాణి )** జిల్లాలోని ప్రాథమిక,ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు,విద్యార్థుల హాజరు, బోధన--అభ్యసన ప్రక్రియ అంశాలపై చేపడుతున్న తనిఖీలను శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలల తనిఖీలను సమగ్రంగా నిర్వహించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలను స్పష్టంగా నమోదు చేసి, అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలకు దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక పాఠశాలల తనిఖీల కోసం 6 బృందాలు,ప్రాథమికోన్నత పాఠశాలల కోసం 1 బృందం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీ బృందాల సభ్యులకు పాఠశాలల పరిశీలనలో పాటించాల్సిన అంశాలు, నివేదికల సమర్పణ, తదుపరి కార్యాచరణపై అధికారులకు సూచనలు అందించారు. పాఠశాలల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏఎంఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



# బ్యాంకింగ్ సేవలు అందరికీ చేరువ: అమీనాబాద్‌లో ఎస్‌బీఐ రీ-కేవైసీ డ్రైవ్!




**చెన్నారావుపేట ఆగస్టు 22 ప్రజావాణి** గ్రామీణ ప్రాంతాల్లో నిలిచిపోయిన ఖాతాలకు తిరిగి ప్రాణం పోసేందుకు అమీనాబాద్‌లో ఎస్‌బీఐ గురువారం ప్రత్యేక రీ-కేవైసీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. వరంగల్ ఆర్‌బీవో ఎఫ్ఐ మేనేజర్ వేణు, చెన్నారావుపేట బ్యాంక్ మేనేజర్‌తో పాటు డిస్ట్రిక్ట్ మేనేజర్లు అశోక్, రంజిత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై బ్యాంకింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. దీర్ఘకాలంగా లావాదేవీలు లేని ఖాతాలను పునరుద్ధరించుకోవడం వల్ల సామాజిక భద్రతా పథకాలు, ప్రభుత్వ లబ్ధి నేరుగా అందుతాయని గ్రామస్థులకు వివరించి, దరఖాస్తులను స్వీకరించారు. డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా ఖాతాల పునరుద్ధరణ ప్రక్రియను మరింత సరళతరం చేశామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్పీ ప్రతినిధులు ప్రేమ్‌చంద్, సుంకరి మధు, బాలు తదితరులు ప్రత్యక్షంగా పాల్గొని సేవా విస్తరణకు సహకరించారు. సేవలు నిలిచిపోయిన ఖాతాదారులు వెంటనే కేవైసీ వివరాలు సమర్పించి తమ అకౌంట్లను యాక్టివ్ చేసుకోవాలని కోరారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామికి తమ్మల పాకులతోప్రత్యేక పూజలు

**జమ్మికుంట ఆగస్టు 22 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిశ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం శనివారం నాడు శ్రీ భక్తాంజనేయ స్వామి వారి కీ సహస్ర నాగవల్లి దళ తమలపాకులు అర్చన మరియు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు రామచంద్రరావు నిర్వహించారు భక్తులు తీసుకువచ్చిన నాగవల్లి దళాల తమలపాకులుతో స్వామివారికి ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



# మన ఊరు మన పరిశుభ్రత



**ప్రజావాణి ఆగస్టు 22** కమలాపూర్ మండలం ఊరు కోసం ఒక్కరోజు కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ గ్రామంలో శనివారం ప్రత్యేక పారి శుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నుండి స్మశాన వాటిక వరకు డ్రైనేజీలు రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త చెదారని తొలగించారు ఈ కార్యక్రమానికి రాజవీర్ ఇండియన్ గ్యాస్ యాజమాన్యం వారి సిబ్బంది అతిథులుగా హాజరై పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే కమలాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆవునూరి తిరుపతి పిల్లి సతీష్ మల్లారెడ్డి రాజయ్య బిక్షపతి కీర్తన జన్ను బిక్షపతి పుల్లా ఐలయ్యతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.. ఊరు కోసం ఒక్కరోజు.. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని యువత యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పారిశుద్ధ కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారుద

# దోమల నివారణకు చర్యలు:బోడ మాణిక్యం తండాలో ఫాగింగ్

**చెన్నారావుపేట ఆగస్టు 22 ప్రజావాణి:**సీజనల్ వ్యాధుల ముప్పును అరికట్టేందుకు బోడ మాణిక్యం తండాలో శుక్రవారం రాత్రి సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్, ఉపసర్పంచ్ సునీత వీరన్న ప్రత్యేక ఫాగింగ్ డ్రైవ్ చేపట్టారు. ఆటో ట్రాలీ ద్వారా వీధి వీధినా దోమల మందును స్ప్రే చేయించారు. డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, సిబ్బంది నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు ఉద్యమాల్లో చెరగని ముద్ర కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి




**ప్రజావాణి, ఆగస్టు 22, హన్మకొండ** హన్మకొండ, కమ్యూనిస్టు ఉద్యమాల్లో చెరగని ముద్ర వేసిన సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ హన్మకొండ మండల నాయకులు పిలుపునిచ్చారు.
సురవరం సుధాకర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం శనివారం హన్మకొండ జిల్లా సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజా పోరాటాల్లో పాల్గొని అంచెలంచెలుగా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన మహోన్నత వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం నిస్వార్థంగా పోరాడారని తెలిపారు.పార్లమెంటు సభ్యుడిగా ప్రజా సమస్యలను చట్టసభల్లో సమర్థవంతంగా వినిపించి తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. వామపక్ష, ప్రజాస్వామిక శక్తుల ఐక్యత కోసం సురవరం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నిరాడంబర జీవనం, సిద్ధాంత నిబద్ధతతో కూడిన ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత బలోపేతం చేయడం ద్వారా సురవరం సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలకుంటా యకయ్య, కంచర్ల కుమారస్వామి, నోముల కిషోర్, అలకుంటా మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జేయూ జర్నలిస్టులకు మున్నూరు కాపు సంఘం ఘన సన్మానం...!

**● అక్రమాలను వెలికితీస్తూ ప్రజా సమస్యలపై వార్తలు రాయాలి - కొండ దేవయ్య.**





**//వేములవాడ నియోజకవర్గం// ఆగస్టు - 22 (ప్రజావాణి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జర్నలిస్టులకు ఘన సన్మాన కార్యక్రమం శనివారం రోజున ఘనంగా జరిగింది. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో టీఎస్ జేయూ వేములవాడ జర్నలిస్టు యూనియన్ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్నూరు కాపు పటేల్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన కొండ దేవయ్య ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరినీ శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభమని, సమాజంలో జరుగుతున్న అక్రమాలను, అవినీతిని వెలికితీస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని, వారికి తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. వేములవాడ ప్రాంత అభివృద్ధికి జర్నలిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్, మాజీ కౌన్సిలర్ మారం కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుక రమేష్, నామాల పోశెట్టి తదితరులు పాల్గొని జర్నలిస్టుల సేవలను కొనియాడారు.
అనంతరం టీఎస్ జేయూ ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడు కొడం కనకయ్య మాట్లాడుతూ తమను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ నాయకులు ఉపాధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపల్లి నరసింహస్వామి, కోశాధికారి జక్కుల మహేష్, ప్రధాన కార్యదర్శి నారెడ్డి నరేందర్ రెడ్డి, కార్యదర్శి దుస రాజేందర్, సహాయ కార్యదర్శి చిలుక దేవదాస్, జిల్లా కార్యదర్శి రైకనపేట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కొడం సురేష్, ఈసీ మెంబర్ నర్సింగోజు రాం కిషన్, కార్యవర్గ సభ్యులు గున్నల నరేష్, కొల్లూరి సంతోష్, కుమ్మరి రమేష్, గుడిసె హరీష్, ముప్పు కార్తీక్, సుంకపాక శివలింగం, అనుమాండ్ల అనీష్, దీకొండ అశోక్, సీహెచ్ చంద్రశేఖర్, సాకినాల ఆనందం తదితరులతో పాటు మున్నూరు కాపు సంఘ నాయకులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారుల రక్షణ.. అందరి బాధ్యత బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద

**ప్రజావాణి,సూర్యాపేట ఆగష్టు:22**సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో.. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని.. వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.






పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి..
బడిలో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని సృష్టించాలని జడ్జి సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

# శంకర్ నాయక్ నీ వంకర బుద్ధి మార్చుకో..!

**● జిల్లా కలెక్టర్ చర్యల ను తప్పుపట్టేంత మొనగాడివా..!**



**ప్రజావాణి ఆగస్టు 22, బయ్యారం..**మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక కోదండరాం ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నీ వంకర బుద్ధి మార్చుకో ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం రాజకీయం నీకేం తెలుసు..! జిల్లా పరిపాలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ను తప్పు పట్టే అంత మొనగాడివా.. నువ్వు , నీ పరిపాలన కాలంలో నీవు చెప్పిన పని చేయని అధికారులను ఎంతమంది బదిలీ చేశావు మాకు తెలియదా. అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,బయ్యారం సహకార సంఘ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాజి ఎమ్మెల్యే వ్యవహార శైలీపై తీవ్రంగా దుయ్యబట్టారు.గత జులై మాసం నుండి బయ్యారం సొసైటీలో జరిగే చర్యలపై ఏమీ తెలుసుకోకుండా.. శంకర్ నాయక్ అవాక్కులు చెవాక్కులు పేలుతున్నాడని మండిపడ్డారు. బదిలీ అయిన జిల్లా సహకార సంఘం అధికారి విజయ కుమారి తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా,వచ్చి నెల రోజుల కాల వ్యవధిలోని బయ్యారం సొసైటీ పై పడి నానా రభస చేయడంతో విషయం జిల్లా మెజిస్ట్రేట్ కు తెలియ పరచకుండా..ఉన్న సమయంలో పరిపాలన విభాగంలో అంతరాలు ఏర్పడటంతో విషయం ను తెలుసుకొని డిసిఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం జరిగిన విషయం విధితమే,... సొసైటీ విధి విధానాలు బై లా తెలియకుండా వ్యవహరిస్తూ ...పాలకవర్గ డైరెక్టర్ లను అవహేళన చేస్తూ, వారి మాటలు పరిగణలో తీసుకోకుండా వారికి నోటీసులు జారీ చేయకుండా,ఒంటెద్దు పోకడతో బయ్యారం సొసైటీ కి తాత్కాలిక చైర్మన్ నియమించారు.చైర్మన్ విషయంపై మేము తప్పు పట్టడం లేదని డిసిఓ పని తీరుపై వారి చర్యలపై మాత్రమే విమర్శిస్తున్నామని తెలిపారు. డి సి ఓ సంబంధిత వారిపై రాష్ట్ర సహకార సంఘ కమిషనర్ విధివిధానాలను తెలియపరచకుండానే ఆమె సొంత నిర్ణయాలు ఆమె మెడకు చుట్టుకోవడం, దానిని కాంగ్రెస్ పార్టీ కి ,నాకు ఆపాదించడం ఏమిటని ప్రశ్నించారు .శంకర్ నాయక్ బయ్యారం మండల రాజకీయంతో పనేంటని డిసిఒకు శంకర్ నాయక్ ఉన్న ఫెవికాల్ బంధం ఏమిటో తెలపాలని సవాలు విసిరారు. అధికారులు మతాల కులాల విభజన చూసి పనులు చేరని గుర్తు చేశారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు కానీ అధికారుల పక్షాన వకల్తాపుచ్చుకొని బయ్యారం సొసైటీ పై మాజీ చైర్మన్ గా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయన మధుకర్ రెడ్డి పై పదేపదే అవాక్కులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో కలెక్టర్ తో ఎలా అనుచితంగా ప్రవర్తించాడో.. రాష్ట్ర ప్రజలకు తెలుసని,ఆయన నీతులు చెప్పాల్సిన పని లేదని గుర్తు చేశారు.నియోజక వర్గంలో తన బినామీ ఆస్తులను కాపాడుకునేందుకు ఇప్పుడున్న జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎస్పీని బదనాం చేసి , బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడతా..అని తమ రాజకీయం పబ్బం గడుపుకునేందుకు,అసబంద్దత మాటలు మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన విధంగా మానుకోట జిల్లా ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. సొసైటీ లా ఏమి తెలుసని విమర్శిస్తున్నారని అన్నారు .డిసిసి చర్యలపై బహిరంగ చర్చకు ఎక్కడ వేదిక ఏర్పాటు చేసిన అక్కడికి వస్తానని శంకర్ నాయక్ కు సవాల్ విసిరారు .డిసిఓ చర్యలపై తప్పని తెలిస్తే నీవు రాజకీయ సన్యాసం చేస్తావా, లేదంటే పోయిన డిసిఓ చర్యలు సరైనదే అని మేధావులు వద్ద మీరు సరైనదే అనిపిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తా.. ముక్కు నేలకు రాస్తా.. అని అన్నారు ,సమయం వేదిక మీరే చెప్పాలని డిమాండ్ చేశారు. మండలంలో కొంతమంది సోషల్ మీడియాలో జిల్లా మెజిస్ట్రేట్ పై ఇతర అధికారులపై అనుచితంగా పోస్టులు పెడుతూ వారి విధి నిర్వహణకు భంగం కలిగించే విధంగా చేస్తున్నారని వారికి కొంత మంది మండలంలోని కొంత మంది రాజకీయ నాయకులు వంత పాడుతూ,ఇదే అదునుగా భావించి నాపై వంకర రాతలు రాస్తూ ఉన్నా భరించానని, జిల్లా అధికారులపై, వంకర రాతలు రాస్తే చర్యలు తీసుకోకుండా ఉండాలా,మేరే న్యాయ నిర్ణేతలా...అని ప్రశ్నించారు. ఇప్పటికైనా శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీపై అనవసరంగా బదనాం చేస్తే చూస్తూ ఊరుకోరని , వారి సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్నారని ప్రజా ప్రతినిధుల పట్ల ప్రజల పట్ల గౌరవంగా వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతినిత్యం పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్, బయ్యారం మండలం కాంగ్రెస్ నాయకుల సర్పంచులు ప్రవీణ్ నాయక్, లింగా నాయక్, భూక్య రవి నాయక్, పానుగోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎన్నారై డాక్టర్ ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**● ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో**





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 22. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన,అమెరికాలో ఉంటున్న ఎన్నారై డాక్టర్ ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను, గూడూరులో ఒక్కరు మారిన చాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సనాతన శివాలయ చైర్మన్, రిటైర్డ్ వైద్యులు, ప్రముఖులు, గూడూరు వాస్తవ్యులు డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి తనయుడైన విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సహృదయ వృద్ధాశ్రమంలో, వృద్ధుల మధ్య డాక్టర్ ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడంతో పాటు, గూడూరులో కూలీలకు పండ్లు, మండల కేంద్రంలోని రెండు నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. దేశం దాటినా.. పుట్టిన గూడూరు నేలపై ఉన్న, ప్రేమ మాత్రం దూరం కాలేదు. తన పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలుగా మలిచి పేదల కళ్లలో ఆనందం నింపడం ద్వారా మానవత్వానికి మరో అర్థాన్ని చెప్పారు. అదేవిధంగా స్థానిక గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కరూ మారిన చాలు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోపీచంద్, ఫౌండేషన్ సభ్యులు,అతని సహచరులు, టి డబ్ల్యూ జేయు జిల్లా అధ్యక్షుడు భానోత్ లక్ష్మణ్ నాయక్, తదితరులు డాక్టర్ ఏపూరి విష్ణువర్ధన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పలాస జంట పట్టణాల్లోని హోటళ్ళు ఫాస్ట్ ఫుడ్ షాపులల్లో అవినీతి జరుగుతుంది..

- నాసి రకము ఆహార ప దార్థాలు తో అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోరా ?
- ఆహార విక్రయాలకు అనుమ తి లేకుండా
- అమ్మకాలు జరుగుతున్నాయి.
- జాడ లేని ఆహార నియంత్రణ అ ధికారులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ పలాస జంట పట్టణాల్లో నీ కొన్ని హోటల్ తో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు లోని వంటలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్లో ఆహార పదార్థాల బిజినెస్ ఊపందుకుంటుంది. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అనుభవం లేని చెఫ్‌లను పెట్టుకొని పలు రెస్టారెంట్లు, హోటల్ వారు ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఆహార పదార్థాల విక్రయించే హోటళ్లు, రెస్టారెంట్లు, పలు దుకాణాలకు, ఆహార భద్రత అధికారుల నుంచి పలు అనుమతులు పొందాలి. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా నాణ్యతలేని పదార్థాలు విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి క్యాష్ చేసుకుంటున్నారు. కర్రీ పాయింట్లు, దాబాలు, రెస్టారెంట్లు, భోజన హోటల్లు, టిఫిన్ హోటళ్లకు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే వీటిపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు జోక్యం చేసుకొని న్యాయము చేయాలని బాధితులు కోరుతున్నారు..

# పలాస మున్సిపాలిటీ లో. పెరుగుతున్న నిషేధిత ప్లాస్టిక్ క్యారీ సంచులు అమ్మకాలు ...

- వారానికి కోట్లు రూపాయల బిజినెస్ సాగుతుంది.
- స్థానిక వర్తకులుకు తోడు మార్వాడీలో అండ తో అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి
- తూతూ మంత్రం గా పలాస కమీషనర్ శ్రీనివాస్ చర్యలు










**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రభుత్వ నిబంధనలు ప్రకారము. నిదేదిత ప్లాస్టిక్ అమ్మకాలు ఇక్కడ. జరగ కూడదు. అయినా నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. నిజానికి ఇక్కడ కొందరు సైనిక. వర్తకులు అండతో కొందరు. మార్వాడీలు సహాయము తో వారానికి కోట్లు రూపాయల బిజినెస్ సాగుతుంది.అక్రం ప్లాస్టిక్ అమ్మకాలు వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని.చెప్పక తప్పదు. ఇందులో భాగంగా ప్లాస్టిక్ వాడకం మనిషి నిత్య జీవితంలో భాగమైపోయింది. అది ప్రమాదకరం అని తెలిసినా సరే దాని వినియోగం మాత్రం ఏమాత్రం తగ్గట్లేదు. అవగాహన కలిగిన విద్యావంతులూ, ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు నిత్యం వినియోగించడం కలవరపెడుతోంది. ముఖ్యంగా మనం నిత్యం ఉపయోగించే ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు (ప్రధానంగా పాలీ ఇథిలీన్తో తయారైనవి) పర్యావరణ వ్యవస్థకు, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారాయి. ఈ ప్లాస్టిక్ సంచులు పూర్తిగా విచ్ఛిన్నమై ప్రకృతిలో కావడానికి 100 నుండి 500 సంవత్సరాలు (లేదా అంతకంటే ఎక్కువ) పడుతుంది. ఇవి సహజ పద్ధతిలో విచ్ఛిన్నం (Biodegradation) కావు. వీటిని కాల్చేసినా కూడా భూమి లోపల సహజంగా విచ్ఛిన్నం కాలేవు. అంతకాక ప్లాస్టిక్ బ్యాగులు సూర్యరశ్మి (ఖం కిరణాలు), భౌతిక శక్తుల ప్రభావంతో విచ్ఛిన్నమై చిన్న ముక్కలుగా మారుతాయి. వీటిని మైక్రోప్లాస్టిక్స్ (పరిమాణం: 5 మిల్లీమీటర్ల కంటే తక్కువ) అంటారు. ఇవి నేలలో, నీటిలో, గాలిలో కూడా కలిసిపోయి పర్యావరణ విషాన్ని పెంచుతాయి.ఇక ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే థాలేట్స్ బిస్ఫినాల్ ఏ వంటి రసాయనాలు భూమిలోకి, నీటిలోకి చేరి భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి. ఇవి భూసారంలోని సూక్ష్మజీవుల పై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థకు కూడా అడ్డుపడుతున్నాయి. డ్రైనేజీలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ముఖ్యంగా 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్నవి, నీటి ప్రవాహానికి అడ్డుపడి నీరు ప్రవహించకుండా నిలవడానికి, పట్టణాల్లో వరదలకు కారణమవుతాయి. ఇప్పటి కైన పలాస పట్టణాల్లో అక్రమ నిదేదిత ప్లాస్టిక్ అమ్మకాలు అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# పుట్టపర్తి టిడ్కో గృహా కాలనీలో నూతన బోరు వాహనం ప్రారంభం

- టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం..
- మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శ
- క్లీన్ పుట్టపర్తి గా మార్చేందుకు ఎంఎల్ఏ పల్లె సింధూర ప్రత్యేక దృష్టి
- చెత్త చెదార ం పారిశుధ్యం నివారణకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె స్వంత నిధులతో 2 ట్రాక్టర్లు ఏర్పాటు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 22 మన ప్రజా వాణి** పుట్టపర్తి మున్సిపాలిటీలో మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పుట్టపర్తి టిడ్కో గృహ కాలనీలో నూతన బోరు వాహనాన్ని ప్రారంభించారు. కాలనీలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం కర్ణాటక నాగేపల్లి గ్రామంలో మృతి చెందిన రామలింగయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించారు. రామలింగయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.అదేవిధంగా టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. శ్రీ సత్య సాయి బాబా నడియాడిన పుట్టపర్తిని పరిశుభ్ర పట్టణంగా మార్చేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారు. అందులో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత నిధులతో రెండు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పుట్టపర్తి మున్సిపాలిటీలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నివారణకు నడుంబిగించారు. చిత్రావతి సుందరీకరణ పనులతో పాటు పుట్టపర్తి అందమైన పట్టణంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచన మేరకు పుట్టపర్తి మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యం తో పాటు వీధిలైట్లు , త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ విషయంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీలోని ముఖ్య నాయకులతో పట్టణ సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# విద్యార్థులపై కుల వివక్ష ఆరోపణలు.. ఉపాధ్యాయుడు సస్పెండ్




**తవణంపల్లి, ఆగస్టు 22 ప్రజావాణి:** తవణంపల్లి మండలంలోని అరగొండ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు జి. సునీల్ కుమార్‌పై విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన కుల వివక్ష ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు విచారణ నిర్వహించారు. విచారణ నివేదిక ఆధారంగా సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. పాఠశాల ప్రార్థనా సమయంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి విచారణ చేపట్టి నివేదిక సమర్పించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన విచారణ బృందాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు చిత్తూరు ఉప విద్యాశాఖాధికారి ఎన్. ఇంద్రాణి, ఐరాల మండల విద్యాశాఖాధికారి-1 ఎన్. రుషేంద్ర బాబు, తవణంపల్లి మండల విద్యాశాఖాధికారి-1 పి. హేమలత, మండల విద్యాశాఖాధికారి-2 ఎ. మోహన్ రెడ్డి, గంగవరం మండలం కళ ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండో శ్రేణి ప్రధానోపాధ్యాయులు ఎన్. బాలచైతన్యలతో కూడిన విచారణ బృందం అరగొండ పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత ఉపాధ్యాయులను విచారణ బృందం విడివిడిగా విచారించింది. ఆరోపణలకు సంబంధించిన అంశాలు, సంఘటనకు సంబంధించిన వివరాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను సేకరించింది. విచారణలో వెల్లడైన అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం విచారణ బృందం నివేదికను చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారికి సమర్పించింది. నివేదిక ఆధారంగా విద్యాశాఖ అధికారులు తదుపరి చర్యలు చేపట్టి జి. సునీల్ కుమార్‌ను సస్పెండ్ చేసినట్లు సమాచారం. పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఎలాంటి కుల వివక్షకు తావులేకుండా సమానత్వం, సామాజిక బాధ్యత, సౌహార్ద వాతావరణం నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం..



**నసురుల్లాబాద్ ఆగస్టు 22 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గ్రామస్తులు సమష్టగా అన్నదానం కార్యక్రమాన్ని శనివారము ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. భక్తులు గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**ప్రజావాణి ఆగష్టు 22** బయ్యారం మండలం వెంకట్రాంపురం: గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధరావత్ శివాజీ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సతీష్, రేషన్ షాప్ డీలర్ రాజేష్, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతకు మాజీ ఎమ్మెల్యే,ఎంపీ నివాళి..



**ప్రజావాణి,నెల్లికుదురు:** మండలం శ్రీరామగిరి గ్రామం చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంద శ్రీనివాసరావు అనారోగ్యంతో కన్నుమూశాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎంపీ మాలోతు కవితలు వేర్వేరుగా వచ్చి స్వర్గీయ శ్రీనివాసరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాసరావు పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని వారి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటు అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి వెంట నాయకులు పరిపాటి వెంకట్ రెడ్డి,రావుల రవిచంద్ర రెడ్డి,నవీన్ రావు, కళాధర్ రాజు,బిక్కు నాయక్,మద్దెల రమేష్,అనిల్,శ్రీనివాస్,యాకిరెడ్డి,ఎడ్ల మహేష్,గణేష్,నరేష్, మధుకర్,సుభాష్, అంజయ్య,గొల్లపల్లి నరేష్,యాదగిరి,యాకన్న,బందు సతీష్ తదితరులు ఉన్నారు.

# ఎస్వీబీసీ ఛైర్మన్‌గా శ్రీధర్ వర్మ బాధ్యతల స్వీకరణ



**పెనుమూరు( ప్రజావాణి ప్రతినిధి) ఆగస్టు22** ఎస్వీబీసీ ఛైర్మన్‌గా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ వర్మకు మిత్రులు,ఆప్తులు,శ్రేయోభిలాషులు, పలువురు ప్రముఖులు ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పెనుమూరు మాజీ సర్పంచ్ శ్రీ పి. కృష్ణమూర్తి నాయుడు, పెనుమూరు జఎజ డైరెక్టర్ తలారి నాగరాజు, ఎన్. హరి ప్రసాద్ నాయుడు తదితరులు శ్రీధర్ వర్మను కలిసి అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పదవిలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.శ్రీధర్ వర్మకు ఎస్వీబీసీ ఛైర్మన్‌గా కీలక బాధ్యతలు దక్కడం పట్ల ఆయన మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎస్వీబీసీ ద్వారా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు.అలాగే, ఛైర్మన్‌గా శ్రీధర్ వర్మ పదవీకాలం విజయవంతంగా సాగాలని, ఆయన నాయకత్వంలో ఎస్వీబీసీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలు, భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ వర్మను కలిసిన పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్ కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

# బాలల మహిళల గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన డైరెక్టర్ కృష్ణమోహన్




**అనంత పురం ఆగస్టు 22 మన ప్రజా వాణి** ఈరోజు మహిళ బాలల గ్రంధాలయాన్ని డైరెక్టర్ మంగళగిరి ఏ కృష్ణమోహన్ అకస్మిక తనిఖీ చేయడం జరిగినది .ఈ సందర్భంగా డైరెక్టర్ పాఠకులతో మాట్లాడడం జరిగినది. గ్రంథాలయంలో వారికి అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలను త్వరలోనే తెప్పిస్తామని చెప్పడం జరిగినది .అలాగే గ్రంధాలయాన్ని సందర్శించి సానుకూలంగా స్పందించారు .ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ కార్యదర్శి జె శివ ప్రసాద్ డిప్యూటీ లైబ్రరీయన్ పి కమ్మన్న గ్రంథాలయాధికారి ఏ ఎం శ్రీపతి గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొనడం జరిగినది .

# చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 22:** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చౌడేపల్లి మండల కేంద్రంలో అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు చేపట్టారు.స్థానిక శ్రీ అభీష్ట మృత్యుంజయేశ్వర స్వామి ఆలయం, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాల్లో చిరంజీవి పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోనా ఆధ్వర్యంలో చికిత్స పొందుతున్న అంతర్రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అభిమాన నటుడి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వైద్యాధికారి పేర్కొన్నారు.కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు మురళి, లీలా కుమార్, జావిద్, నరేష్, కాలేశా, సైపుల్ల తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com